సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక

APTEL 14598/2015.

# రాజధాని వార్తలు

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

అమరావతి | ఆదివారం 8 మే, 2016 సంపుటి : 1 సంచిక 32 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | Whatsapp No: 9440662699 | పేజీలు 8 వెల : రూ. 5.00






వెలగపూడిలో తాత్కాలిక సచివాలయ భవన సముధాయం పనులు శరవేగంగా జరుగుతున్నాయి . వీటికి సంభందించిన దృశ్యమాలిక

8లో..




## సీఎం టూరు ...

# అధికారుల గుండెల్లో బేజారు..

**రాజధాని ప్రతినిధి, రాజధాని :** అసలే ఎండాకాలం...రోహిణీ కార్తె రాకముందే మండుతున్న ఎండలు.. లేచేటప్పటికే భానుడి తీక్షణ కిరణాలు, సకల ప్రాణకోటిని ఇబ్బంది పెడుతున్నాయి. ఉదయం తొమ్మిది దాటేటప్పటికి ఎండలో ఉండలేని పరిస్థితి... రాష్ట్ర ప్రభుత్వం యుద్దప్రాతిపధికన చర్యలు తీసుకుంటోంది. ప్రతిచోటా చలివేంద్రాలు,మజ్జిగ కేంద్రాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందచేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీచేశారు. వడదెబ్బ బాధితులకోసం ప్రభుత్వం మొబైల్ అంబులెన్స్‌లను ఏర్పాటు చేశారు. అంతా బాగానే ఉంది...మరి సీఎం కాన్వాయ్‌లో పాల్గొన్న వారి సంగతి ఏమిటి ? ఉదయం 10గంటలు ప్రారంభం కావాల్సిన కార్యక్రమానికి మధ్యాహ్నం 2 అయినా ముఖ్యమంత్రి రారు..దీంతో రెవెన్యూ, వైద్య, మున్సిపాలిటీ, విలేకరులు అంతా ఎండలో పడిగాపులు... సొమ్మసిల్లుతున్న ఉద్యోగులు. ఈ ఘటనలతో అధికారులు గుండెలు బేజారవుతున్నాయి.



సీఎం చంద్రబాబు రాక కోసం ఎండలో కూడా...

మొదటి నుంచి ఉద్యోగస్తులకు వ్యతిరేకంగా పేరు తెచ్చుకున్న చంద్రబాబు మొన్న జరిగిన ఎన్నికల్లో ప్రచారంలో ఉద్యోగులను వేధించనని, హామీ ఇవ్వడంతో ఓట్లు వేశారు. నిజానికి ఉద్యోగులపై అధికారులు, అధికారులపై కార్యదర్శులు, వారిపై సీఎం ఆజమాయిషీ ఉండాల్సిందే... అయితే అంతకుముందు చంద్రబాబు ముఖ్యమంత్రిగా కొనసాగినప్పుడు తప్పులకు అధికారులను బలిచేశారే తప్ప ప్రజలకు ఉద్యోగులకు మధ్య సరైన సంబంధాలు పెంచలేదని ఉద్యోగ కుటుంబాలు ఆరోపించాయి. ప్రస్తుతం కూడా అదే పరిస్థితి దాపురించింది. ఆదివారం చంద్రబాబు నాయుడు హైదరాబాద్ కుటుంబసభ్యువద్దకు చేరుకోవడంతో ఆదివారం మధ్యాహ్నం ఉన్నతాధికారులు కాస్త కుదుట పడేవారు. అయితే ఇప్పుడు ఆ పరిస్థితికూడా లేకపోవడంతో ఆదివారం కూడా ఉద్యోగులకు విశ్రాంతి లభించడం లేదని వాపోతున్నారు. నిజానికి రెగ్యులర్‌గా చేసే ప్రజల పనులు మానేసి అధికారులు అప్పటికప్పుడు ఆదేశించిన డేటాను యుద్దప్రాతిపదికన ఇవ్వవలసి వస్తోందని ఉద్యోగులు వాపోతున్నారు. అసలు వారు చెప్పేదేమిటో అర్థం చేసుకోవడానికీ, ప్రారంభించ డానికే సమయం తీసుకుంటోంది. అయితే ఈ లోపే అయ్యాయా అంటూ తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారని దీంతో నిర్దేశిత సమయంలో ప్రజలకు ఇవ్వవలసిన సమాచారం, ధృవ పత్రాలను ఇవ్వలేకపోతున్నామని పేరు చెప్పడానికి ఇష్టపడని మున్సిపల్ ఉద్యోగి ఒకరు తెలిపారు. మండుటెండలో ముఖ్యమంత్రి కాన్వాయ్ కోసం రోడ్లమీద నిలబడే పోలీసుల

➢ మిగతా 2లో..

# పురావస్తుశాఖలను తనిఖీ చేయించండి

**రాజధాని ప్రతినిధి ( ఢిల్లీ) :** రాష్ట్రంలోని పురావస్తు ప్రదర్శనశాలలకు ప్రభుత్వం ముందస్తు అగ్నిమాపక భద్రత కల్పించాలని అమరావతి డెవలెప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ జాస్తివీరాంజనేయులు కోరారు. ఢిల్లీలోని ఫిక్కో భవనంలో ఉన్న జాతీయ సహజ చరిత్ర పురావస్తు శాఖలలో చోటు చేసుకున్న ఘూర అగ్ని ప్రమాదం నేపథ్యంలో ఆయన ఈ విజ్ఞప్తి చేశారు. కృష్ణా జిల్లాలో 2 పురావస్తు శాలలు, (ఘంటసాల విజయవాడ )ల్లో ఉన్నాయనీ, గుంటూరు జిల్లాలో అమరావతిలో ఒకటి నాగార్జున కొండలో మరొకటి ఉన్నాయన్నారు. అమరావతిలో కాలచక్ర మ్యుజియం ఉందని, ఇది రాష్ట్ర పర్యాటక శాఖ వారి ఆదీనంలో ఉంటుందని ఆయన తెలిపారు. చిత్తూరు జిల్లాచంద్రగిరిలో ఏయస్ఐ శాఖ మ్యూజియం మరొకటి ఉందన్నారు. అయితే అమరావతిలో ఉన్న మ్యూజియాన్ని దర్శించడానికి వివిధ దేశాల నుంచి బౌద్ధ బిక్షవులు వస్తారని రామాంజనేయులు తెలిపారు. అమరావతి బౌద్ధ చారిత్రక ప్రాంతమనీ, దీనిలోని చారిత్రక నిర్మాణాలకు ఇప్పటికీ ప్రపంచ వ్యాప్త గుర్తింపు ఉందని అందువల్ల, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. చారిత్రక వారసత్వ సంపదను కాపాడుకోవడంతో పాటు మరింత అభివృద్ధి చేయటం ద్వారా పర్యాటకాభివృద్ధికి బీజం వేయాలని ప్రభుత్వం నిర్ణయించినా, అమరావతిలో ఇప్పటివరకు ఫైర్‌స్టేషన్ లేక పోవడం భాదాకరమన్నారు. మన రాష్ట్రంలోని వస్తుప్రదర్శన శాలలన్నింటికీ మరీ ముఖ్యంగా కృష్ణా,గుంటూరు జిల్లాలో ఉన్న మ్యూజియంలకు కేంద్ర, రాష్ట్ర పురావస్తు ప్రదర్శనశాఖలను డైరెక్టర్‌జనరల్-అగ్నిమాపక శాఖ వారిచే తక్షణం తనిఖీ చేయించాలని ఆయన కోరారు. ఢిల్లీ పురావస్తు ప్రదర్శన శాలలో జరిగిన భారీ అగ్నిప్రమాదాన్ని గుణపాటంగా తీసుకోవాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు. అపురూప శిల్పసంపదను భద్రపరచడం మన కర్తవ్యమని, భావితరాలకు ఆ సంపదను అందించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని జాస్తి వీరాంజనేయులు కోరుతున్నారు.





అమరావతి మ్యూజియంలోని పురాతన వస్తువులు, కట్టడాలు



జాస్తివీరాంజనేయులు

## ఈవారం రాజధాని

- ❖ 20 కోట్ల పెట్టుబడితో తిరుపతిలో ఇంక్యుబేషన్ సెంటర్‌ను ఏర్పాటు
- ❖ 166 కోట్లతో కర్నూలు సిటీని తీర్చిదిద్దుతాం
- ❖ విజయవాడలో మే 3న గాన కోకిల సుశీల పోగ్రామ్
- ❖ అమరావతిలో 23 అంతస్థుల రానున్నా ఎన్.ఆర్.ఐ. భవనం
- ❖ కృష్ణ పుష్కారాలకు 2000 కోట్లతో అభివృద్ధి పనులు
- ❖ పెద్ద మొత్తంలో రానున్న ఐటిసి నుంచి పెట్టుబడులు
- ❖ మే 1నుంచి విజయవాడ నుండి ఢిల్లీకీ, అమెరికాకు ఫ్లైట్ సేవలు
- ❖ జూన్ 15 నుంచి అందుబాటలో అమరావతిలో ప్రభుత్వం విభాగాలు
- ❖ విజయవాడలో ఎ 1 కన్వెక్షన్ సెంటర్ దగ్గర అమరావతి ఉత్సవాలు
- ❖ రాజధాని ప్రాంతంలో కరెంట్ కోత
- ❖ విజ్ఞాన యూనివర్సీటిలో ప్రపంచ స్థాయిలో చేపట్టనున్నా నిర్ణయాలు
- ❖ మే 24 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు
- ❖ మే 8న మాతృదినోత్సవం
- ❖ మే 4న టిప్పు సుల్తాన్ వర్ధంతి

# సొంతగూటికి చేరుకున్న చాంద్‌బాషా

**రాజధాని ప్రతినిధి , కదిరి :** పుష్కరకాలం తెలుగుదేశంలో కొనసాగి 2014లో వైఎస్ఆర్ కాంగ్రెస్‌లో చేరిన కదిరి ఎమ్మెల్యే చాంద్‌బాషా మళ్లీ తన సొంతగూటికి చేరుకున్నారు. ఈ సమయంలో ఆయన పార్టీ మారటానికి కారణం ఏమిటో తెలుసుకుంటానికి రాజధాని వార్తలు జరిపిన ఇంటర్వ్యూ...

**నమస్కారమండీ..**

**ప్రశ్న :** మీరు రాజకీయాల్లోకి ఎప్పుడు వచ్చారు ?

**జవాబు :** చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా తెలుగుదేశం కార్యకర్తగా 2003లో రాజకీయంలోకి వచ్చాను. 2004లో ఎన్నికల్లో పోటీచేశాను. తరువాత వైఎస్ఆర్‌కు 2014లో జనవరి వెళ్లాను. అంతవరకు టిడిపి పార్టీలో 11 ఏళ్ల పాటు జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పనిచేశాను.

**ప్రశ్న :** ఈ సమయంలో పార్టీ ఎందుకు మారారు ? కమిట్‌మెంట్‌తోనా లేదంటే ఎగ్రిమెంట్‌తోనా ?

**జవాబు :** రాష్ట్రాన్ని సమర్థవంతంగా అభివృద్ధి పథంలోకి తీసుకెళుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూసి పార్టీ మారాలనుకున్నాను. రాష్ట్రం విడిపోవడం వల్ల ఆంధ్రప్రజలు బాగా నష్టపోయారు. దీంతో ప్రజల కోసమే బాధతోనే తెలుగుదేశం పార్టీలోకి వెళ్ళడం జరిగింది. గడచిన ఎన్నికల్లో పార్టీని చూసి ఓటు వెయ్యాలా, అభ్యర్థిని చూసి ఓటు వెయ్యాల అని ప్రజలు సంశయానికి గురయ్యారు. నేనంటే ముఖ్యమంత్రి యుద్ధప్రాతిపధికన రాజధానిని, సచివాలయాన్ని కట్టించడం చూసి ఆయనకు చేతోడు వాదోడుగా ఉంటే ఈ రాష్ట్రానికి మేలు కలుగుతుందని, అలాగా మా నియోజకవర్గ ప్రజలకు కూడా మేలు చేయాలని పార్టీ మారాను.



**ప్రశ్న :** మైనార్టీల అభివృద్ధికోసం ఏం చేస్తున్నారు ?

**జవాబు :**గత ప్రభుత్వాలు మైనారిటీల బడ్జెట్‌లో గారడీ చూపించడం, దానిపైన పై అధికారుల నుండి కిందిస్థాయి వరకు అజమానుషి లేకపోవడంతో అక్రమాలు జరిగేవి. ప్రస్తుతం కేటాయించిన మొత్తం పారదర్శకంగా మైనార్టీలకు అందుతుందా లేదా అనేది అన్ని స్థాయిల్లోనూ పరిశీలించి ప్రజలకు వద్దకు పథకాలను తీసుకెళతాం..

**ప్రశ్న :** ఎందుకు మైనార్టీలకు బడ్జెట్ కేటాయించవలసి వస్తుంది ?

**జవాబు :** జస్టిస్ రంగనాథ్ కమిషన్, సచార్ కమిటీల నివేదికల ప్రకారం ఎస్.టి.,ఎస్.సి ల కంటే కూడా మైనారిటీలు చాలా దీనస్థితిలో ఉన్నారు. కాబట్టి మైనారిటీలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వాలకు ఉందని నివేదికలు తేల్చిచెప్పడంతో మైనార్టీలకోసం బడ్జెట్ కేటాయించడం జరిగింది.

➢ మిగతా 2లో..

## మే 3న గానకోకిలకు

# విజయవాడలో సన్మానం

**రాజధానిప్రతినిధి, విజయవాడ :** గానకోకిల సుశీలకు మే 3న విజయవాడలోని గంటశాల సంగీత కళాశాలలో సన్మానం జరుగుతోంది. సోమనాథ సాంస్కృతిక సంస్థ, దేశిక కల్చరల్ ఆర్ట్స్, స్వర్ణమాధురి సాంస్కృతిక సంస్థలు సంయుక్తంగా ఈ సన్మానాన్ని నిర్వహిస్తున్నాయి. ప్రముఖ జర్నలిస్టు పద్మశ్రీ తుర్లపాటి కుటుంబరావు, విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు వి.భాస్కరరావు, పారిశ్రామికవేత్త కోగంటి సత్యం, సంగీతదర్శకుడు మాదవపెద్ది సురేష్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. 17,695 పాటలతో గిన్నీస్ బుక్‌ఆఫ్ రికార్డ్ కెక్కిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆసియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కూడా 12 భాషల్లో పాటలు పాడిన గానకోకిలను నమోదు చేసిందని నిర్వాహకుడు బొలిశెట్టి రాధాకృష్ణ తెలిపారు. మంగళవారం రాత్రికి ఆమె మజీ మేయర్ జంధ్యాల శంకర్ ఇంటిలో బస చేసి అక్కడి నుంచి ఘంటసాల కళాశాలకు చేరుకుంటాంరు. ఘంటసాల, సుశీల పాడిన మధురగీతాలను స్థానిక గాయకులు ఆలపిస్తారు. అయితే సుశీల ఎక్కువ పాటలు పాడరని శ్రోతల కోరిక మీదట రెండుమూడు పాటలు పాడతారని రాధాకృష్ణ తెలిపారు.





## హెడ్‌కానిస్టేబుల్‌కు అభినందనల వెల్లువ

**రాజధాని ప్రతినిధి-విజయవాడ:** విజయవాడ నగరపోలీస్ కమిషనరేట్ పరిధిలో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న తులసి చైతన్య లక్నోలో జరిగిన ఆలిండియా పోలీస్ ఆక్వాటెక్ మీట్ లాంగ్ ఈవెంట్స్‌లో ఐదు బంగారు పతకాలు, అస్సాంలో ఆలిండియా పోలీస్ అక్వాటెక్ మీట్‌లో రెండు బంగారు పతకాలను, 3 వెండి పతకాలను, ఐర్‌లాండ్‌లోని ప్రపంచస్థాయి పోలీస్ గేమ్స్‌లకు అర్హత సాధించి, అందులో 3 బంగారు పతకాలను, 3 వెండి పతకాలను, జైపూర్‌లో స్ప్రింట్ ఈవెంట్స్‌లో 5 బంగారుపతకాలు, రాజస్థాన్ డీజీపీ చేతుల మీదుగా బెస్ట్‌స్విమ్మర్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఏపీ రాముడు హెడ్‌కానిస్టేబుల్ తులసీ చైతన్యను అభినందించారు.

మేడే ఓ చారిత్రాత్మకమైన రోజు 3లో

## సోడా... సోడా...

# గోలీ సోడా...



పెప్సీ, థమ్స్‌అప్,కోకాకోలా లాంటి శీతలపానియాలు లేని కాలంలో ఒకే ఒక స్థానిక డ్రింక్ సోడా, ఆంధ్రులకు అసలైన డ్రింకుగా నీరాజనాలు అందుకుంది. అయితే ప్రస్తుతం మల్టీనేషనల్ కంపెనీల డ్రింకుల మధ్య ఆంధ్రాసోడా తన ప్రాభవాన్ని కోల్పోయింది. పట్నాల్లో గోలీ సోడా అంటే తెలియదేమోగాని, రాయపూడిలో గోలీసోడా తాగని వారుండరు. గోధూళి వేళ సోడా బండితో వస్తారు పటాన్ మహబూబ్ ఖాన్. ఆయన గత 20ఏళ్లుగా దీన్నే నమ్ముకొని వీధి,వీధికీ బండితోసుకుంటూ వెళ్లి అమ్ముతున్నారు. అప్పట్లో రూ.8 వేలతో కొన్న సోడా మిషన్ తన జీవనాధారం... దాంతోనే ఇద్దరు ఆడపిల్లలకు పెళ్లిచేసానంటారు ఖాన్...మొదట్లో నేను గోలీ సోడాను 3 పైసలకు ఆతరువాత,5,10,25,50పైలసకు ... ఆతర్వాత రూ.1, 3కు అమ్మానన్నారు. ప్రస్తుతం 5 రూపాయలకు మామూలు సోడా, రూ.10కి నిమ్మకాయ

➢ మిగతా 3లో..




డా॥బి.శివమోహన్ (యమ్.బి.బి.యస్)




రమేష్ హాస్పటల్స్ ప్రకటన

తుళ్ళూరులో రమేష్ హాస్పటల్స్ ప్రారంభించిన ఓ.పి.క్లినిక్ సెంటర్‌లో ఉదయం 9గం॥ నుండి సాయంత్రం 5 గం॥ వరుకు అన్ని వ్యాధులకు డాక్టర్ శివమోహన్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించబడును.

అడ్రస్ : తుళ్ళూరు, ఫోన్ : 8499055678

# రాజధాని వార్తలు

కలం

## ప్రతినీటి బొట్టూ ప్రాణాధారమే...

మనుష్యజాతి అభివృద్ధి చెందిదీ, నాగరికత వెల్లివిరిసిందీ, సంస్కృతి పరిఢవిల్లింది, నదీ జలాల చెంతే...నీరు జీవకోటికి ప్రాణాధారం, శరీరంలో ఉండేదికూడా 90 శాతం నీరే... ఆ నీటికే ఇప్పుడు కటకట ఏర్పడింది. 2050 నాటికి మనం మంచినీటిని దిగుమతి చేసుకునే స్థాయికి దిగజారతామని శాస్త్రవేత్తలు మందలిస్తున్నా మన పాలకులు పట్టించుకోవడం లేదు. 2010 ప్రపంచబ్యాంకు 30 శాతం సంక్షోభాన్ని ఎదుర్కోవలసి వస్తుందని నివేదిక ఇచ్చినా అది చెత్తబుట్టలకే దాఖలయ్యింది. 2016 నాటికి భారతదేశంలో భూగర్భ జలాలు 60 శాతం తగ్గాయి. నిపుణులు హెచ్చరికలను ప్రజలు, ప్రభుత్వం పెడచెవిని పెట్టడంతో రోజురోజుకూ నీటి సమస్య తీవ్రతరమవుతుంది. ప్రపంచవ్యాప్తంగా నదులు, సముద్రాలు, భూగర్భ జలాలు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరవుతున్నాయి. ఇక మన దేశంలో నదుల సంగతి చెప్పనక్కరనే లేదు. యమున, గంగ,గోదావరి, కృష్ణా, కావేరీ ఎందెందు వెతికినా అందందు కాలుష్యమే...సమస్త జీవకోటికి ఆధారమైన నీటిని చాలా తెలివిగల వాళ్లం, విజ్ఞానవంతులం అనుకునే మనిషి ఇలా దురాశతో పాడుచేస్తున్నాడు. విస్తరించిన పరిశ్రమలతో వాటి వ్యర్థాలను భూగర్భం, నదీజలాలు, సముద్రంలోకి వదలడంతో నీరు విషతుల్యమై జలచరాలు అంతరించిపోతున్నాయి.

జనాభా పెరుగుదల, పెరిగిన నీటివాడకం, ప్రభుత్వాలకు ముందు చూపులేకపోవడం, ప్రజల నిర్లక్ష్యం వెరసి నీటి ఎద్దడికి దారితీస్తున్నాయి. వర్షాలు వచ్చినప్పుడు నిల్వపద్ధతులు తెలుసుకోకుండా, వర్షాభావ పరిస్థితుల్లో అగచాట్లు పడుతున్నారు. దేశంలోని పల్లెవాసులు మైళ్లదూరం నడచి నీళ్లు తెచ్చుకోవడం రోజూవారీ చేసుకునే మిగతా పనులకు ఆటంకం కలుగుతుంది. పట్టణాలకు నీటిని యుద్ధప్రాతిపధికన సరఫరా చేస్తున్న ప్రభుత్వాలు పల్లెలను తీవ్ర నిర్లక్ష్యానికి గురి చేస్తున్నాయి. పల్లెప్రజలు నీటి వెతలను సత్యమేవజయతే ప్రోగ్రాం ద్వారా ప్రముఖ బాలీవుడ్ నటుడు అమీర్ ఖాన్ టీవీల్లో విషదపరిచారు. సామాన్య ప్రజలు తాగునీరు, వంట, బట్టలు ఉతుక్కోవడం, స్నానానికి నీళ్లులేకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంటికొచ్చిన వారికి ఇంకో లడ్డు తినండి అని అడగగలుగుతున్నారు కాని, ఈ గ్లాసుడు నీళ్లు తాగండి అని పల్లెవాసులు అనలేకపోతున్నారు.

మరోపక్క పంపు తిప్పుతుంటే వచ్చేనీటితో పట్నవాసులు నీటి విలువ తెలియకుండా వృధా చేస్తున్నారు. దీన్ని ప్రభుత్వం సత్వరమే అరికట్టాలి. నీటివిలువ తెలియ చేయాలి. ఇప్పటికే కృష్ణా, గోదావరి నదుల్లో నీరులేక సాగుబడిచేయలేక రైతులు దీనావస్థలో ఉన్నారు. 1951 రోజుకు ఒక్కొక్కరికి14,180లీటర్ల నీరు అందుబాటులో ఉంటే 2001 గణాంకాల ప్రకారం 35 శాతానికి నీటి లభ్యత పడిపోయింది. ప్రస్తుతం ఒక్కొక్కరికీ 5,120 లీటర్ల నీరు మాత్రమే లభిస్తుంది. భూగర్భ నీటి సాంద్రత 2050 నాటికి 3,120కి పడిపోతాయని నివేదికలు హెచ్చరిస్తున్నాయి. రాష్ట్రంలోని ప్రకాశం బ్యారేజీలో 3 టీఎంసీల నీటిసామర్థ్యం ఉన్నా, శ్రీశైలం, నాగార్జున సాగర్లలో నీళ్లు నిండుకోవడంతో ఉపయోగం లేకుండా పోయింది. నిజానికి ఏప్రిల్, మే నాటికి కర్ణాటక, మహారాష్ట్రల నుంచి 816 టీఎంసీల నీరు రెండు తెలుగురాష్ట్రాలకు విడుదల అయ్యేది. అయితే వర్షాభావ పరిస్థితులతో ఒక్క చుక్కనీరు కూడా ఎగువనుంచి రాలేదు. శ్రీశైలంలో కురిసిన వర్షంతో నీటిని విడుదల చేయగా ప్రస్తుతం విజయవాడ ప్రకాశం బ్యారేజీలో ఒక టీఎంసీ నీరు మాత్రమే ఉంది. ప్రస్తుత పరిస్థితి ఇంత తీవ్రంగా ఉంటే ఆగస్టు 12 నుంచి 24 కు జరుగబోయే కృష్ణా పుష్కరాల పరిస్థితి ఏమిటా అని రాష్ట్ర ప్రభుత్వం ఆపసోపాలు పడుతోంది. పులిమీద పుట్రలా మన దాయాది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంకొన్ని ఆనకట్టలను నిర్మించడానికి నడుం కట్టింది. అదే జరిగితే ఇక రాష్ట్రం అంతా ఎడారే.. ఇప్పటికే రాయల సీమ జిల్లాలు తీవ్ర నీటి కరువుతో అల్లాడుతున్నాయి. వాటికి తోడు ఉత్తరాంధ్ర జిల్లాలు కూడా ఇదే పరిస్థితిని చవి చూస్తున్నాయి.

నీటి సౌలభ్యత ఎక్కువగా ఉంటుందని కృష్ణా పరివాహక ప్రాంతంలో రాజధానిగా ప్రకటించడంతోనే అనేక కొత్త నిర్మాణాలు, శరవేగంగా రూపొందటం కోసం బోర్లతో నీటిని తోడటం ఎక్కువకావడంతో భూగర్భనీటి జలాల మట్టం మరింత దిగజారింది. నిజానికి ఇక్కడ చాలా వరకు మంచినీటి వసతిలేదు. పెనుమాకలో నిర్మితమవుతున్న శ్రీవైష్ణవ ఆలయ నిర్మాణం కోసం ప్రయత్నిస్తే కేవలం చవ్వనీళ్లు మాత్రమే లభించాయి. ఈ నీరు నిర్మాణాలక పనిచేయదని చెప్పడంతో విశాఖపట్నంలోని స్వచ్ఛంధ సంస్థ వేగ్నేష వితరణగా ఇచ్చిన వాటర్ ప్యూరిఫయర్ (నీటిశుద్ధియంత్రం)తో గంటలకు సుమారు 2000 లీటర్లను శుద్ధీకరించి నిర్మాణాన్ని చేపట్టారు. కృష్ణానదికి ఆమడ దూరంలో ఉన్న చాలా ప్రాంతాల్లో పరిస్థితి ఇలాగే ఉంది. కృష్ణా, గుంటూరు, ప్రకాశం, జిల్లాల్లోని మెరక భూముల్లోకి నీరు రాకపోవడంతో ట్యాంకర్లద్వారా పంపిణీ చేస్తున్నారు. నీటి నిల్వలు తక్కువగా ఉండటంతో ట్యాంకర్లను నింపడం కూడా పెద్ద ప్రహసనంగా మారింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం మంచినీటికి అధిక ప్రాముఖ్యత నిస్తూ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం సంతోషించ దగ్గ విషయం... వనరులను వృధా చేయకుండా ప్రజల్లో అవగాహన కలిగించడం తక్షణ కర్తవ్యంగా ప్రభుత్వం భావించాలి. వృధాని అరికట్టడం కోసం నీళ్లకు రేషన్ విధించి, అధిక జలాల వాడకానికి నామమాత్రపు పన్ను వసూలు చేయడం కూడా ప్రజల్లో మంచి నీటిపట్ల అవగాహన కలిగిస్తుంది. సమస్త జీవకోటికి నీరు ప్రాణాధారం వీటిని పరిశుభ్రంగా, పొదుపుగా వాడుకోవాలి.

## ఏపీలో మూడు విమానాశ్రయాలకు సైటు క్లియరెన్స్

**రాజధాని ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా నిర్మించతలపెట్టిన మూడు విమానాశ్రయాలకు కేంద్ర ప్రభుత్వం సైటు క్లియరెన్సు (ఆయా ప్రాంతాల్లో గుర్తించిన స్థలాలనకు అనుమతి) లను ఈ ఏడాది జనవరిలోనే మంజూరు చేశారు. పౌర విమానయాన శాఖసహాయ మంత్రి మహేష్ శర్మ రాజ్యసభకు ఇచ్చిన రాతపూర్వక సమాధానంలో ఈ విషయాన్ని వెల్లడించారు. సైటు క్లియరెన్స్ లభించిన వాటిలో భోగాపురం (విజయనగరం), దగదర్తి (నెల్లూరు), ఓరుగల్లు (కర్నూలు), ఉన్నాయి. రాజస్తాన్‌లోని భివాండి (అల్వార్) ఎయిర్‌పోర్టుకు కూడా ఇదే విధమైన అనుమతులు ఇచ్చినట్లు శర్మ తెలిపారు. అధేవిధంగా ధోలెరాలో మరో కొత్త ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సూత్రప్రాయ ఆమోదం తెలిపినట్లు ఆయన చెప్పారు. కాగాభోగాపురంలో కొత్త ఎర్‌పోర్టు నిర్మాణం పూర్తియి, అందుబాటులోకివస్తే... ఒప్పుడున్న విశాఖపట్నం ఎర్‌పోర్టులో పౌర విమానయాన కార్యకలాపాలను నిలిపేయాలని నిర్ణయం తీసుకున్నట్లు కూడా మంత్రి తెలిపారు. కేంద్రానికి కొత్తగూడెం ప్రతిపాదన..కాగా, పలు రాష్ట్రల్లో కొత్త విమానాశ్రయాలకు సంబంధించి తమకు ప్రతిపాదనలు వచ్చాయని శర్మచెప్పారు. వీటిలో తెలంగాణ రాష్ట్రంలోని కొత్తగూడెం (ఖమ్మం జిల్లా) కూడా ఉంది. ఇంకా మహారాష్ట్రలోని షోలాపూర్, బోలెరా (అమరావతి) ద్వారక కేరళలోని అన్నాకర (ఇడుక్కి), మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్, సింగ్రౌలి, ఉత్తరప్రదేశ్‌లోని జేవర్, తమిళనాడులో చింగ్లేపుట్ (చెన్నై), లక్షద్వీప్‌లో అంద్రోత్ ఈ జాబితాలో ఉన్నాయి.

## రాజధాని కూలీలకు రూ.5 వేల పింఛన్ ఇవ్వాలి

**రాజధాని ప్రతినిధి–తాడికొండ :** అమరావతి రాజధాని వ్యవసాయ కూలీలకు రూ. 5వేల పింఛన్ అందజేయాలని రాష్ట్ర మాదిగ జేఏసీ కన్వీనరు చందోలు శశికుమార్ ఒక ప్రకటనలో కోరారు. ప్రస్తుతం ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రూ.2,500 పింఛన్‌తో కూలీలు ఇబ్బంది నడుతున్నారని ఆయన పేర్కొన్నారు. మెట్ట రైతులకు ఇటీవల ప్రభుత్వం అదనంగా మరో 50 గజాల స్థలాన్ని పెంచిన విధంగా ప్రతి పేదవారికి కనీసం 200 గజాల స్థలాన్ని కూడా కేటాయించాలని సూచించారు.

# విశాఖ ఏజెన్సీకి మణిహారం

- నేషనల్ హైవేల అనుసంధానం
- రాజమండ్రి టూ విజయనగరం కొత్త జాతీయ రహదారి
- పాడేరు, అరకు మీదుగా మన్యం తాకుతూ ప్రతిపాదన
- పూర్తయితే గిరిజన పర్యాటకానికి మమర్దశ
- పట్టించుకోని రాష్ట్ర పాలకులు

**రాజధాని ప్రతినిధి–విజయనగరం :** రాష్ట్రంలోని ప్రధాన జిల్లాలను కలుపుతూ వెళ్తున్న 16,26 నంబరు జాతీయ రహదారులను అనుసంధానిస్తూ విశాఖ మన్యం మీదుగా కొత్త జాతీయ రహదారి నిర్మాణం ప్రతిపాదన దశలో మూలుగుతోంది. మనకెందుకులే అని కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం చొరవ రంగానికి, గిరిజన ప్రాంతానికి ఎంతో మేలు చేసే ఈ రెండు రహదారులను అనుసంధాన ప్రక్రియను ఉత్తరాంధ్ర జిల్లాల రాజకీయ నేతలు పట్టించుకోకపోవడంతో సంబంధిత దస్త్రాలు మూలనపడ్డియి. ఫలితంగా రెండు జిల్లాల్లోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉంది. విశాఖ, విజయనగరం నేతలు పట్టించుకోకపోవడంతో అక్కడే అగిపోయింది. రాజమండ్రి నుంచి విజయనగరం వరకు ప్రజత్నిస్తున్న జాతీయ రహదారులు 16, 26ను కలుపుతూ సుమారు 404 కిలోమీటర్ల మేర కొత్త మార్గం కోసం కొన్నేళ్ల క్రితం ప్రతిపాదించారు. 16వ నంబరు జాతీయ రహదారిపై రాజమండ్రి నుంచి రంపచోడవరం, జె. అన్నవరం, రాజవొమ్మంగి, కొయ్యూరు, కేడీపేట, నర్సీపట్నం, చింతపల్లి, లంబసింగి, పాడేరు, అరకు, ఎస్‌కోట, జామిమీదుగా విజయనగరం పట్టణ శివారులోని 26వ జాతీయ రహదారి వరకు ఈ మార్గాన్ని కలపాలని ఆలోచించారు. కొత్తగా ఇప్పటికిప్పుడు రహదారి నిర్మించకపోయినా, ఇప్పటికే ఉన్న ఈ మార్గాన్ని కేంద్ర ప్రభుత్వ జాతీయ రహదారుల సంస్థ దశలవారీ నాలుగులైన్ల రహదారిగా అభివృద్ధి చేస్తుంది. ఈ మార్గం నిర్వహణ అంతా కేంద్రం చేతిలోకి వెళ్తుంది. నిధుల లేమితో సతమతమవుతున్న మన రాష్ట్రప్రభుత్వం చొరవ తీసుకొని ఈ రహదారిని కేంద్రానికి అప్పగిస్తేనే, ఈ మార్గం జాతీయ రహదారిగా అంచనాలు కూడా సిద్ధమై ప్రభుత్వం వద్ద ప్రతిపాదన దశలో ఉందని ఉత్తరాంధ్ర మంత్రులకు తెలిసినప్పటికీ పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి.

లేమితో సతమతమవుతున్న మన రాష్ట్రప్రభుత్వం చొరవ తీసుకొని ఈ రహదారిని కేంద్రానికి అప్పగిస్తేనే, ఈ మార్గం జాతీయ రహదారిగా అంచనాలు కూడా సిద్ధమై ప్రభుత్వం వద్ద ప్రతిపాదన దశలో ఉందని ఉత్తరాంధ్ర మంత్రులకు తెలిసినప్పటికీ పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి.

# యుద్ధ ప్రాతిపదికన జలరక్షణ చేపట్టాలి

- ఐదేళ్లలో మూడేళ్లు కరువు
- 90 వేల బోర్లతో తోడేస్తున్నారు
- తనగిపోతున్న అడవులు
- మాయమవుతున్న చెరువులు
- ఎండిపోతున్న మొక్కజొన్న తోటలు
- బావురుమంటున్న అన్నదాత
- అటవీ భూముల్లో పరిశ్రమలు పెడతామన్న చంద్రబాబు



చుక్క నీరులేని రాజదాని ఏరియల్ వ్యూ



**రాజధాని ప్రతినిధి– ఏలూరు :** జల సంరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రైతులు, స్వచ్ఛంద్ర సంస్థలు నిర్మాణాత్మక చర్యలు చేపట్టకపోతే పచ్చని పశ్చిమ గొదావరి జిల్లా భవిష్యత్తులో 'భగ్గు' మనే ప్రమాదం పొంచి ఉంది. నీటి బట్టును ఒడిసి పట్టుకోలేకపోతే పశ్చిమ గోదావరి జిల్లా కరువు విలయతాండవం చేసి వికృత రూపం దాల్చే దుర్భర పరిస్థితులు దాపురించనున్నాయి. గోదావరి గట్టునే ఈ జిల్లా ఉన్నా తాగునీటికి, సాగునీటికి ప్రజలు రైతులు అవస్థలు పడుతున్నారు. ఈ ఏడాది ప్రారంభం నుంచి మెట్ట, ఏజెన్సీ ప్రాంతాల్లో నీటి కరువు వల్ల పంటలు ఎండిపోయి అన్నదాత బావురుమంటున్నారు. భూగర్భ జలాలు అడుగంటి ప్రమాద ఘంటికలు జిల్లాలోనిమెట్ట ప్రాంతాల్లో మీటర్లు దిగువుకు భూగర్భ జలాలు పడిపోయాయి. వ్యవసాయ బోర్లు ఎండిపోయాయి. మెట్ట ప్రాంతాల్లో కొత్తగా లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి గత రెండు నెలలుగా వేస్తున్న బోర్లలో నీటి చుక్క పడలేదు. దీంతో పాటు తాగునీటి కోసం మెట్ట ప్రాంతాల ప్రజలు అష్టకష్టాలు పగుతున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో చలమలు, నీటి కుంటలు, ఏర్లు, వాగులే జివనాధారం. గిరిజనులు ఈ కలుషిత నీటిని తాగి ప్రాణాంతక వ్యాధుల బారిన పడి, ప్రాణాలు కోల్పోతున్నారు. స్వయంకృతాపరాధన వల్ల భూతాపం పెరిగిపో మావన మనుతుల్యత దెబ్బతినడం వర్షాలపై ప్రభావం చూపిస్తోంది. జిల్లాలో అడవులు తరిగిపోతున్నాయి. చెరువులు మాయమవుతున్నాయి. ఉన్న చెరువులు పూడిపోతున్నాయి. ఈ నేపథ్యంలో భూగర్భ జలాలు పెరగడానికి జిల్లా అంతా ఇంకుడు గుంతలను పెద్దఎత్తున ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం కనబడుతున్నది. ఇంకుడు గుంతల అవశ్యకతపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఉద్యమంలా సాగాలి. జిల్లాలో చెరువులు పూడికలు తీయకపోతే జలసంరక్షణ జరగదు. విచ్చలవిడిగా బోర్లతో నీటిని తోడి పోస్తుండటం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. భూమి కుంగిపోతున్నది. భవిష్యత్తులో ఎవరికి వారుగా బోర్లు వేసుకోకుండా ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసి దాని ద్వారా కొన్ని సూత్రాలు అమలు చేసుకుంటే కొంతలో కొంత ప్రయోజనం ఉంటుంది. లేనిపక్షంలో పశ్చిమ గోదావరి జిల్లాలో భావితరాలు విలువైన సంపదలను కోల్పోయే ప్రమాదం ముందుకొస్తుంది.

**నానాటికీ తగ్గుతున్న వర్షపాతం**

2011 సంవత్సరం నుంచి 2015వ సంవత్సరం మధ్య ఐదు సంవత్సరాల్లో జిల్లాలో మూడేళ్లు పగటు వర్షపాతం కూడా నమోదుకాలేదు. కరువు ఏర్పాడింది. జిల్లాలో వర్షకాలంలో 152 సగటు వర్షపాతం నమోదు కావాల్సి ఉంది. అయితే 2011లో కేవలం 952, 2014లో 750, 2015లో 956 మిల్టీ మీటర్ల అత్యల్ప వర్షపాతం కురిసి దుర్భిక్షం ఏర్పడింది. 2012లో 1150, 2013లో 1125 మిల్లీ మీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. చినుకు రాలకపోవడంతో రైతులు వ్యవసాయంపై పెట్టిన పుట్టుబడులు కూడా వారికి దక్కక, అప్పులతో ఆత్మహత్యలకు పాల్పడ్డారు. వాతావరణ సమతుల్యత లోపించడం, ఎన్‌లినో వాతావరం ప్రభావం, పెరుగుతున్న కాలుష్యం, అడవులు తరగిపోవడం, చెరువు మాయం కావడం వల్ల ఈ దుర్భిక్ష పరిస్థితులు జిల్లాలో ఏర్పడ్డాయి. జిల్లాలో రానురాను అడవుల విస్తీర్ణం తగ్గిపోతున్నాయి. 1990 నాటికి జిల్లాలో వెయ్యికిలో మీటర్లు విస్తీర్ణంలో అడవులు ఉన్నాయి. ఇప్పుడు ఆ విస్తీర్ణం 812 కిలో మీటర్లకు తగ్గిపోతుంది. ఈ నేపథ్యంలో జిల్లాలోని ద్వారకా తిరుమల పరిసరడీ నోటీఫై చేసి పరిశ్రమలను స్థాపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఈ దిశగా ప్రయత్నాలు కూడా పేర్తియితే వాతావరణ సమతుల్యత మరింత దెబ్బతిని కరువుకు దారి తీస్తుందనండంలో సందేహం లేదు. జిల్లాలో 2005వ సంవత్సరంలో 13500 విద్యుత్ బోర్డు ఉండగా ఇప్పుడు ఆ సంఖ్య 90 వేలకు పెరిగిపోయింది.

### తగ్గిన చెరువుల విస్తీర్ణం

ఒకప్పుడు జిల్లాలో చెరువుల విస్తీర్ణం 35 వేల ఎకరాల్లో ఉండగా ఇప్పుడు ఆ విస్తీర్ణం 22 వేల ఎకరాలకు దిగజారిపోయి, జలసంరక్షణను వేక్కిరిస్తుంది. పర్యావరణ పరిరక్షించే క్రమంలో పట్టణ ప్రాంతాల్లో మొక్కలునాటాలన్న ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతున్నది. పట్టణాల్లో భవనాలు నిర్మించే వారు 500 రూపాయలు రుసుము చెల్లించాలని నిబంధన విధించారు. ఈ నిధులతో మొక్కలను ప్చెఆల్సి ఉన్నా ఆ పథకం సక్రమంగా అమలు జరగటం లేదు. లక్షలాది మొక్కలను ప్రతీఏటా నాటుతున్నామని సామాజిక అటవీ శాఖ అధికారులు గొప్పలు చెప్పుకుంటున్నా మొక్కల జాడ కనబడడం లేదు. ఈ పరిస్థితుల్లో ఈ ఏడాది జనవరి నుండి జిల్లాలో బోర్లు ఎండిపోవడం ప్రారంభించారు. మెట్ట పంటలన్నీ మాడిపోయాయి. ఎండిపోయిన బోర్లు స్థానంలో లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి కొత్త బోర్లు వేస్తే నీటి చుక్క పడలేదు. దీంతో రైతులు అప్పుల పాలయ్యారు. ముఖ్యంగా కొయ్యలగూడెం, కామవరపుకోట, టి.నర్సాపురం, చింతలపూడి, లింగాపాలెం, మొదలగు మండలల్లో పంటలు నాశనమయ్యాయి. జిల్లాలో 55 వేల ఎకరాల్లో విత్తన మొక్కజన్న పంట సాగు కావాల్సి ఉండగా కరవు పరిస్థితి వల్ల ఈ ఏడాది 15 వేల ఎకరాల్లో మాత్రమే సాగు చేసారు. దీంతో 50 శాతం పంటను కరువు లాక్కెళ్లిపోయింది.

## అధికారుల గుండెల్లో బేజారు..

➤ మొదటి పేజీ తరువాయి

పరిస్థితి మరీ దయానీయంగా ఉంది. నిర్ధేశిత కార్యక్రమ సమయం ఒకటి ఉంటే .. సీఎం చేరుకునే సమయం మరొకటి ఉంటుంది. వడగాలుల్లో నిల బడి, మంచి నీళ్లకు పక్కకు వెళ దామన్నా సీఎం కాన్వాయ్ వస్తుందేమో అన్న భయంలో అలాగే ఉండవలసి వస్తోం దంటున్నారు. చెట్లనీడ కూడా కరువై ఎండల్లో మలమలా మాడిపోయి డీహైడ్రేషన్‌తో ఆసుపత్రుల పాలవుతున్నారు. దీంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారు. ఎండాకాలం సందర్భంగా కార్యక్రమాలను ఉదయం, లేదా సాయంత్రం వేళల్లో ఏర్పాటు చేసుకొని హంగు ఆర్భాటాలతో ప్రజలకు ఆటంకం కలిగించని విధంగా కార్యక్రమాలను నిర్వహించుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఉద్యోగస్తులే కాకుండా సీఎం కాన్వాయ్ కోసం సామాన్యులను కూడా ఆపివేయండంతో వారు కూడా ఎండల్లో నానా బాధలు పడుతున్నారు. ఈ సమస్యపై సీఎం వెంటనే స్పందించాలని ప్రజలు కోరుకుంటున్నారు.



సచివాలయానికి సైకిల్‌పై వెళ్తున్న డిల్లీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా

## సొంతగూటికి చేరుకున్న చాంద్‌బాషా

➤ మొదటి పేజీ తరువాయి

**ప్రశ్న :** మైనార్టీల అభివృద్ధి ఎంతవేగంగా జరుగుతోంది ?

**జవాబు :** అనుకున్నంతగా మైనార్టీల అభివృద్ధి జరగటం లేదు. ఎందుకంటే ఒక వ్యక్తి బ్యాంకులో ఒక లక్ష రూపాయలకు లోన్‌కు వెళ్లితే బ్యాంకు యాజమాన్యం నువ్వు ఏమి చేస్తున్నావు, నీకు ఎంత జీతం, ఓటు కార్డు అడిగి, నీకు ఆస్తి ఉందా నువ్వు ఏ విధంగా అప్పు తీరుస్తావు మాకు గ్యారెంటీ ఏంటీ ఇలాంటి నియమ నిబంధనలు పెడుతున్నాయి. అంతేకాకుండా వాడిని తిప్పించి అసలు నాకు లోను వద్దనేలా చేస్తున్నారు.

**ప్రశ్న :** మైనార్టీలు అప్పులు త్వరగా తీరుస్తున్నారని ఎక్కడో చదివాను ..

**జవాబు :** నిజమే మైనార్టీలు చిన్న మొత్తంలో తీసుకున్న అప్పుకూడా క్రమబద్ధంగా తీర్చుతారు... అయినా బ్యాంకులు వారిని ఇబ్బందులపాలు చేస్తున్నాయి. డబ్బు ఉన్నవాళ్లని నమ్మి డబ్బులు ఇచ్చి నట్లు లేనివాళ్లని నమ్మడంలేదు.

**ప్రశ్న :** మైనార్టీల్లో అక్షరాస్యతా శాతం చాలా తక్కువగా ఉంటోంది కారణం ఏమిటి ?

**జవాబు :** అధికసంతానం, దారిద్ర్యంతో మైనార్టీల్లో అక్షరాస్యత చాలా తక్కువగా ఉంటోంది. కార్పొరేషన్ పాఠశాలల్లో చదివే స్తోమత వీరికి లేకపోవడంతో చదువులో వీరు బాగా వెనుకబడుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలను కూడా కార్పొరేట్ స్థాయికి పెంచి వారిలో అక్షరాస్యతను పెంచాలని ప్రభుత్వం యోచిస్తోంది.

**ప్రశ్న :** హిందూ, ముస్లింల ఐక్యతకు ఎటువంటి చర్యలు తీసుకోవాలి ?

**జవాబు :** మనది లౌకిక ప్రభుత్వం.. అందరం కలిసి మెలిసి ఉంటాం...దానిలో ఎటువంటి సందేహం లేదు...

**ప్రశ్న :** చివరిగా మైనార్టీ యువతకు మీరిచ్చే సందేశం ఏమిటి ?

**జవాబు :** యువత కష్టపడి చదువుకోవాలి... ఎటువంటి పరిస్థితులు ఎదురైనా ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు కావాలి. ఉన్నత పదవుల్లోకి వెళ్లాలి... చదువు ముఖ్యం...

**చాలా థ్యాంక్సడీ చాలా విషయాలు చెప్పారు....మళ్లీ కలుస్తాం...**

# 'రాజధాని రైతులకు ప్లాట్ల కేటాయింపు' ఖరారు

- 120 గజాల నుంచి 4వేల గజాల వరకు వివిధ సైజుల్లో నివాస స్థలాల ప్లాట్లు
- వాణిజ్య స్థలం కనీసం 30 గజాలు.. గరిష్టం 4వేల గజాలు
- సీఆర్‌డీఏ సమావేశంలో గజాలు
- మే నెలాఖరు నుంచి ప్లాట్ల పంపిణీ

**రాజధాని ప్రతినిధి–విజయవాడ :** ముఖ్యమంత్రి చంద్రబాబు ప్లాట్ల కేటాయింపు విధానానికి అంగీకారం తెలిపారు. ఒక రెవెన్యూ గ్రామంలో భూములిచ్చిన రైతులకు అదేగ్రామంలో నివాజ, వాణిజ్య ప్లాట్లు ఇవ్వాలని నిర్ణయించారు. మెట్ట భూములిచ్చిన వారికి మెట్ట ప్రాతంలో, జరీబు భూములిచ్చిన వారికి జరీబు ప్లాట్లు ఇవ్వనున్నారు. తాత్కాలిక సచివాలయ ప్రారంభోత్సవం సందర్భంగా రైతులకిచ్చిన మాట ప్రకారం రైతులకు అదనంగా మరో 50 గజాల వాణిజ్య స్థలాన్ని ఇస్తూ కేటాయింపులు జరపాలని సీఎం అధికారులను ఆదేశించారు. రైతులకిచ్చే లే అవుట్లలో నివాస స్థలాలు 120 చదరపు గజాల నుంచి నాలుగు వేల చదరపు గజాల వరకు వివిధ సైజుల్లో, వాణిజ్య స్థలాలు 30 గజాల విస్తీర్ణం నుంచి ప్రారంభించి నాలుగు వేల గజాల వరకు వివిధ సైజుల్లో ఇవ్వడానికి సిద్ధం చేసిన ప్రణాళికను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ఒకవేళ ఎవరైనా రైతులకు దక్కల్సిన ప్లాట్లు 120 గజాల కన్నా (ప్లాటు కనీస సైజు) తక్కువగా ఉన్న పక్షంలో అలాంటి రైతులు కొందరిని కలిపి వారికి ఉమ్మడి ప్లాట్ల ఇవ్వనున్నారు. ఈ ప్లాట్లను వేలం వేసి ఆ సొమ్మును వాటా ప్రకారం పంచుతారు. ఎవరైనా ఉమ్మడి ప్లాటు వద్దను కుంటే అభివృద్ధి హక్కు కలిగి, అమ్ముకు నేందుకు వీలుండే (టీడీఆర్) బాండ్లు తీసుకునే వెసులుబాటును రైతులకు ఇవ్వనున్నారు. త్వరలో కేటాయింపు నోటిఫికేషన్లు ఈ కేటాయింపు విధానానికి నోటిఫికేషన్ ఇచ్చిన 15 రోజుల్లో భూ యజమానులు 9.18.ఎ,9.18 బి ఫారాలను సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తు చేయనివారికి అర్హతలను బట్టి ప్లాట్లనుకేటాయిస్తారు. భూ యజమానులు తమకు దక్కే వాటాలను బట్టి ఒకటి లేదా రెండు అంతకుమించి ప్లాట్లను కూడా ఒకేచోట కోరుకోవచ్చు. అలాగే ఇద్దరు లేదా అంతకంటే ఎక్కుమంది కలసి ఉమ్మడిగా ప్లాట్లను అడిగేందుకూఅవకాశం ఇస్తున్నారు. మే నెలాఖరు నుంచి ప్లాట్లను రైతులకు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలిని సమావేశంలో నిర్ణయించారు. ఒకటి, రెండు రోజుల్లో గ్రామాల వారీగా ప్లాట్ల కేటాయింపు నోటిఫికేషన్లు ఇవ్వనున్నారు. తుళ్ళూరు మండలం నేలపాడు నుంచి ఈ ప్రక్రియను ప్రారంభించనున్నారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిటక్కర్, సీఆర్‌డీఏ కార్యదర్శి అజయ్‌జైన్, సీఆర్‌డీఏ కమిషనర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# గోపూజతో మానవజీవితం సార్థకం

**ఏలూరులో గోవృషభ కళ్యాణ వేడుక**

**రాజధాని ప్రతినిధి – ఏలూరు :** గోవృద్ధి ఉన్న ప్రాంతమంతా సుభిక్షంగా ఉంటుందని గోసంరక్షణ సమితి మాజీ అధ్యక్షులు మునగాల నాగవెంకటమురళీకృష్ణ చెప్పారు. గోసంరక్షణ సమితిలో గురువారం సాయంత్రం వేలాదిమంది భక్తుల సమక్షంలో గోవృషభకళ్యాణం కన్నులవైభవంగా జరిగింది. గోవు ప్రకృతి స్వరూపమని వృషభం పురుష స్వరూపమని, ప్రకృతి, పురుషుల కలయిక అంటే కళ్యాణం విశ్వసృష్టికి కారణభూతమవుతుందని ఆయన చెప్పారు. సమాజంలో గోసంపదను పెంపొందించాలని గోవులు ఉన్నచోట ఆరోగ్యవంతమైన జీవనం ఉంటుందని ప్రకృతిసిద్ధంగా గోమూత్రం సేవిస్తే పలు దీర్ఘకాలిక వ్యాధులు కూడా నయమవుతున్నాయని ఆయన చెప్పారు. గోవులను ఆరాధించడం మానవ జీవితం సార్థకత అవుతుందని గోకళ్యాణ మహోత్సవ ఆహ్వానకమిటీ నాయకులు మానేపల్లి రామారావు అన్నారు. ఆడపిల్లలు లేని జంటలు గోకళ్యాణమహోత్సవంలో పాల్గొంటే పుణ్యఫలం లభిస్తుందని సమస్త లోకకళ్యాణానికి విశ్వశాంతికోసం గోవు, వృషభ కళ్యాణం ఎంతో దోహదపడుతుందని రామారావు చెప్పారు. బ్రహ్మశ్రీ బాదంపూడి రామశర్మ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం మునగాల మురళీకృష్ణ, విజయలక్ష్మి, మానేపల్లి రామారావు, మాలతీశ్వరి దంపతులచే గోవృషభ కల్యాణమహోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గోసంరక్షణ సమితి అధ్యక్షులు గుర్రం సత్యనారాయణ, కె నాగమల్లేశ్వరరావు, కార్యదర్శి కూరపాటి పాండురంగారావు, ఆహ్వానసంఘ నాయకులు వేణుగోపాల్ లునాని, నంగులూరి శ్రీనివాసరావు, బాదం సాంబశివరావు, చక్కా రామారావు, కాట్రు విజయ, యాక్ట్ టెలివిజన్ డైరెక్టర్ మాగంటి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు గోతులాభారం కార్యక్రమం కూడా ఘనంగా జరిగింది. బెల్లం, తవుడు, ఉలవలు, తెలగపిండిలతో గోవులను తులాభారం తూచి ఆ పదార్థాలను గోవులకు ఆహారంగా అందజేశారు.



గోవృషభ కళ్యాణం నిర్వహిస్తున్న మునగాల మురళీకృష్ణ, మానేపల్లి రామారావు దంపతులు

# జిమ్నాస్టిక్స్‌లో మణిదీపం

ఆమె

# రూపాకర్మాకర్



ఆటలంటే ఢిల్లీనుంచి గల్లీ వరకు ఆడమగ,పిల్లాజెల్లా, అందరూ క్రికెట్ మానియాతో ఊగిపోతుంటారు. చాలామంది యువ క్రీడాకారులు వివిధక్రీడల్లో ప్రతిభ చాటుతున్నా, ఆక్టోపస్‌లా అంతటా వ్యాపించిన క్రికెట్ ఇతర క్రీడలకు రావాల్సిన గుర్తింపు, గౌరవాన్ని రాకుండా చేస్తోంది. ఇకపై అలాకాకుండా అన్ని క్రీడలకు సమాన గౌరవ ప్రతిపత్తిని కలిగించి చైనా,జపాన్ దేశాల్లా ముందుకు పోయేప్రణాళికలను కేంద్రప్రభుత్వం రూపొందించాలి. ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే జిమ్నాస్టిక్స్‌లో రియో ఒలంపిక్స్‌కు దీపా కర్మాకర్ అర్హత సాధించినందుకు ...ఆమె చేసిన కఠోరశ్రమ ఉజ్వల భవిశ్వత్తుతోపాటు దేశానికి పేరుప్రతిష్టలు సంపాది స్తుందనటంలో సందేహం లేదు... ఆమె గురించి ఈ వారం రాజధాని 'ఆమె' లో తెలుసుకుందాం...

దీపాకర్మాకర్ తండ్రి దులాల్ వెయిట్ లిఫ్టిగ్ కోచ్ ,దీంతో పుట్టుకతోనే దీపకు క్రీడలపై ఆసక్తి ఉండటంలో విచిత్రంలేదు. తన కూతురును జిమ్నాస్టిక్స్‌లో చేరుద్దామనుకున్న దులాల్ కోచ్ విశ్వాస్వర్‌నంది దగ్గరకు తీసుకు వెళ్లారు. అయితే పుట్టుకతోనే దీప పాదాలు ఫ్లాట్‌గా ఉండటంతో క్రీడలకు పనికిరాదని విశ్వాస్వర్ తెగేసి చెప్పారు. కాని దీపతండ్రి పట్టుదలతో ఏడాది కఠోర సాధన తరువాత ఆమె పాదాలు వంపుగా ఆడటానికి పనికి వచ్చేవిగా తయారయ్యాయి. అయితే దానికోసం అహరహం ఆమె పడిన శ్రమ అంతాఇంతా కాదు. ఈ శ్రమకు గుర్తింపు, గౌరవం ఏమంటే 52 సంవత్సరాల సుదీర్గ విరామం తర్వాత ఒలంపిక్స్‌కు అర్హతపొందిన తొలి భారతీయురాలిగా ఆమె పేరు



చిరస్థాయిగా నిలిచిపోయింది. భారత్‌నుంచి ఇప్పటివరకు ఈ గేమ్‌లో 11 మంది పాల్గొన్నారు. 1952లో ఇద్దరు, 1956 మెల్‌బోర్న్ ఒలంపిక్స్‌లో ముగ్గురు, 1964 టోక్యో ఒలంపిక్స్‌లో ఆరుగురు జిమ్నాస్ట్‌లు భారత్‌కు ప్రాతినిధ్యం వహించారు. టోక్యో ఒలంపిక్స్ తర్వాత ఇప్పటివరకు భారత్ నుంచి ఒక్క జిమ్నాస్ట్ కూడా ఒలంపిక్స్‌కు అర్హత సాధించలేదు. ప్రస్తుతం 22 ఏళ్ల దీప మహిళల వ్యక్తిగత ఆల్‌రౌండ్ (వాల్ట్, అన్ ఈవెన్‌బార్స్, బ్యాలెన్స్ బీమ్, ఫ్లోర్) విభాగాల్లో 52.698 పాయింట్లతో 42 స్థానంలో ఉన్న దీప, వాల్ట్ ఈవెంట్‌లో ఆమె 15.066 సాధించి అగ్రస్థానంలోఉంది. దీంతో ఈమెపై దేశవ్యాప్తంగా ప్రశంసల వర్షం కురిసింది. ఆమె శిక్షణకోసం భారత స్పోర్ట్స్ అథారిటీ (సాయ్) రూ,.30 లక్షలు కేటాయించింది. క్రికెట్ వీరుడు సచిన్ టెండూల్కర్, క్రీడల మంత్రి శర్వానంద సోనోవాల్ సహా పలువురు ప్రముఖులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. 2007 దీప జూనియర్ నేషనల్స్‌లో స్వర్ణం గెలిచింది. 2007 నుంచి ఇప్పటివరకు ఆమె 77 పతకాలు గెలిచింది. అందులో 67 స్వర్ణాలు ఆమె కృషిని నిర్వచిస్తున్నాయి. 2010లో ఢిల్లీలో జరిగిన కామన్వెల్త్ క్రీడల్లో జిమ్నాస్ట్ అశిష్ చరిత్ర సృష్టించారు. దాన్ని ప్రత్యక్షంగా చూసిన ఆమె స్ఫూర్తిపొంది, తన లక్ష్యాన్ని నిర్ధేశించుకుంది. అతని తర్వాత కామన్వెల్త్ పతకం గెలిచిన ఘనత రూపాదే... అదే స్ఫూర్థి రియో ఒలంపిక్స్ వరకు నడిపించింది. .. జిమ్నాస్టిక్స్‌లో అత్యంత ప్రమాదకరమైన విన్యాసం ప్రొడునోవా, పరుగెడుతూ వెళ్లి స్ప్రింగ్ బోర్డు మీద చేతులు పెట్టి గాల్లోకి లేచి గాల్లో సుమారు మూడు రౌండ్లు తిరిగి కాళ్లమీద లాండ్ అవ్వాలి. ఇందులో రిస్క్ ఎక్కువ . అందుకే ఎక్కువమంది ప్రయత్నించరు. ఒకవేళ పొరపాటున వెనక్కుపడితే వెన్నెముక పనికిరాదు. అయితే ఈ విన్యాసంలో రూపానే ప్రపంచంలో బెస్ట్ ఫెర్మాఫామెన్స్ ఇచ్చారు.

భారత్ జిమ్నాస్టిక్ చరిత్రలో ఆమె చరిత్ర సువర్ణాక్షరాలతో లిఖించేలా త్వరలో ఒలంపిక్ పతకాలను అందించి దేశమాత కిరీటంలో కలికితు రాయగా మారాలని రాజధాని వార్తలు ఆశీస్సులు అందచేస్తుంది.

## గ్రంథాలయ సర్టిఫికెట్ కోర్సుకు అనుమతి మంజూరు

**రాజధాని ప్రతినిధి ,(కొరిటెపాడు ,గుంటూరు) :** జూన్ నెల నుంచి ప్రారంభమయ్యే గ్రంథాలయ శాస్త్ర సర్టిఫికెట్ కోర్సు శిక్షణా తరగతులకు ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ శాస్త్ర పాఠశాల పిన్సిపాల్ యేమినేని కోటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సుకు 18 ఏళ్లు నిండిన ఇంటర్ ఉత్తీర్ణులైన వారు అర్హులని పేర్కొన్నారు. బోధన తెలుగు ,ఇంగ్లిష్ మీడియంలలో ఉంటుందని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తు లను స్వయంగాకానీ , పోస్టు ద్వారా కానీ మే 13వ తేదీలోగా సంబంధిత పాఠశాలకు చేరే టట్లు పంపాలని కోరారు. పూర్తి వివరాలకు అరండల్‌పేట 12/3 లో ఉన్న పాఠశాల, లేదా 93962 38946 లో సంప్రదించాలని సూచించారు.

## పోస్టు మాస్టర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**రాజధాని ప్రతినిధి (తెనాలి అర్బన్) :** తెనాలి డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న 10 బ్రాంచ్ పోస్టు మాస్టర్ పోస్టు లకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెనాలి పోస్టల్ సూపరింటెండెంట్ కేఎస్ వెంకటేశ్వరరావు మంగళవారం తెలిపారు. ఎస్ఎస్‌సీ పాసై ఏదైనా గుర్తింపు కలిగిన కంప్యూటర్ ఇన్స్టిట్యూట్‌లో 60 రోజుల శిక్షణ పొందిన 18 నుంచి 30 ఏళ్ల లోపు వయస్సున్న వారు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను పోస్టు ద్వారా కేఎస్ వెంకటేశ్వరరావు , సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్ , తెనాలి డివిజన్ ,తెనాలి-522201 అనే చిరునామాకు పంపాలని సూచించారు.

## కార్పొరేషన్ ద్వారా బ్రాహ్మణులకు పెన్షన్లు

**మే 1 నుంచి జూన్ 15 వరకు దరఖాస్తుల స్వీకరణ**

**రజధాని ప్రతినిధి (రేపల్లె) :** బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా 60 ఏళ్లు నిండిన వృద్ధ బ్రాహ్మణులకు పెన్షన్ సదుపాయాన్ని కల్పించనున్నట్లు టీడీపీ బ్రాహ్మణ చైతన్య వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు కొండవీడి అగస్యశాస్త్రి చెప్పారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా పెన్షన్లకు అర్హులైన వారు మే 1 నుంచి 15వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఒకే కుటుంబానికి చెందిన భార్య , భర్త ఇరువురికి 60 ఏళ్లు నిండితే ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున ఇద్దరికీ పెన్షన్ వర్తిస్తుందని తెలిపారు. వికలాంగులు, వితంతు వులకు వయో పరిమితిలో సంబంధం లేకుండా అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవా లని సూచించారు.

# మేడే ఓ చారిత్రాత్మకమైన రోజు

ప్రతి సంవత్సరము మే 1 వ తేదిన జరుపుకునే స్మారక దినం.పబ్లిక్ శెలవుదినం. చాలా దేశాలలో మే దినం, అంతర్జాతీయ కార్మిక దినోత్సవం లేదా కార్మిక దినోత్సవంతో ఏకీభవిస్తాయి. ఇవి అన్నీ కూడా కార్మికుల పోరాటం మరియు కార్మికుల ఐక్యతను గుర్తిస్తాయి. మేడే.. మే దినోత్సవం.. ఇవి అన్నీ కూడా కార్మికుల పోరాటం మరియు కార్మికుల ఐక్యతను గర్తిస్తాయి. కొన్ని పురాణగాథలు కొన్ని రోజులను పండుగలుగా మార్చాయి. కొన్ని జాతీయ సంఘటనలు ఆ సమాజానికి పర్వదినాలు అవుతాయి. కొందరు మహనీయులు తమ రక్తాన్ని చిందించి కొన్ని రోజులను చారిత్రాత్మక రోజులుగా మారుస్తాయి. మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినం. 1923 లో మొదటిసారి భారత దేశంలో 'మే డే'ను పాటించడం జరిగింది. 1920లో యూనియన్ ఏర్పడటం మూలంగా అప్పటి నుంచిఇ కార్మికవర్గంలో చైతన్యం పెరగడం మొదలైంది. అప్పటి నుంచే కార్మికవర్గంలో చైతన్యం పెరగడం మొదలైంది. అప్పటినుండి 'మే డే' ను పాటిచడం జరుగుతుంది. కానీ అసంఘటిత కార్మికవర్గం అన్ని రంగాల్లో వచ్చింది. 1985 తర్వాత చోటుచేసుకున్న ప్రైవేటైజేషన్, లిబరలైజేష్, గ్లోబలైజేష్ పరిణామాల వల్ల అసంఘటిత కార్మికవర్గాల కార్మిక చట్టాలు అమలుకు నోచుకోవడంలేదు. చికాగోలో ఉన్న కొంతమంది రక్తతర్పణం చేసి కేవలం తమ దేశంలో ఉండే కార్మికవర్గానికే ప్రపంచానికంతటికి కొత్త వెలుగును అందించారు. ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయంలో మేము మనుషులమే, మా శక్తి కూడా పరిమితులుంటారు. ఈ చాకిరి మేం చేయలేమని పని ముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడటం, చివరకు ప్రాణాలను సైతం తృజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనం.24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి(రెస్టు), ఇంకా ఎనిమిది గంటలు రిక్రాయేషన్ అన్నవి ఈ పోరాటం ద్వారా సాధించుకున్నారు. ఇది పారిశ్రామిక యుగం ఏర్పడిన తర్వాత కలిగిన మార్పు. యాంత్రిక యుగం రాకముందు మనిషి గంటలకొద్ది పనిచేసేవాడు. అదొక బానిస బతుకు. మనిషి తన విజ్ఞాన పరిశోధనల మూలంగా యంత్రాలను సృష్టించుకున్నాడు.యాంత్రిక యుగంలో క్యాపిటలిజం ఏవిధంగా పెరిగిందో అదే స్థాయిలో సామాజిక స్పృహ,చైతన్యం కూడా పెరిగాయి. అందువల్లనే పనిగంటల పోరాటం వచ్చింది. కానీ భారత దేశంలో చికాగో కంటే ముందే కలకత్తాలో కార్మికులు నిర్ణీత పని గంటల కోసం హౌరా రైల్వే స్టేషన్‌లో 1862లో సమ్మెచేశారు. అప్పటి వరకు ఆ రైల్వే కార్మికులు 10 గంటలు పనిచేసేవారు. అప్పుడే బెంగాల్ పత్రికల్లో పాలకవర్గానికి చెందిన అధికారులు ఎన్ని గంటలు పనిచేస్తారో మేము కూగా అన్ని గంటలే పనిచేస్తామని డిమాండ్ చేశారు. కాగా, అది విస్తృత స్థాయిలో ప్రజా పోరుగా మారలేదు. కాబట్టి ఆ సంగలన ఉద్యమ స్వరూపాన్ని అందుకోలేదు. ఈనాడు మార్కెట్ శక్తులు ఎక్కడ శ్రమను దోచుకునో అవకాశం ఉంటే అక్కడ కంపెనీలు పెడుతున్నారు. అసంఘటితరంగంలో అయితే సరేసరి. ఇటీవల ప్రభుత్వం కాంటాక్ట్రు, పార్ట్‌టైం ఉద్యోగుల పేరుతో ప్రవేశపెట్టి ఔట్‌సోర్సింగ్‌లోను కార్మిక చట్టాల నియమాలు అమలులో లేవు.

# గొట్టిపాటి అందుకే పార్టీ మారుతున్నారు

- అక్రమ సంపాదనను కాపాడుకోవడానికే..
- పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్నారు
- గొట్టిపాటి రవి చేరికను కార్యకర్తలు వ్యతిరేకిస్తున్నారు
- టీడీపీ నేత కరణం బలరామకృష్ణమూర్తి



**రాజధాని ప్రతినిధి-విజయవాడ:** అక్రమంగా సంపాదించిన సొమ్మును, ఆస్తులను కాపాడుకునేందుకే కొందరు ఎమ్మెల్యేలు వైఎస్సార్‌సీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నారని టీడీపీ నేత కరణం బలరామకృష్ణమూర్తి వ్యాఖ్యానించారు. అధికార పార్టీలో చేరితే తప్పుడు మార్గంలో సంపాదించిన సొమ్మును కాపాడుకోవచ్చని చూస్తున్నారని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌పై పరోక్షంగా ఆయన ఆరోపణలు చేశారు.

టీడీపీలో గొట్టిపాటి చేరికను వ్యతిరేకిస్తున్న బలరాం ఆ విషయాన్ని సీఎం చంద్రబాబుకు వివరించేందుకు మంగళవారం రాత్రి విజయవాడలోని క్యాంపు కార్యాలయానికి వచ్చారు. సీఎంను కలిసేందుకు వెళ్లేముందు, బయటికొచ్చిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. ఎంపీలు, ఎమ్మెల్యేల ఫిరాయింపుల్ని నిరోధించడానికి పదునైన చట్టాలుండాలని వ్యాఖ్యానించారు. కేంద్రప్రభుత్వం అలాంటి చట్టం తీసుకొస్తే ఇలాంటి పిల్లిమొగ్గలు, ఫిరాయింపులు ఉండవన్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేల్ని టీడీపీలో చేర్చుకునే విధానంలోనే లోపముందన్నారు. గొట్టిపాటి చేరికను అద్దంకి నియోజకవర్గంలోని టీడీపీ కార్యకర్తలు వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. మిగతా జిల్లాల రాజకీయానికి, ప్రకాశం జిల్లా రాజకీయానికి తేడా ఉందని.. ఆయా జిల్లాల రాజకీయాలను తమ జిల్లాతో పోల్చకూడదని అన్నారు. పదేళ్లు ప్రతిపక్షంలో ఉండి టీడీపీ కార్యకర్తలు అనేక ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు మళ్లీ అదే పరిస్థితి వస్తుందంటే ఆందోళన చెందుతున్నారని కరణం బలరాం చెప్పారు.

# జర్నలిస్టులపై దాడులను ఉపేక్షించం

**పోలీసు కమీషనర్ గౌతమ్ సవాంగ్**



**రాజధాని ప్రతినిధి ( విజయవాడ) :** విజయవాడ, ఏప్రిల్ 25; జర్నలిస్టుపై దాడులను ఎట్టి పరిస్థితులలోను ఉపేక్షించబోమని పోలీసు కమీషనరు డి. గౌతమ్ సవాంగ్ అన్నారు. గత శుక్రవారం రాత్రి పాతబస్తీలోని ముస్లిం స్మశాన వివాదాన్ని కవర్ చేసేందుకు వెళ్లిన కాకతీయ దినపత్రిక బ్యూరో చీఫ్ షేక్ షఫీవుల్లాపై పశ్చిమ యం.యల్.ఏ జలీల్ ఖాన్ సమక్షంలో దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరుతూ ఏపీయూడబ్ల్యూజే కృష్ణా అర్బన్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం ఐజేయూ, ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందం పోలీసు కమీషనరు గౌతమ్ సవాంగ్‌ను కలిసి వినతిపత్రం అందచేయడం జరిగింది. ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ ఉపాధ్యక్షుడు అంబటి ఆంజనేయులు ఘటన పూర్వాపరాలను పోలీసు కమీషనరుకు వివరించారు. దీనికి స్పందించిన పోలీసు కమీషనరు సవాంగ్ సమాజ హితాన్ని కోరే జర్నలిస్టులపై దాడులు వాంఛనీయం కాదన్నారు. పోలీసులతో సమానంగా విధులు నిర్వహిస్తూ సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులకు పోలీసు శాక ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. విధుల నిర్వహణలో జర్నలిస్టులు కూడా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని పోలీసు కమీషనరు సూచించారు. దాడి ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు తీసుకొంటామని హామి ఇచ్చారు. అదనపు పోలీసు కమీషనరు మహేష్ చంద్ర లడ్హా కూడా జర్నలిస్టులకు న్యాయం చేసేందుకు హామీ ఇచ్చారు. పోలీసు కమీషనర్‌ను కలిసిన వారిలో చావా రవి, నిమ్మరాజు చలపతిరావు ఏపీయూడబ్ల్యూజే కృష్ణా అర్బన్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు జి. రామారావు,దారం వెంకటేశ్వరరావు, ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షులు ఆర్.సూర్యకిరణ్ (వసంత్),సంయుక్త కార్యదర్శులు, కొండా రాజేశ్వరరావు,పి. సురేంద్ర కుమార్, కోశాధికారి షేక్ షఫీవుల్లా, కార్యవర్గ సభ్యుడు సి.హెచ్. రమణిరెడ్డి తదితరులు ఉన్నారు.

## మన్యం ప్రగతికి మరోమార్గం..

**విశాఖపట్నం :** ఈ కొత్త రహదారి పూర్తియితే విశాఖ, విజయనగరం జిల్లాల్లోని మన్యం, పర్యాటక ప్రదేశాలకు మహర్ధశ పడుతుందనటంలో ఎలాంటి సందేహం లేదు. పచ్చని కొండలగూండా సాగే ఈ రహదారి పర్యాటకులకు అహ్లాదాన్ని పంచుతుంది. అటవీ ప్రాంతాలకు రవాణా సులభతరమవ్వడమే కాకుండా గిరిజన ఉత్పత్తుల తరలింపునకు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు దోహదపడుతుంది. ముఖ్యంగా పర్యాటక ప్రాంతాలు పర్యాటకులతో కళకళలాడతాయి. రహదారికిరువైపులా అక్కడక్కడా విసిరేసినట్టు ఉండే చిన్నచిన్న గిరిజన పల్లెల్లోనూ మెరుగైన వసతులు నెలకొంటాయి. మారుమూల మన్యప్రాంతాలు వెలుగులోకి వస్తాయి. హోటల్ పరిశ్రమకు ఊపునిస్తుంది. ఉత్తరాంధ్ర జిల్లాలకే ఎంతో మేలు చేసే ఈ ప్రతిపాదనను తెరపైకి తెచ్చి ఆమోదించుకోగలిగితే ఈ ప్రాంతాలనికి ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఈ రహదారి భవిష్యత్తు మాత్రం ప్రస్తుతం మన రాష్ట్ర పాలకుల చేతుల్లోనే ఉంది.

## రాజ్యసభలో ప్రతిపక్ష నాయకులను పలకరించిన నరేంద్ర మోదీ



**రాజధాని ప్రతినిధి-న్యూఢిల్లీ :** రాజ్యసభలో మంగళవారం అరుదైన దృశ్యాలు చోటు చేసుకున్నాయి. రాజ్యసభకు హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపక్ష నాయకులను పేరుపేరునా పలకరించారు. సభా కార్యకలాపాలు ప్రారంభం కావడానికి ముందు విపక్ష నేతలకు వద్దకు వెళ్లి స్వయంగా పలకరించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏకే ఆంటోనీ, ఆనంద్ శర్మ, ప్రమోద్ తివారిలతో పాటు బీఎస్పీ అధినేత్రి మాయావతి, సతీశ్ మిశ్రాలతో మాట్లాడారు. బీజేడీ నేత దిలీప్ కుమార్, టీఎంపీ నాయకుడు సుఖేందు శేఖర్ లతో కరచాలనం చేశారు.సీపీఎం అగ్రనేతలు సీతారాం ఏచూరి, టీకే రంగరాజన్ స్థానాలకు వద్దకు వెళ్లి పలకరించారు. సీతారం ఏచూరి భుజంపై చేయి వేసి ఆప్యాయంగా మాట్లాడారు. సభా కార్యకలాపాలు మొదలైన తర్వాత అరుణ్ జైట్లీ పక్కన కూర్చున్నారు. కొత్తగా రాజ్యసభ సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసిన వారికి అభినందనలు తెలిపారు. ప్రమాణస్వీకారం ముగిసిన తర్వాత సభ నుంచి ప్రధాని వెళ్లిపోయారు.

# అధికారులకు... కలెక్టర్ క్లాస్

**రాజధాని ప్రతినిధి - మచిలీపట్నం :** జిల్లాలో గ్రామసభలు నిర్వహించిన తీరును కలెక్టర్ తప్పుబట్టారు. స్పెషలాఫీసర్లు గ్రామసభలకు గైర్హాజరయ్యారని మండిపడ్డారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణాభివృద్ధికి కేంద్రప్రభుత్వం పెద్దఎత్తున నిధులు కేటాయిస్తున్న విషయాన్ని ప్రస్తావించారు.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా 11 రోజుల పాటు గ్రామసభలు నిర్వహిస్తే జిల్లాలో మొక్కుబడి తంతుగా మార్చివేయడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఆఖరిరోజున ప్రధాని సందేశం ఉంటుందని, ప్రజలు వీక్షించేలా చర్యలు తీసుకోవాలి చెప్పినా తలకెక్కించుకోలేదన్నారు. గ్రామసభ నిర్వచనం చెప్పమని డీపీవో లక్ష్మీకుమారిని ప్రశించడంతో కంగుతిన్నారు. ఆమె సమాధానం సంతృప్తి నివ్వకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. మౌలిక సదు పాయాల కల్పనలో ఇంకా వెనకబడే ఉన్నా మన్నం సంగతిని పంచయితీ రాజ్ ఉద్యోగులు మరచిపోకూడదన్నారు. విజయవాడలో పనిచేసే సిబ్బంది వేసవి విడిదిగా భావిస్తున్నారని ఎద్దేవా చేశారు. మనముందు ఎన్నో లక్ష్యాలు ఉన్నప్పటికీ గిరిగీసుకుని పనిచేయాల సుకోవడం దుంధృష్టకరమన్నారు. ఈవిధమైన పనిపద్ధతులను ఇకనైనా మార్చుకోకపోతే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏపీ శాఖలో సిబ్బంది ఏ మేరకు పనిచేస్తున్నారో తనవద్ద పూర్తి సమాచారం ఉందని, ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూనే ఉన్నానని వ్యాఖ్యానించారు. ఉపాధిహమీ నిర్వహణలో కూలీలకు సమకూర్చాల్సిన సౌకర్యాల విషయంలో అలసత్వం చూపించొద్దని సంబంధిత శాఖను హెచ్చరించారు.

**బస్టేషన్‌లో మందుల దుకాణం ప్రారంభం**

పండింట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లో మందుల దేకాణాన్ని ఆర్టీసీ ఎండీ సాంబశివరావు సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయిన మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటిసారిగా బ్రాండెడ్ స్టోర్ అపోలో ఫార్మసీని బస్టేషన్‌లో ప్రారంభించామని, కాకినాడ, విశాఖపట్నం బస్ స్టేషన్లలో కూడా దుకాణాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రయాణికులు బస్సులో ప్రయాణించేటపుడు ఒక్కోసారి అత్యవసర మందులు మర్చిపోతుంటారని, అలాంటి వారికి అందుబాటులో ఉండే విధంగా బస్‌స్టేషన్లలోనే మందుల దుకాణాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. చిన్న రుగ్మతలకు మందుల ఇచ్చే విధంగా షాపులో సిబ్బందికి తర్ఫీదు ఇచ్చారా అని అడగ్గా అందరూ బీఫార్మసీ చేసిన వారేనని, అద్దె ప్రాతిపదికపైనే దుకాణాలు కేటాయించమన్నారు. కార్యక్రమంలో అపోలోజీఎం రామ్మోహనరావు, దేవేంద్రరెడ్డి, ఆర్టీసీ ఈడీయన్, వెంకటేశ్వారావు, ఇన్‌ఛార్జిన ఆర్ఎం నాగేంద్ర ప్రసాద్, డీసీటీఎం జాన్‌సుకుమార్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గన్నారు.

# గోలీ సోడా...

➢ మొదటి పేజీ తరువాయి



సోడా అమ్ముతున్నానన్నారు. ఒక బండిలో 50 సోడాలు ఉంటాయని వాటిని అమ్మితే రూ. 200 వస్తాయనీ, బాగా ఎండలు ఉన్నప్పుడు రెండు, మూడు బండ్లు అమ్మితే 200 నుంచి,400 వరకు వస్తుందని ఆయన చెప్పారు. మరి సీసాలు ఎక్కడ నుంచి తేస్తారు అని అడిగితే సోడాసీసాలు మూడు రకాలుగా ఉంటాయి... ఎక్కువకాలం మన్నాలంటే ఖరీదైనవే కొనాలి... అవి కేవలం విజయవాడలోని రాజకుమారి థియేటర్ దగ్గర బస్తాలెక్కన అమ్ముతారు. వాటిలో 72 సీసాలు ఉంటాయి. అవి రూ. రూ.2000 ఉంటాయన్నారు. కొట్టుపెట్టుకుంటే ఇంటింటికీ తిరిగి అమ్ముకునే అవసరం ఉండదుగా అంటే కొట్టు ఆలోచన ఏదీ లేదండీ... సెంటర్లో కొట్లు ఉన్నవాళ్లు సీసాలు నీళ్లు పట్టిస్తే , నేను వారికి గ్యాసుపట్టిస్తా... అందుకు నాకు డబ్బులు ఇస్తారు. వారేమో ఫ్రిజ్‌లో పెట్టుకొని అమ్ముకుంటారు అన్నారు. సోడా సీసాలు పగిలితే డేంజరుకదా అంటే అవును వాటితో జాగ్రత్తగా ఉండాలి. గ్యాస్‌పట్టిన తర్వాత నిండుగా ఉన్న సోడా పగిలితే చాలా డేంజర్ ...ఎప్పుడూ జాగ్రత్తగా ఉండాలి అన్నారు. మరి రానున్న రోజుల్లో రాజధాని అభివృద్ధి చెంది సింగపూర్, మలేషియా, జపాన్, చైనా నుంచి పర్యాటకులు వస్తే వారికి కూడా మీ సోడాలు రుచి చూపిస్తారా అంటే ...అప్పటి వరకు బ్రతికి ఉంటే తప్పకుండా వారికి మన ఆంధ్రా గోలీ సోడా రుచి చూపిస్తానన్నారు. కేవలం ఎండాకాలం మాత్రమే ఇవి అమ్ముడవుతాయనీ, మిగతారోజుల్లో అరిటికాయల వ్యాపారం చేస్తానని ఖాన్ తెలిపారు. మరిప్పుడు రాజధాని ప్రాంతంలో అరటితోటలు లేవుకదా అంటే అవును ప్రస్తుతం ఆ పని కూడా లేదు. అందుకే తాపీ పనికి వెళు తున్నా...అన్నారు. అలవాటు లేని పనికదా అన్నప్పుడు నిజమే నాలుగు గెలల అరటి మోయడం కంటే సిమెంటు బస్తావేసుకొని ఒక అంతస్తు ఎక్కడం కష్టం అన్నారు. మరి ఈ వయస్సులో సిమెంట్ పని చేయగలరా అంటే ...చేయగలిగితే వెల్లడం లేదంటే ఇంట్లో ఉండటం...మరి పొలం ఉందా అంటే అదేమీ లేదు ,ఇదివరలో కూలిపనికి వెళ్లేవాడిని ప్రస్తుతం పొలం పనులు కూడా లేవు కదా... అందుకే తాపీ పనికి వెళ్లడం అన్నారు. 56 ఏళ్ల పటాన్ మహబూబ్ ఖాన్, ఆయన భార్య మస్తాన్‌బీ గోలీ సోడాల అమ్మకాలతోనే జీవనం కొనసాగిస్తున్నారు. ఎప్పుడూ విదేశీ కూల్‌డ్రింక్సే కాకుండా స్థానిక డ్రింకులను కూడా మీ పిల్లలకు పరిచయం చేస్తే...మహబూబ్ ఖాన్ లాంటి వారికి చేయూత నిచ్చిన వారిమవుతాం....

# ప్రజలకు రక్షణగా కూల్ షేడ్స్ !

**రాజధాని ప్రతినిధి-నాగ్ పూర్:** భారతదేశంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే నగరాల్లో ఒకటైన నాగపూర్ లో ప్రయాణీకుల కష్టాలపై అధికారులు ద ృష్టి సారించారు. నగరంలోని ప్రధాన ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసి ఎండ వేడి నుంచీ ప్రయాణీకులకు కాస్త ఉపశమనం కలిగిస్తున్నారు.తీవ్రమైన వేడిని తట్టుకోలేక, సిగ్నల్ పడిన ఒకటి రెండు నిమిషాలు కూడ వేచి చూడలేని ప్రజలు... సిగ్నల్ జంప్ కు ప్రయత్నించడాన్ని నాగపూర్ అధికారులు గమనించారు. అందుకే ప్రయాణీకులకు కాస్త ఉపశమనం కలిగించేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. నగరంలోని ప్రతి కూడలివద్దా ముఖ్యంగా టూవీలర్ పై ప్రయాణించే వారికి ఎండనుంచి రక్షణ కోసం పచ్చని క్లాత్ తో నీడనిచ్చే ఏర్పాట్లు చేశారు. నాగపూర్ లో ఈసారి నమోదవుతున్న44 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతలను తట్టుకోలేని ప్రజలు, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించేందుకు కూడ వెనుకాడటం లేదు. దీంతో అధికారులు ఈ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.చల్లని రాష్ట్రంగా చెప్పే మహరాష్ట్రతోపాటు ఈసారి దేశంలోనే అనేక రాష్ట్రాల్లో అత్యధిక ఉష్ణోగ్రత నమోదవ్వడం ప్రజల్లో





ఆందోళన కలిగిస్తోంది. ఇంటినుంచీ బయటకు వెళ్లే పరిస్థితి లేకపోయినా తప్పని పరిస్థితుల్లో ప్రయాణించాల్సి రావడం వారి ఓర్పును, సహనాన్ని పరీక్షిస్తోంది. దీంతో తీక్షణమైన సూర్యకిరణాల వేడినుంచీ ప్రయాణీకులను కాపాడేందుకు ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద కూల్ గ్రీన్ షేడ్స్ ఏర్పాటు చేశారు. ముఖ్యంగా సిగ్నల్ పడినప్పుడు మోటారిస్టులు అక్కడి నీడలో ఆగేందుకు ప్రయత్నిస్తుంటారు. లేదంటే ఎండను తట్టుకోలేక అడ్డదిడ్డంగా రోడ్లు దాటడం, సిగ్నల్ జంప్ చేయడం చేస్తుంటారు. దీన్ని నిశితంగా గమనించిన నాగపూర్ అధికారులు కూల్ షేడ్స్ ప్రక్రియ చేపట్టారు. స్థానికుల కష్టాలపై ద ృష్టి సారించిన అధికారుల ప్రయత్నాన్ని నాగపూర్ ప్రజలు అభినందిస్తున్నారు.

స్వస్తిశ్రీచాంద్రమానేన శ్రీ దుర్ముఖినామ సంవత్సరం

# నాడీ జ్యోతిష్యం

12 రాశుల ఫలితాలు
మే - 01 - 07

ఆకుల వేణునాథ్ సిద్ధాంతి
cell : 9032450197



**మేషరాశి :** 07 నుండి 13 వయస్సువారు స్త్రీలకు వివాహాది శుభకార్యములు జరుగును ప్రతి విషయం లాటరీ అదృష్టయోగం పట్టును హస్తకళ బి.టెక్.,ఇంజనీరింగ్ క్వాలిటీపైడ్ డిగ్రీస్ మీద ఆసక్తి చోపుదురు. దైర్యంతో ముందు అడుగువేయుదురు అంతర్గిత: ఆందోళన టెంక్షన్స్ ఉండును పురుషులు కూడా అన్నిరకములందు మిశ్రమ యోగంతో ఫలితాలు పొందుదురు.



**వృషభరాశి:** 14 నుండి 20 వయస్సు వారు శారీరకటెంక్షన్స్ ప్రతి వ్యవహారంలోను ఆర్థికంగా కావలసినంత వరకు ఫలితాలు పొందుదురు అనుకోకుండా ప్రేమ, వివాహాదిశుభకార్యలు జరుగును. కుటుంబపరంగా కొంత మానసిక టెంక్షన్స్ ఉండును. అంతర్గిత: తల్లి తండ్రులకు అనారోగ్యం మొత్తం మీద అందరి సహకారంతో సర్వ కార్యాలు శుభము కలుగును.




**మిధునరాశి:** 21 నుండి 26 శత్రు,ఋణరోగ భయం లేకుండుట సదా ఎల్లవేళల ప్రతికార్యములందు జయం లాభం ప్రతి విషయంలో ముందుగానే ఉహాశక్తి ఆలోచలనలు వివాహాది శుభకార్యములు ఫలించుట తల్లి తండ్రుల అరోగ్యం చికాకులు, ఆర్థిక పరంగా చికాకులు మొత్తం మీద బందుమిత్ర సపరివారంవల్ల అనుకూలతలు శుభకార్యాలు వల్ల లాభములు.



**కర్కటకరాశి:** 27 నుండి 32 స్త్రీలు అన్నిరంగములందు అబివృద్ధి పురుషులు కూడా ఉచ్చస్థితిలో ఉండుట అనేక మానసిక టెంక్షన్స్ ఉన్నప్పటికి జయం వరించును. దైవానుగ్రహం వల్ల క్రియలు వల్ల శుభం తల్లి, స్త్రీలు వల్ల ఉద్యోగం, వ్యాపారరంగములందు లాభం గృహ సంబంధమైన విషయాలు లభించును. అంతర్గిత: సంతాన విషయాలలో చికాకులు కావలసినంత వరకు ధన ప్రాప్తి లభించును.



**సింహరాశి:** 32 నుండి 39 తాను ఉచ్చస్థితి అందరిని ఉచ్చస్థితిగా ఉంచుట ప్రతి కార్యమువల్ల బందు మిత్రుల వల్ల సదా లాభము గృహ విషయంలో అంతర్గిత: శత్రుత్వం లేదా చికాకులు ఉండును. భార్య యోగా అదృష్టం వల్ల సర్వకార్యములు జయించును సంతాన విషయంలో అంతర్గిత: ప్రేమ వివాహం, శుభకార్యములు ఉండును.మొత్తం మీద అంతా సంతోషంగా ఉండును.



**కన్యరాశి:** 40 నుండి 45 వయస్సు వారికి అనాలోచితం, అన్ని రంగాలలో వృత్తులయందు జీవనపోరాటం ప్రతి ఒక్కరు మాయపవేషాలు అందరు నాయకత్వ లక్షణాలు ప్రదర్శించుటవల్ల అనేక చేదు అనుభవాలు చోటు చేసుకుంటాయి. కుటుంబ సభ్యులు మధ్య అవాగాహనలోపం చిత్ర విచిత్ర భావాలు, ప్రదర్శించుట స్త్రీలు ముందడుగు పురుషులు మధ్యస్తం అత్మశక్తితో పోరాటం.



**తులారాశి:** 46 నుండి 52 వివాహాది శుభకార్యములు అనుకోకుండా అనేక సంఘటనలు స్త్రీలకు మహారాణి యోగం చలామణి న్యాయకత్వ లక్షణాలు పురుషులకు మిశ్రమం ఫలితాలు సంతానం వల్ల కొంత చికాకులు వారి అభివృద్ధికి కొద్దిపాటి కష్టం ఉంటుంది. ప్రతి విషయం శుభకరం కొంత బందు, మిత్ర, సోదర,రీ, భూమి విషయాలలో చికాకులు ఉంటాయి.



**వృశ్చికరాశి:** 53 నుండి 58 వయస్సు వారికి కుటుంబ,గృహ, వాహన, సర్వ సుఖాలయందు చికాకులు అవమానాలు, అపనిందలు సంసార సుఖ సౌఖ్యాలు తక్కువ వృత్తి పరంగా అధికారులతో చికాకులు మొండితనం ముర్జత్రం పట్టుదలతో దేహ అరోగ్యం అత్మకశక్తి క్షీణించుతుంది. తల్లి, తండ్రులు, అన్నదమ్ములు బంధు, మిత్ర,సోదర,రీ, మణులతో చికాకులు వారి అరోగ్యంలో కుడా తేడాలు అధిక ఖర్చులు ఉంటాయి. అరోగ్య విషయాలలో జాగ్రత్తలు అవసరం.



**ధనస్సురాశి:** 59 నుండి65 వయస్సువారికి వివాహాది శుభకార్యముల వల్ల స్త్రీల వల్ల అందరి వల్ల లాభాలు పొందులారు. దైర్యం సన్నగిల్లినప్పటికి ఆత్మశక్తితో పోరాడి ప్రతి కార్యం లాభం పొందుతారు. అప్పుడపుడు కొన్ని చికాకులు తప్పవు. స్త్రీలకు వశ్యులు వారివల్ల లాభం స్త్రీ సంతానం వల్ల కొన్ని చికాకులు ఉంటాయి. కొన్ని వ్యవహ్యారికాలు వృత్తి యందు చికాకులు ఉంటాయి.



**మకరరాశి :** 66 నుండి 72 జీవితం కుటుంబ కోసం అందరికోసం అన్నిట్ల ఉండును స్త్రీల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తారు. పురుషులకు తాతలు చేయు తనిస్తారు తోడబుట్టినవారు అందరు సహకారంతో కుటుంబ వ్యవస్థను కాపాడుకుంటారు. అవసరం వస్తే నోటితో చలామణి చేస్తారు. జీవనపోరాటంలో శారీరక మానసిక అలసట బలహీనం ఉదర సంబంధం వ్యాధులు.



**కుంభరాశి:** 72 నుండి 78 అనేక మానసిక టెంక్షన్స్ వృత్తిపరంగా ఎంత కష్ట పట్ట గుర్తింపు లేకుండుట అధకారులు అసంతృప్తికి గురి అగుట సన్యాసంలో వైరాగ్యం సంతానం అభివృద్ధి కోసం అధిక శ్రమ తల్లి తండ్రి అరోగ్యం విషయాలలో అందోళన దైర్యంతో భార్య,భర్తలు ఒక్కరిఒక్కరు అండదండలతో కుటుంబ అభివృద్ధి చేసుకొందుదురు స్త్రీలదే ప్రధాన పాత్ర.



**మీనరాశి :** 78 నుండి 80 వయస్సువారికి అన్నివిధాలుగా బాగుటుంది. మీ గురించి కంటే సోదర,రీ,మణులు బందు మిత్ర సపరివారం అందరి గురించి అలోచనలు చేస్తారు.వారి ప్రవర్తన విదానంతో చికాకులు పడతారు. పురుషులు ప్రేమ వివాహ బాంధవ్యాలు చేస్తారు. తల్లి, తండ్రులకు చికాకులు అవగాహనలు అపనిందనలు స్త్రీలకు అన్ని విధానాలుగా లాభం మహారిణియోగం.

# అమరావతిలో కింగ్ కాలేజీ హాస్పటల్

- చంద్రబాబు ప్రకటన
- జూన్ మొదటి వారంలో శంకుస్థాపన

**రాజధాని ప్రతినిధి :** నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో బ్రిటన్‌కు చెందిన కింగ్ కాలేజ్ హాస్పిటల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలియజేశారు. వెయ్యి పడకల ప్రపంచ స్థాయి వైద్యశాలకు అమరావతిలో జూన్ మొదటి వారంలో శంకుస్థాపన జరుగుతుందని ఆమన తెలిపారు. దేశంలో కింగ్‌కాలేజి హాస్పిటల్ 11 బ్రాంచ్‌లను ఏర్పాటు చేయనున్నదిని,అందులో ఒకటి అమరావతిలో ఏర్పాటు అవుతుందని తెలిపారు. ఆస్పత్రులకు అవసరమైన పరికరాలను కూడా కింగ్ కాలేజీ హస్పిటల్ వారు భారతదేశంలో ఉత్పత్తి చేస్తారని ముఖ్యమంత్రి తెలిపారు. ఆప్పత్రి ఏర్పాటు చేయడమేకాక,హెల్త్ టూరిజంకూడా అభివృద్ధి పరుస్తారని ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రపంచంలో బ్రిటన్‌లోని కింగ్ కాలేజి హాస్పిటల్ అతిపెద్ద బోధన ఆస్పత్రి అని ఇందులో బోధకులుగా, కాలేయ వ్యాధులు, కాలేయ మార్పిడి, న్యూరోసైన్స్, క్యాన్సర్ వైద్య నిపుణులు ఉన్నారని వారి సేవలు మనకు ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. అమరావతి ప్రాంతంలో 6387.67 ఎకరాల్లో హెల్త్ సిటీ ఏర్పాటు చేయాలని ప్రణాళిక రూపొందించినట్టు సీఎం తెలిపారు. రాజధానిలో మెడికల్ అకాడమీ,పరిశోధన కేంద్రలు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎయిమ్స్, ఇండో -యూకే ఇన్‌స్టిట్యూల్ ఆఫ్ హెల్త్ సంస్థలు రాజధానిలో ఆస్పత్రిలో ఏర్పాటు చేయడానికి ఆప్తకి చూపించాయని ఆయన అన్నారు.

# ఆరోగ్యం ఎవరి చేతుల్లో ఉంది?



డా॥ మంతెన సత్యనారాయణ రాజు

**రాజధాని ప్రతినిధి:** ఆరోగ్యం పాడయ్యాకా రోగాలు వస్తాయా? లేదా రోగాలు వచ్చాక మన ఆర్యోగం పాడవుతుందా? ఆలోచించండి. అందరూ చెప్పే సమాధానం ఏమిటంటే, నాకు అన్యారోగ్యం వచ్చాకే ఆరోగ్యం పోయింది అని. కానీ ఇదితప్పు. ఆ రోగం రోగం రాక ముందు నేను బాగానే ఉన్నాను. ఆ రోగం వచ్చిన దగ్గర్నుండీ నా బతుకు ఇలా అయ్యింది. అప్పట్నుండీ నా ఆరోగ్యం పూర్తిగాపోయింది. అని అంటూ ఉంటారు. వాస్తవంగా, మనలో ఆరోగ్యం అనేవెలుగున్నంత కాలం రోగం ప్రవేశించదు. ఆరోగ్యం మనలో తగ్గుతున్నప్పుడు రోగం ప్రవేశిస్తూ ఉంటూంది. రోగం మనలో బీజం వేసుకున్నప్పుడు, ఆ బీజం మెల్లగా మొక్కగా ఎదుగుతున్నప్పుడు కూడా మనం ఆరోగ్యంగా ఉన్నమే అనుకుంటాము. మనకు అప్పటికి ఏ లక్షణాలు రావు. ఆ రోగ లక్షణాలు క్రమంగా పెరగుతున్నప్పుడు మెల్లగా మనకు సమస్యలు కొద్ది కొద్దిగా తెలుస్తూ ఉంటాయి. అప్పుడు పరీక్షలు చేయిస్తే ఒక్కోసారి రోగంగా అది దొరకవచ్చు లేదా ఇంకా ముదరక పరీక్షలో ఏమీలేదని రావచ్చు. ఏమీ లేదని రిపోర్టు వస్తే ప్పుడు కూడా మనం ఆరోగ్యంగా ఉన్నామనే అనుకుంటూ ఉంటాము. కొన్ని రోజులకు ఆ రోగం ముదిరి, పూర్తిగా దాని లక్షణాలన్నీ బయటకు కనిపించిమనల్ని సొంతం మూలపడేస్తుంది. అప్పుడు పరీక్షలలో ఫలానా రోగం అని తేలుతుంది. మనం హాస్పిటల్‌లో ఉన్నప్పుడు మాత్రం నాకు అనారోగ్యంగా ఉన్నదని అంటాము. ఇప్పుడు చెప్పండి, అనారోగ్యం వచ్చి ఆరోగ్యం పోయిందా? లేదా ఆరోగ్యం పోయి అనారోగ్యం వచ్చిందా? గింజలలో పురుగుపట్టాక రోగనిరోధకశక్తి ముందు నశించి, అందులో పురుగు చేరడం జరిగిందా? గింజలలో ఏదైతే రోగనిరోధకశక్తి (వెలుగు) ఇంతకాలం ఆరోగ్యం చెడిపోకుండా ఉండడానికి కారణమై నిలిచి ఉందో, ఆ శక్తి క్షీణించిన దగ్గర్నుండీ పురుగుపట్టి అందులో చేరే అవకాశం కలిగింది.

అలాగే మనలో కూడా ఆరోగ్యమనేది పోయినప్పుడే ఏ రోగమైనా మనలో ప్రవేశించిది! మనలో ఆరోగ్యం నశించడానికి కారణాలు ఏమిటి? మనకు ఆరోగ్యం చెడిపోవడానికి పరిశరాలు, నీరు, గాలి, అపరిశుభ్రత మొదలగునవి కారణాలా? ఎక్కువమంది ఇవి ఎక్కువ కారణాలని చెబుతారు. కానీ ఇవి 10 శాతం కారణమైతే, 90 శాతం మనలో రోగనిరోధకశక్తి (ఆరోగ్యశక్తి) నశించడమే కారణం. మన శరీరం బలంగా ఉన్నప్పుడు, ఆ చెడును లోపలకు రాకుండా కాపాడుకోగలదు. ఒకవేళ వాటినుండీ ఏమైనా క్రిములు మనలో ప్రవేశించి, బ్రతికి పోషించబడుతున్నాయంటే, మనలో శక్తి నశించడమూ కారణం. మన చేతిలో ఉండే బారెడు శరీరాన్ని మనం లోపల పరిశుభ్రంగా ఉంచుకోలేక, అందులో ఆరోగ్యాన్ని, రోగనిరోధక శక్తిని పెంచుకోలేక, మొత్తం తనచుట్టూ ఉన్న ప్రపంచమే మారాలని మనిషి కోరుకుంటు ఉంటాడు. అది ఎప్పటికీ సాధ్యంకాదు.

మన చేతిలో ఉన్నది మనకి సాధ్యం కానప్పుడు, మన చేతిలో లేనిది ఏలా సాధ్యపడుతుంది. అలా అనుకుంటే పరిశరాల పరిశుభ్రత బాగా పాటించే అమెరికా వారికి మనకంటే ఎక్కువ ఆరోగ్యం ఏమన్నా వచ్చిందా? మనకంటే ఆ దేశంలో రోగాలు ఎక్కువ ఉన్నాయి. రోజురోజుకీబాహ్యామైన శుభ్రత అందరిలోనూ పెరుగుతున్నా ఆరోగ్యం దిగజారిపోతున్నది అంటే అసలు కారణాలు అవికాదు. మరి తల్లిదండ్రుల వారసత్వంగా మనకు ఆరోగ్యం చెడిపోయిందా? అలా అనుకోవడానికీ లేదు. మన కంటే ఎక్కువ ఆరోగ్యంతో, ఎక్కువశక్తితో తక్కువ సమస్యలతో వారున్నారు. ఆరోగ్యం చెడిపోవడానికి డాక్టర్లు, హాస్పిటల్స్ కారణమంటారా? అది కానే కాదు. ఎందుకంటే మనం ఆరోగ్యం చెడగొట్టుకునే గదా డాక్టర్ల దగ్గరకు వెళ్ళేది. అనారోగ్యం తగ్గడం, తగ్గకపోవడం అనేది మన శరీరస్థితిని బట్టి ఎక్కువ ఆధారపడి ఉంటుంది. ఇంకా కారణాలు చూస్తే, మానసికమైన ఒత్తిడువల్ల ఆరోగ్యం పోతున్నాదా, అంటే అది కొంత కారణమేగానీ పూర్తిగా అదీ కాదు. మరి అసలు కారణం ఎక్కడా ఉండకుండా ఎలా ఉంటుంది. మన ఆరోగ్యాన్ని పాడుచేసే అసలు దొంగ ఎవరు?

ఇంట్లో దొంగను ఈశ్వరుడు కూడా పట్టుకోలేడన్నట్లు గానే, మనకు రోగాలు రావడానికి, హాస్పిటల్స్ పాలు కావడానికి, బాధలననుభవించడానికీ కారకులం మనమే. ప్రతి రోజు మన ఆరోగ్యాన్ని మనం కొంచెం కొంచెం పాడుచేసుకుంటూ చివరకు ఈ స్థితికి వచ్చాము. అందుకే, వాడి ఆరోగ్యాన్ని వాడు చేజేతులారా పాడుచేసుకున్నాడండీ, ఆ కర్మ ఇప్పుడు ఎలా అనుభవిస్తున్నాడోచూడండి, చేసింది అనుభవించక తప్పుతుందా? ఇలా మన పెదవారంటూ ఉంటారు. మన ఆరోగ్యం మన చేతుల్లో ఉందని పూర్వీకులు గ్రహించారు. కబట్టే ఆరోగ్యంగా బ్రతకగలిగారు. ఈ రోజుల్లో ప్రజలకు, ముఖ్యంగా చదువుకున్నవారికి, డబ్బులున్నవారికి మాత్రం మన ఆరోగ్యం ఇంత బాగా చెడిపోయింది. లేచిన దగ్గర్నుండీ పడుకునే వరకూ కొంత టైమన్నా ఆరోగ్యం గురించి శ్రద్ధ తీసుకుంటున్నారు. అన్నింటికీ టైము పెట్టి మరీ శ్రద్ధగా చేసుకుంటారు. చదువుకోవడం, సంపాదించుకోవడం, హాయిగా తినడం, హాయిగా తిరగడం, జీవితాన్ని జల్సాగా గడిపివేయడం అందరికీ చేతనౌతున్నది కానీ ఆరోగ్యంగా బ్రతకడానికే టైంలేదు. ఆరోగ్యంగా బ్రతకలనే కోరికాలేదు. ఇక ఆరోగ్యం ఎలా వస్తుంది? మన ఆరోగ్యం గురించి ఏ రోజైనా మంచిగా నమిలితినడానికి టైము పెట్టుకుని, మలమూత్రాదులను పోసుకోవడానికి టైం పెట్టుకుని, వ్యాయామం, ధ్యానం చెయ్యడానికి టైం ఉంచుకుని, పెందలకడనే తినడానికి టైం పెట్టుకొని, పెందలకడనేపడుకోవడానికి టైం పెట్టుకుని, శరీరముపై శ్రద్ధ పెట్టి మనం ఆరోగ్యం కొరకు ప్రయత్నించినది ఏమైనా ఉందా? మనం ఇన్ని విధాలుగా అశ్రద్ధ చేస్తూ ఉంటే తల్లిదండ్రుల నుండి మనకు లభించిన ఆరోట్యము అలానే జీవితాంతం ఎలా ఉంటుంది? మనం ఏ విధముగా శరీరానికి సహకరిస్తున్నామని, శరీరం మనకి ఆరోగ్యాన్నిచ్చి సహకరిస్తుంది. ఇచ్చిపుచ్చుకోవడం మర్యాద. మన విషయంలో ఆరోగ్యం పోవడానికి కారణం, మనం శరీరానికి ఇవ్వడమనేది లేకుండా ఏకంగా అంతా తీసుకోవడమే అవుతున్నది. అందుకే ఆరోగ్యం పూర్తిగా రోజురోజుకీ నశించిపోతున్నది. భూగర్భజలాలను తోడినట్లుగా ఆరోగ్యాన్ని తోడేస్తున్నాము. మనం ఎన్నో రకాలుగా తప్పులు చేస్తున్నందులకు రోగాలు, బాధలు వస్తున్నాయి కాబట్టి మళ్ళీ మనమే మేల్కవాలి. తప్పు మనమే కాబట్టి తప్పు మానాల్సింది కూడా మనమే. దురద ఒకచోట పుదుతుంటే, గోకుడు వేరే చోట అయితే సమస్య పరిష్కారానికి రాదు. మన చేతుల్లో ఉన్న ఆరోగ్యాన్ని మనమే తిరిగి బాగుచేసుకోవడానికి ప్రయత్నించడం ఒక్కటే సరైన మార్గం. అందుచేతనే "మీ ఆరోగ్యం మీ చేతుల్లో" అనే మాటను ఈ దశపుస్తకమావడం ఆరోగ్యవంతుని లక్షణం. ప్రయత్నించండి...

# కృష్ణాజిల్లా కేంద్రంలో అభివృద్ధి శూన్యం

- పేపర్లపైనే పోర్టు నిర్మాణం
- శంఖుస్థాపనకు నోచుకోని యూనివర్శిటి
- అడుగు ముందుకు పడని పోర్టురోడ్డు విస్తరణ
- ఊసే లేని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ

**ఎం.ఎస్.రాజ్, మచిలీపట్నం :** ప్రతినిధి కృష్ణాజిల్లా కేంద్రం, చారిత్రాత్మక మచిలీపట్నంలో అభివృద్ధి జాడే కనిపించడం లేదు.రాష్ట్ర విభజన అనంతరం జిల్లా పరిధిలోని విజయవాడ నుండే ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని పాలిస్తున్నా బందరులో మాత్రం అభివృద్ధి దిశగా అడుగులు పడటం లేదు. గత ప్రభుత్వ హయాంలో శంఖుస్థాపన జరిగిన పనులు సైతం ముందుకు సాగకపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దగ్గరపడుతున్నా అతీగతీ లేకపోవడం దారుణం.

ఇక్కడ నుండి ఎమ్మెల్యేగా ఎన్నికైన కొల్లు రవీంద్ర రాష్ట్రమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నా, పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన కొనకళ్ల నారాయణరావు ప్యానల్ స్పీకర్‌గా ఉన్నా పరిస్థితుల్లో మార్పు రాకపోవడం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.


బందరుపోర్టు శంఖుస్థాపన శిలాఫలకం

**పేపర్ల పైనే పోర్టు నిర్మాణం...**

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బందరులో పోర్టు నిర్మాణం చేపడతామంటూ ఎన్నికల ప్రచారంలో భాగంగా సాక్షాత్తు టిడిపి అధినేత చంద్రబాబు చారిత్రాత్మక కోనేరుసెంటర్ సాక్షిగా ఇచ్చిన హామీ ఏమైందో ఆ పార్టీ నేతలకే తెలియాలి. బందరు ప్రజల చిరకాల వాంఛ అయిన పోర్టు నిర్మాణానికి ఐదువేల ఎకరాలు కావాలని ప్రకటనలు ఇచ్చిన నేతలు ఇప్పుడు పారిశ్రామికవాడ, టౌన్‌షిప్‌ల కోసం అంటూ లక్ష ఎకరాలు సేకరించేందుకు భూసేకరణ నోటిఫికేషన్ ఇవ్వడంతో పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. భూసేకరణ నోటిఫికేషన్‌పై గ్రామాల్లో రైతాంగం భగ్గుమంటుంటే దానిని వెనక్కి తీసుకోకుండానే మచిలీపట్నం ప్రాంత అభివృద్ధి మండలి (మడ)ని ఏర్పాటు చేసిన ప్రభుత్వం భూసేకరణ స్థానంలో భూసమీకరణ వైపు అడుగులు వేస్తుండటంతో ఏం జరుగుతుందో చూడాల్సి ఉంది. ఇప్పటి వరకైతే బందరు పోర్టు నిర్మాణం పూర్తిగా పేపర్ల పైనే ఉందని చెప్పకతప్పదు. సాధ్యమైనంత త్వరగా పోర్టు పనులు ప్రారంభించకపోతే అధికారపార్టీ నేతల పుట్టి మునగడం ఖాయం.

**శంఖుస్థాపన సాకుతో నిలచిన యూనివర్శిటి భవనాలు....**

అన్ని ఉన్నా అల్లుడు నోట్లో శని అన్న చందంగా ఉంది బందరులోని కృష్ణా యూనివర్శిటి పరిస్థితి. యూనివర్శిటి నిర్మాణానికి సరిపడా స్థలాన్ని ఎప్పుడో కేటాయించారు. నిధులకు కొరత లేదని అధికారులు చెబుతున్నారు. మరి భవనాల నిర్మాణం ఎందుకు జరగడం లేదు. ప్లాన్ సిద్దమైనా, నిర్మాణ ప్రదేశంలో మట్టి పరీక్షలు పూర్తి చేసినా ఎందుకు ఆలస్యం జరుగుతోంది.

ముఖ్యమంత్రిని తీసుకువచ్చి యూనివర్శిటి నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేయించాలని అధికారులు, ప్రజాప్రతినిధులు ఏడాదిగా చేస్తున్న ప్రయత్నాలు ఫలించకపోవడం అసలు నిజం. ఒక పక్క పోర్టు సమస్య ఉండగా యూనివర్శిటి కోసం సీఎం బందరు ఎలా వస్తారని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. టెండర్ల ప్రక్రియ పూర్తయి నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభించకపోవడం శోచనీయం. రాష్ట్ర మానవ వనరుల శాఖామంత్రి బందరు వచ్చినపుడు ఆయనతో కార్యక్రమాన్ని పూర్తి చేయిస్తే ఈ పాటికే యూనివర్శిటి భవనాల పునాదులు పైకి లేచేవనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

**ఊసేలేని అండర్ గ్రౌండ్ డ్రేనేజీ ....**

బందరు పట్టణాన్ని దశాబ్దాలుగా పట్టిపీడిస్తున్న సమస్య డ్రైనేజీ సమస్య. ఈ సమస్యకు పరిష్కారాన్ని కనుగొనేందుకు ఆనాటి ఎమ్మెల్యే పేర్ని నాని గట్టిగానే కృషి చేశారని చెప్పొచ్చు. ఆనాటి సీఎంను ఒప్పించి వందకోట్లతో ఈ ప్రాజక్టుకు గ్రీన్‌సిగ్నల్ తెచ్చుకుని పనులు చేపట్టినా నిధులు విడుదలలో జాప్యంతో రెడ్‌సిగ్నల్ పడింది. దీంతో పట్టణ ప్రజల కష్టాలు మరింత పెరిగాయని చెప్పొచ్చు. ఓపెన్‌డ్రైనేజీ నిర్మాణ పనులు ఎక్కడిక్కడ నిలచిపోవడంతో వర్షాకాలంలో ప్రజల బాధలు అన్నీఇన్నీ కావు. ముఖ్యంగా బైపాస్‌రోడ్డులోని డ్రైవర్సుకాలనీ, పెయింటర్స్‌కాలనీ, పంబలగూడెం, గోపాల్‌నగర్, నోబుల్ కాలనీ వెనుక ఉన్న ఆదర్శనగర్,జనశక్తినగర్ ప్రాంతాల ప్రజలు వర్షం పేరు చెబితే ఇప్పటినుండే వణికిపోతారు. అంతటి ప్రధాన సమస్య అయిన ఓపెన్‌డ్రైనేజీ నిర్మాణపనులు పున:ప్రారంభించి యుద్దప్రాతిపధికన పూర్తి చేయాల్సిన పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు.

ఇలా చెప్పుకుంటూపోతే బందరులో అనేక అభివృద్ధి పనులు ఇలా అర్ధంతరంగా అటకెక్కాయి. సగంలో ఆగిపోయిన పనులు పూర్తి చేయడానికి ప్రయత్నం చేయకుండా స్టేడియం నిర్మిస్తాం, బీచ్‌ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం అంటూ ప్రజాప్రతినిధులు చేస్తున్న కొత్త ప్రకటనలను ప్రజలు అంతగా విశ్వసించడం లేదు. ఓట్లేసి గెలిపించి అందలం ఎక్కించిన ప్రజల ఆగ్రహాన్ని చవిచూడకముందే పెండింగ్ పనులు పూర్తి చేయడానికి దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

## పోర్టు రోడ్డు విస్తరణ పనులు ఎక్కడవేసిన గొంగళి అక్కడే

2008 ఏప్రిల్ 23న బందరుపోర్టు రోడ్డు విస్తరణకు అనాటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి శంఖుస్థాపన చేసినా నేటికి ఆ పని పూర్తి కాకపోవడం గమనార్హం. రైల్వే స్టేషన్ వద్ద నుండి పనులు ప్రారంభించినా మెహర్‌బాబా ఆడిటోరియం వద్ద నిలచిపోవడం అందరికీ తెలిసిందే. దాదాపుగా ఐదేళ్లుగా అదే పరిస్థితి కొనసాగుతున్నా మున్సిపల్ పాలకవర్గం దృష్టి సారించకపోవడం పట్ల గిలకలదిండి, బందరుకోట, రైల్వేస్టేషన్ ప్రాంత ప్రజానీకం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు విస్తరణ, డ్రైనేజీ నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ పనులు చేయాల్సి ఉన్నా ఎక్కడా పని పూర్తి కాకపోవడం పట్ల ప్రజలు ఆసంతృప్తిగా ఉన్నారు. స్థానిక మంత్రి కొల్లు రవీంద్ర ఇదేమార్గంలో పదేపదే ప్రయాణిస్తున్నా స్పందించకపోవడం గమనార్హం. ఇదేరోడ్డులో నూతన మున్సిపల్ కార్యాలయానికి శంఖుస్థాపన జరుగుతున్న పరిస్థితుల్లో మార్పు వస్తుందని స్థానికులు భావిస్తున్నారు.

# సమాజంలో ఉపాధ్యాయుల కీలకపాత్ర

'సంకల్పం' సభలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఆర్‌ఎస్‌ఆర్ వెల్లడి

**రాజధాని, ప్రతినిధి-ఏలూరు:** ఉపాధ్యాయ వృత్తి ఎంతో అత్యున్నతమైనదని సమాజాన్ని బాగుచేయాలన్నా విద్యార్థులను ఉన్నతస్థాయికి తీసుకువచ్చి భావిభారతపౌరులుగా తీర్చిదిద్దాలన్నా ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషిస్తారని శాసనమండలి సభ్యులు రాము సూర్యారావు (ఆర్‌ఎస్‌ఆర్) చెప్పారు. స్థానిక సిఆర్ రెడ్డి కాలేజీ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం సంకల్పం ప్రతిభా పురస్కారాల ప్రధాన కార్యక్రమంలో ఎమ్మెల్సీ రాము సూర్యారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా, వైద్యం ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉన్నప్పుడే వారు సుఖసంతోషాలతో జీవించగలుగుతారన్నారు. దేశానికి ఒక సైంటిస్టును, ప్రధానమంత్రి వంటి అత్యున్నత వ్యక్తులను అందించడంలో గురువులే ప్రధాన భూమిక పోషిస్తారన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ పులిపాటి కోటేశ్వరరావు మాట్లాడుతూ తల్లిదండ్రులకు పదిమంది వరకూ పిల్లలు ఉండవచ్చునేమోగానీ ఉపాధ్యాయులకు వందలాదిమంది విద్యార్థులే పిల్లలుగా ఉంటారన్నారు. విద్యార్థులను భావిభారతపౌరులుగా తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులుకంటే ఉపాధ్యాయులే ప్రముఖ పాత్ర పోషిస్తారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే అత్యుత్తమ ఉపాధ్యాయులున్నారని ఎంతో పోటీతత్వంతో ఉపాధ్యాయవృత్తికి వస్తారని ఉపాధ్యాయుల్లో ఎంతో వృత్తినైపుణ్యాలు దాగి ఉంటాయన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో విద్యాబోధన చేయాలని విద్యార్థులు అభివృద్ధి చెంది ఒక ఉన్నతస్థాయికి చేరినప్పుడు ప్రప్రథమంగా సంతోషించే వ్యక్తి ఉపాధ్యాయుడే అన్నారు. తన దగ్గర చదువుకున్న విద్యార్థి ఉన్నతస్థాయికి చేరి అవార్డులు, గొప్ప పేరు ప్రఖ్యాతులు పొందినప్పుడు తన శిష్యులనుచూసి ఉపాధ్యాయుడు ఎంతో ఉప్పొంగి పోతారన్నారు. ఉపాధ్యాయులు సర్వీసులో జాయిన్ అయిన దగ్గర నుండి రిటైర్ అయ్యేంతవరకూ ఎన్నో కష్టనష్టాలకోర్చి విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతారన్నారు. ఉపాధ్యాయులు పర్సంటేజీలు మీద దృష్టి సారించకుండా అత్యున్నతమైన విలువలుగల పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. సర్వశిక్షాభియాన్ ప్రాజెక్టు ఆఫీసర్ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధి కోసం పాటుపడిన ఉపాధ్యాయులను సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు పనిచేస్తూ కొవ్వొత్తుల్లా కరిగిపోతూ సమాజానికి వెలుగునిచ్చే ఉపాధ్యాయులను గౌరవించడం తమ విధి అన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి వి మధుసూదనరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ ఆయుష్షును తగ్గించుకుంటూ విద్యార్థుల భవిష్యత్తుకు మంచి పునాదులు వేస్తారని అన్నారు. ఉపాధ్యాయులు ఉద్యోగిగా కాక ఒక యజమానిగా పనిచేసి పౌరులను తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇవో రామారావు, ఎఎస్‌పిడి భగవాన్, ఎంఇవోలు, విద్యాశాఖాధికారులు, సెట్‌వెల్ సిఇవో సుబ్బారావు, బిసి వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


'సంకల్పం'లో చిన్నారులతో జాయింట్ కలెక్టర్ పులిపాటి కోటేశ్వరరావు


సంకల్పం అవార్డులు అందజేస్తున్న జాయింట్ కలెక్టర్ కోటేశ్వరరావు

# నాలుక జారిన మంత్రి ప్రత్తిపాటి



**రాజధాని ప్రతినిధి-మంగళగిరి:** ప్రతిపక్ష వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేలు తెలుగుదేశం పార్టీలోకి ఎందుకు వస్తున్నారో మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు వివరించారు. తెలంగాణలో ఆ రాష్ట్ర సీఎం కేసీఆర్ ప్రలోభాల కారణంగా తమ పార్టీ ఎమ్మెల్యేలు టీఆర్ఎస్‌లోకి వెళుతున్నారని, ఇక్కడా కూడా అంతేనని ఆయన వెల్లడించారు. తర్వాత నాలుక్కరుచుకుని ఇక్కడ రాష్ట్రాభివృద్ధికి తమ ముఖ్యమంత్రి 66 ఏళ్ల వయసులో పడుతున్న కష్టాన్ని చూసి.. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేలు తమ పార్టీలోకి వస్తున్నారంటూ మాట మార్చారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో సోమవారం ఓ క్లినిక్ ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి.. ఆ సందరరేలో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణలో టీడీపీ ఎమ్మెల్యేలు పార్టీ మారడంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు.. ఆయనపై విధంగా స్పందించారు. ప్రలోభాల కారణంగానే ఎక్కడైనా ఎమ్మెల్యేలు పార్టీలు మారతారని చెప్పారు. రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేలు పార్టీ మారడంపై గవర్నర్‌తో పాటు ప్రధాని, రాష్ట్రపతికి ఫిర్యాదు చేసినా ఉపయోగం ఉండదన్నారు.

## రాజధాని ఉద్యోగులకు ఐదు రోజులే పనిదినాలు


**రాజధాని ప్రతినిధి -అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పరిశ్రమలు లేవు, ఆదాయము లేదని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. సోమవారం తెల్లవారుజామున ఏపీ సచిఇవాటయ భవన ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం విడిపోవాలని మనం కోరుకోలేదని... విభజన చేయాలంటే ఏపీకి న్యాయం చేయాలని చెప్పానన్నారు. రాసధాని అమరావతిలో పనిచేసే ఉద్యోగులకు వారంలో ఐదు రోజులే పనిదినాలు ఉంటాయని చెప్పారు. ఉద్యోగులకు 3 శాతం హెచ్ ఆర్ ఏ ప్రకటించారు. ఉద్యోగులకు రాజధాని ప్రాంతంలో 5 వేల గృహాల సముదాయం నిర్మిస్తామని చెప్పారు. డ్వాక్రా మహిళలకు రూ.2,400 కోట్లు మంజూరు చేస్తూ ఫైలుపై సంతకం చేశారు.రుణ ఉపశమనంలో బ్యాలెన్స్ రూ.178 కోట్ల విడుదల ఫైలుపై సంతకం చేశారు.'అమరావతి భూములిచ్చిన రైతులకు పాదాభివందనం చేస్తున్నా, రైతులు, రాజధాని ప్రాంత పేదలు బాగుండాలి. తాత్కాలిక సచివాలయ నిర్మాణ పనులు జూన్ 15 నాటికి పూర్తవుతాయి. నాపై నమ్మకముంచి 33,500 ఎకరాల భూమి ఇచ్చారు.ప్రపంచంలో 10 ఉత్తమమైన రాజధానుల్లో మన రాజధానుంటుంది. సీఎం అయిన వెంటనే సింగపూర్ వెళ్లి రాజధాని మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని కోరాను.6 నెలల్లో సింగపూర్ మాస్తర్ స్తాన్ ఇచ్చింది. జూన్‌లో మంచి రోజులు లేనందున ఇవాళే సచివాలయాన్ని ప్రారంభించాం. రెండో విడత రైతు రుణమాఫీపై సంతకం చేస్తున్నట్లు' చంద్రబాబు చెప్పారు.



# 'అమరావతి' మెట్ట భూములిచ్చిన రైతులకు

# 50 చదరపు గజాలు అదనం

ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి



**రాజధాని ప్రతినిధి -గుంటూరు :** రాష్ట్రంలోని 5 కోట్ల ప్రజలకు సమర్ధవంతమైన, నీతివంతమైన పాలనను అందించడమే లక్ష్యమని ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గం తుళ్ళూరు మండలం వెలగపూడి గ్రామంలో నిర్మిస్తున్న ప్రభుత్వ భవన సముదాయాన్ని 25న ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ, నూతన రాజధాని 'అమరావతి' నిర్మాణంకోసం మెట్ట భూములిచ్చిన రైతులకు అదనంగా మరో 50 చదరపు గజాలు ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. మెట్ట, జరీబు భూముల రైతులను ప్రభుత్వం తప్పక ఆదుకుంటుందన్నారు. రైతు సంక్షేమ కోసం ప్రభుత్వం ప్రకటించిన రైతు ఋణ మాఫీలో గత సంవత్సరం రూ.7,430 కోట్లు తొలి విడతగా చెల్లిచడం జరిగిందన్నారు. ఈ మొత్తంలో మిగిలిన రూ.195 కోట్లతో పాటు ఉద్యాన రైతులకు రూ.370 కోట్లు, వెరశి రూ.565 కోట్లు మొత్తాన్ని ఈ నెలలో చెల్లిస్తామని ఆయన వెల్లడించారు. వచ్చే నెల రైతు ఋణ మాఫీ కింద రెండో విడతగా రూ.3,200 కోట్లు చెల్లించనున్నామని చెప్పారు. అదే విధంగా వచ్చే జూన్ మాసంలో స్వయం సహాయక సంఘాలకు పెట్టుబడి నిధి కింద రూ. 2,400 కోట్లు చెల్లించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్ర రాష్ట్రంగా నిలిపేందుకు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న తెలిపారు.ప్రధానంగా ఇతర కార్యక్రమాలతో పాటు నూతన రాజధాని నిర్మాణమే ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. విభజన చట్టంలో వెల్లడించిన హామీలన్నీ తీర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు చెప్పారు. ఎక్కువ జనాభా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆదాయం 49.35 శాతం ఉండగా, తక్కువ జనాభా ఉన్న తెలంగాణాలో 58.65 శాతం ఆదాయం ఉందన్నారు. అయితే రెండు సంవత్సరాలలో ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు చేపట్టిన సంస్కరణలు 11 శాతం వృద్ధిని సాధించుకోగలిగామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్నీ ప్రాంతాలను సమగ్రాభివృద్ధి చేయడం ద్వారా ప్రపంచ దేశాలలో ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తున్నామన్నారు. నూతన రాజధాని కోసం స్వచ్ఛందంగా భూములిచ్చిన ఘనత రైతులకే దక్కుతుందని చెప్పారు.సింగపూర్ ప్రభుత్వం సమగ్ర ప్రాజెక్టు నివేదిక ఇచ్చిన వెంటనే 'అమరావతి' నిర్మాణానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. రాజధాని ఏర్పాటైతే రైతులు, ప్రజల జీవన ప్రమాణాలు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. గోదావరి, కృష్ణా నదుల అనుసందానం చేశామని, పోలవరం ప్రాజెక్టును 2018 నాటికి పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నామన్నారు. అమరావతి రాజధాని పూర్తి, పోలవరం, నదుల అనుసంధానం ఈ మూడు ప్రభుత్వం ముందున్న ప్రధాన లక్ష్యాలని అన్నారు. వీటి కారణంగా కరవు రాదని, ప్రజల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయని చెప్పారు. ఈ సంవత్సరం జూలై, ఆగష్టు నాటికి రాష్ట్రంలోని ప్రతి ఇంటికి కేవలం నెలకు రూ.149/-లకే 50 ఎంబిపిఎస్‌తో కూడిన నెట్ కనెక్షన్ అందించనున్నామని, దీని వలన రైతులు, విద్యార్థులు తమ ఇంటిలోని టి.వి.లలో ప్రపంచంలోని విజ్ఞానాన్ని తెలుసుకోగలరని చెప్పారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా అగ్ర రాష్ట్రంగా చేసేందుకు నూతన సాంకేతిక పిరజ్ఞానాన్ని వినియోగిస్తున్నామన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వాడకం ద్వారా అవినీతిని నిర్మూలించగలమని, దళారీల వ్యవస్థ ఉండదన్నారు. రాయలసీమ ఉద్యాన హబ్‌గా చేసి రతనాల సీమగా నిలపనున్నామన్నారు. ఉద్యోగుల గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, నూతన రాజధానిలో తొలివిడతగా నిర్మిస్తున్న సచివాలయానికి హైదరాబాద్ నుండి వచ్చే రాష్ట్ర ఉద్యోగులకు వారానికి 5 రోజులు పనిదినాలు, ఇంటి అద్దె భత్యం 30 శాతం, ప్రకటించారు. నూతన రాజధానికి తరలివచ్చే ఉద్యోగులు, వారి కుటుంబాలకు ఎటువంటి ఇబ్బందుకు కలుగకుండా అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. జిల్లా కలెక్టర్ కాంతిలాల్ దండె కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ శాసనమండలి అధ్యక్షులు చక్రపాణి మాట్లాడుతూ, నూతన రాష్ట్ర అభివృద్ధికి అందరూ కలిసి ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ, సభాపతి డా.కోడెల శివప్రసాద్ రావు మాట్లాడుతూ, విభజన జరిగిన తరువాత ఏర్పడిన నూతన రాష్ట్రంలో తొలి విడతగా ప్రభుత్వ భవనం నిర్మితం కావడం హర్షణీయమని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ, రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతుకు వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. నూతన రాజధానిలో అతి తక్కువ సమయంలోనే ప్రభుత్వం భవనాన్ని ప్రారంభించుకున్న సందర్భంలో రెండో విడత రైతు ఋణ మాఫీ కింద రూ.3,200 కోట్లు చెల్లింపుకు సంబంధించిన ఫైలుపై రాష్ట్ర ముఖ్యమంత్రి తొలి సంతకం చేసి రైతు పక్షాన నిలిచారని అన్నారు. రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్, రాష్ట్ర హోం మంత్రి, జిల్లా ఇన్ ఛార్జి మంత్రి నిమ్మకాయల చినరాజప్ప,రాష్ట్ర సంఘిక, గిరిజన సంక్షేమ శాఖల మంత్రి రావెల కిషోర్ బాబు, రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పల్లె రఘునాధరెడ్డి, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డా.పి.నారాయణ, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాల రావు, తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సత్య ప్రకాష్ టక్కర్, ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్, సి.ఆర్.డి.ఎ.కమీషనర్ నాగులపల్లి శ్రీకాంతి ప్రసంగించారు. తుళ్ళూరు ఎం.పి.పి. శ్రీమతి పద్మలత,నేలపాడు రైతు రామారావు, వెంకటపాలెం రైతు నరసింహారావు మాట్లాడుతూ, నూతన రాజధాని నిర్మాణం కోసం తమ వంతు పూర్తి సహాయ సహకారాలను అందిస్తామని అన్నారు. రాష్ట్ర ఎన్.జి.ఓ. సంఘం అధ్యక్షులు అశోక్ బాబు, రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మురళీకృష్ణ మాట్లాడుతూ, నూతన రాజధానికి తరలించడానికి ఉద్యోగులు సిద్ధంగా ఉన్నారన్నారు. తాత్కాలిక కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం రైతు ఋణ మాఫీ కింద రెండో విడతగా రూ.3,200 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ఫైలుపై తొలి సంతకం చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా మహేశ్వర రావు, రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి పీతల సుజాత, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి పరిటాల సునీత, సంయుక్త కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇసుక ర్యాంపులో సబ్‌కలెక్టర్ తనిఖీ

రాజధాని ప్రతినిధి, రాజమహేంద్రవరం : నిబంధనలకు విరుద్దంగా ఇసుక తవ్వుతున్న రెండు జేసీబీలను అధికారులు సీజ్‌చేశారు. రాజమహేంద్రవరం సమీపంలో కాతేరు ఇసుకర్యాంపుపై శనివారం ఉదయం సబ్‌కలెక్టర్ విజయకృష్ణన్ రెవెన్యూ అధికారులతోకలసి దాడులు చేశారు. ఈ సందర్భంగా రెండు జేసీబీలతోపాటు 14లారీలను2ట్రాక్టర్లను సీజ్ చేశారు.

## గుడివాడలో అడుగంటిన...

# భూగర్భ జలాలు

- తుప్పుపడుతున్న గొట్టపు బోరులు
- ఎండిపోయిన కాల్వలు
- రెండ్రోజులకోసారి మంచినీరు
- చేసేదేమీలేదంటున్న అధికారులు

గుడివాడ పట్టణంతో పాటు నందివాడ, గుడ్లవల్లేరు, గుడివాడ రూరల్‌తో పాటు ప్రక్కనున్న మండలాలతో సహా ప్రజలు దాహంతో కేకలువేస్తున్నారు. వేసవి రావడంతో నీటి కొరకు ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. గత కొంతకాలంతో కృష్ణానదిలో నీటి నిల్వలు లేకపోవడంతో పంటకాల్వలు ఎండిపోయి బీటలు వారుతున్నాయి. గత దాళ్వా పంటకు కూడా కాల్వల ద్వారా సాగునీరు రాకపోవడంతో రైతులు బోర్లపై ఆధారంతో వ్యవసాయాన్ని గట్టెక్కించారు. పంటల సీజను ముగియడం, వేసవి రావడంతో నియోజకవర్గంలో నీటి ఎద్దడి మొదలయ్యింది. కాల్వల ద్వారా త్రాగునీరు అందకపోవడంతో శివారు గ్రామ ప్రజల ఇక్కట్లు అంతా ఇంతా కాదు. గ్రామాలలోని మంచినీటి సరఫరా కేంద్రాల వద్ద నాచుపట్టిన ట్యాంకులలో చెత్తాచెదారం కలిసిన నీటినే అరకొర శుద్ధిచేసి ప్రజలకు సరఫరా చేస్తున్నారు. ఫిల్టర్‌బెడ్‌లు పాడైపోయినా కనీసం వాటిస్థానంలో క్రొత్తవాటిని ఏర్పాటు చేయాల్సిన ఈ తరుణంలో నీటిసరఫరా విభాగం అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై బిల్లుల చెల్లింపులు చేస్తున్నారే తప్ప ప్రజలకు శుద్ధిచేసిన మంచినీరు సరఫరా అవుతుందో లేదో చూచే అధికారే కరువయ్యాడనే పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. క్రొన్ని గ్రామాలలోని మంచినీటి చెరువుల్లో నీరు పూర్తిగా అడుగంటి పోయి ఉండడంతో ప్రజలు పంచాయతీ లేదా మున్సిపాలిటీ ట్యాంకర్ల ద్వారా వచ్చే నీటికోసం ఉదయం నుండి పడిగాపులు పడుతున్న దృశ్యాలు ఏ గ్రామంలో చూచినా కోకోల్లలు అనే చెప్పుకోవచ్చు. ట్యాంకరు వస్తుందనే సమాచారం తెలియడంతోనే బిందెలు, బక్కెట్లు, తపేళాలుతో పాటు చిన్నచిన్న పాత్రలతో మహిళలు, వృద్ధులు, పిల్లలుతో సహా బారులు తీరి నిలుచున్న దృశ్యాలు కనిపిస్తునే ఉంటాయి. పట్టణంలోని 36 వార్డులలో గతంలో ప్రతిరోజు ఉదయం 6గంటల నుండి 7 గంటల వరకు పైపుల ద్వారా వదిలే మంచినీరు ఇప్పుడు రేషన్ పద్ధతిలా మారిపోయింది. రోజు విడిచి రోజు ఉదయం పూట గంట లేదా అరగంట మాత్రమే నీటిని విడుదల చేయడంతో మంచినీటి కుళాయిల వద్ద అర్ధరాత్రి నుంచే వంతుల వారీగా ప్రజలు పాత్రలతో తమ తమ స్థానాలు సరిచేసుకుంటున్నారు. ఉదయం 6గంటలకు పంపులు వదలడంతో అపార్టుమెంట్ల వారితో పాటు మోటార్లు ఉన్న వారందరూ మోటర్ల ద్వారా నీటిని తోడుకోవడంతో శివారు ప్రాంతాలలో నివశిస్తున్న ప్రజలకు పైపులైన్ల ద్వారా నీరు అందడం లేదు. దీంతో మున్సిపల్ అధికార్లు ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేయడంతో ప్రజల మధ్య కొట్లాటలు, బూతుల పురాణాలు మొదలవుతున్నాయి.



ఇదిలా ఉండగా బోరుల ద్వారా గృహావసరాలకు వాడే నీరు భూగర్భజలాలు అడుగంటి పోవడంతో బోరుపైపులు తుప్పుపట్టి పాడైపోతున్నాయి. పట్టణంలోని 36 వార్డులతో పాటుగా పలు గ్రామాలలో కూడా బోరుపంపుల ద్వారా అందే నీరు అడుగంటి పోవడంతో ప్రజలు నీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 15 అడుగులలో కొన్ని కొన్ని ప్రాంతాలలో బోరులద్వారా నీరు అందు తుండగా నేడు భూగర్భజలాలు అడుగంటి పోవడంతో సుమారు 50 అడుగుల నుండి 150 అడుగుల వరకు క్రొత్తపైపులు వేసినా నీరు అందే పరిస్థితులు కానరావడం లేదు. దీంతో వేలసంఖ్యలో బోరుపంపులు (కొట్టుడు పంపులు) తుప్పుపట్టిపోయి శిధిలావస్థకు చేరుకున్నాయి. ఆర్ధిక స్థోమత కలిగిన వారు వేలాది రూపాయలు వెచ్చించి జెట్ మోటార్లులాంటివి వినియోగిస్తున్నారు. సుమారు 35 కి.మీల దూరంలో మచిలీపట్నంకు ఆనుకుని బంగాళఖాతం ఉండగా, ఆ నీరు భూపొరల గుండా జిల్లాలో చాలా ప్రాంతాలకు వ్యాపించి బోరుల ద్వారా ఎక్కువశాతం ఉప్పునీరు లభిస్తుందని పంపుల మెకానిక్‌లు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే ప్రస్తుతం ఆ నీరు కూడా లేకపోవడంతో బోర్లు పనికిరాకుండా పోతున్నాయి. కృష్ణానదిలోనే నీరు లేకపోవడంతో ప్రజలకు పూర్తిస్థాయిలో త్రాగు, సాగు నీరు అందివ్వలేకపోతున్నామని అధికారులే వ్యాఖ్యానిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితులు ఇలా ఉంటుండగా రాబోయే రోజుల్లో త్రాగునీరు పరిస్థితి ఎలా ఉంటుందోననే భయం ప్రజలను పట్టి పీడిస్తుంది.

**- వల్లభాపురం బుజ్జిబాబు, గుడివాడ**



## వేసవిలో కొనసాగుతున్న

# ప్రైవేటు పాఠశాలలు

గుడివాడ పట్టణంలోని కొన్ని ప్రైవేటు పాఠశాలలు వేసవి శెలల్లో కూడా ప్రత్యేక తరగతుల పేరుతో క్లాసులు కొనసాగిస్తూనే ఉన్నారు. వేసవి శెలవుల్లో ఎటువంటి పాఠశాలల్లో కూడా ఎటువంటి తరగతులు నిర్వహించకూడదని, అలా చేసిన యెడల వారి పై తగిన చర్యలు తీసుకుంటామని పత్రికలలో స్టేట్‌మెంట్లు ఇచ్చిన విద్యాశాఖ అధికారులు కూడా చూచీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. వ్యాపారంగా మారిన కొన్ని కార్పొరేట్ స్కూల్ యాజమాన్యాలు రాజకీయనాయకుల ప్రోద్భలంతోనో, తమ ఆర్థిక బలంతోనో అధికారుల నోర్లు నొక్కేస్తుండడంతో అధికారులు కూడా కిక్కురుమనకుండా కాలం గడిపేస్తున్నారు. ఎవరైనా ఈ అధికారులకు ఫిర్యాదు చేస్తే చర్యలు నామమాత్రమే తప్ప ఫలితం కనిపించదు. ఈ నెల 14 నుండి కొన్ని స్కూళ్ళకు, 21వ తేదీ నుండి అన్ని స్కూళ్ళకు అధికారుల శెలవులు ప్రకటించడంతో రాబోయే విద్యాసంవత్సరానికి ముందుగానే కొన్ని కార్పొరేట్ స్కూళ్ళ యజమానులు విద్యార్థులను తమ పాఠశాలల్లో చేర్చుకోవడానికి క్రొత్త పుంతలు త్రొక్కుతున్నారు. తమ పాఠశాలలో చేరబోయే విద్యార్థులకు ముందుగా సుమారు 5వేల రూ.లు కట్టించుకుని ప్రవేశపరీక్ష నిర్వహిస్తున్నారు. 1వ తరగతిలో చేరాలంటే ఒక విద్యార్థికి సంవత్సరానికి 25వేలు ఫీజు రూపంలో చెల్లించగా, యూనిఫాం, షూ, పుస్తకాలు, టై, బెల్ట్ ఇతరత్రా వాటికి మరో 15వేల రూ.లు వెరశి రూ.40వేలు చెల్లించాల్సి వస్తుంది.

విద్యాసంవత్సర కాలం ముగియకుండానే రాబోయే విద్యాసంవత్సరానికి ఎంట్రన్స్‌ల పేరుతో రంగురంగుల బ్రోచర్లతో విద్యార్థుల భవిష్యత్తులను కనికట్టు చేసి చూపిస్తూ, వేలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తూ, అధికారుల నోర్లు నొక్కేస్తూ తమ ప్రతాపాన్ని చూపిస్తున్నారు. తమ తమ స్కూళ్ళలో ఎవరైనా విద్యార్థులను చేర్పిస్తే వారికి వేల రూపాయల నజరాను ఇవ్వచూపడం కూడా పట్టణంలోని కొన్ని పాఠశాలలు కొనసాగిస్తున్నాయి. కొన్ని పాఠశాలల సిబ్బంది ఉదయాన్నే పట్టణంలోని ఇంటింటికి తిరుగుతూ మీ పిల్లలను మా పాఠశాలలో చేర్పించండి, ముందుగా జాయిన్ చేస్తే కొన్ని రాయితీలు ఇస్తాము అంటూ మోసపూరిత హామీలు ఇచ్చి తల్లిదండ్రులను బుట్టలో వేసుకుంటున్నారు. ఇంత తంతు జరుగుతున్నా ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు ప్రభుత్వ ఆదేశాలకు భయపడి తూతూ మంత్రంగా రోడ్లపై చెత్త ఏరుకునే పిల్లలను, స్లమ్ ఏరియాలలోని పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో గాని, హాస్టళ్ళలో గాని పదుల సంఖ్యలలోనే జాయిన్ చేసి తమ ఉద్యోగి పాత్రను కాపాడుకుంటున్నారు. వీరి పిల్లలను మాత్రం కార్పొరేట్ స్కూళ్ళలో చదివిస్తూ, తమ ఉద్యోగ భద్రత కొరకు వెనుకబడిన ప్రాంతాల పిల్లలను మాత్రం ప్రభుత్వ పాఠశాలలో చేర్పించమని అడగడం విడ్డూరంగా కనిపిస్తుంది. సంక్షేమ హాస్టళ్ళలో వసతులపై అధికారులు ప్రకటనలు ఊదరగొట్టినా అక్కడి పరిస్థితులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా కనిపిస్తుండడంతో పేదవారు కూడా తమ పిల్లలను హాస్టళ్ళలో చేర్పించడానికి వెనుకాడుతున్నారు. ఇంత తంతు జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం తమ రికార్డులను మాత్రం నూటికి నూరుశాతం నిజాలతో నింపేస్తున్నారు.

**- వల్లభాపురం బుజ్జిబాబు, గుడివాడ**



# నీతివంతమైన పాలనే లక్ష్యం

### వెలగపూడిలో ప్రభుత్వ భవనాన్ని ప్రారంభించిన చంద్రబాబు

**రాజధాని ప్రతినిధి (వెలగపూడి) :** రాష్ట్రంలోని 5 కోట్ల ప్రజలకు సమర్ధవంతమైన, నీతివంతమైన పాలనను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గం తుళ్ళూరు మండలం వెలగపూడి గ్రామంలో నిర్మిస్తున్న ప్రభుత్వ భవన సముదాయాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. పూజటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ , నూతన రాజధాని 'అమరావతి' నిర్మాణంకోసం మెట్ట భూములిచ్చిన రైతులకు అదనంగా మరో 50 చదరపు గజాలు యివ్వనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. మెట్ట, జరీబు భూముల రైతులను ప్రభుత్వం తప్పక ఆదుకుంటుందన్నారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రకటించిన రైతు ఋణ మాఫీలో గత సంవత్సరం రూ. 7,430 కోట్లు తొలి విడతగా చెల్లించడం జరిగిందన్నారు. ఈ మొత్తంలో మిగిలిన రూ. 195 కోట్లతో పాటు ఉద్యాన రైతులకు రూ.370 కోట్లు, వెరశి రూ.565 కోట్లు మొత్తాన్ని ఈ నెలలో చెల్లిస్తామని ఆయన వెల్లడించారు. వచ్చే జూన్ మాసంలో స్వయం సహాయక సంఘాలకు పెట్టుబడి నిధి కింద రూ.2,400 కోట్లు చెల్లించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్ర రాష్ట్రంగా నిలిపేందుకు లనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ప్రధానంగా



యితర కార్యక్రాలతో పాటు నూతన రాజధాని నిర్మాణమే ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన కారణంగా రాష్ట్రానికి అనేక సమస్యలు ఉత్పన్నమయ్యాయన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమగ్రాభివృద్ధి చేయడం ద్వారా ప్రపంచ దేశాలలో ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తున్నామన్నారు. నూతన రాజధాని కోసం స్వచ్ఛందంగా భూములిచ్చిన ఘనత రైతులకే దక్కుతుందని చెప్పారు. సింగపూర్ ప్రభుత్వం సమగ్ర ప్రాజెక్టు నివేదిక యిచ్చిన వెంటనే 'అమరావతి' నిర్మాణానికి రూపకల్పన చేయడం జరిగిందన్నారు. రాజధాని ఏర్పాటైతే రైతులు,ప్రజాల జీవన ప్రమాణాలు మరింత పెరిగే అవకాశం వుందన్నారు.

## విద్యుత్ బిల్లుల బకాయిలు...
# రూ.5.86 కోట్లు

**ఏడీఈ నరసింహామూర్తి**



**రాజధాని ప్రతినిధి – కొయ్యలగూడెం :** కొయ్యల గూడెం విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని కొయ్యలగూడెం, బుట్టాయిగూడెం, పోలవరం మండలాలో గల పంచాయితీల నుంచి మొత్తం రూ.5.86 కోట్లు విద్యుత్‌ను వినియోగం బిల్లులు బకాయి ఉందని సబ్ డివిజన్ ఎ.డి.ఇ.నరసింహమూర్తి చెప్పారు. అన్ని పంచాయితీలకు ఈ నెల 25 నుంచి బిల్లులు బకాయిల డిమాండ్‌లను పంపించామన్నారు. బకాయిలలో 30.శాతం వంతున4 విడతలుగా చెల్లించినా కొంతవరకు సర్దుకోవటం జరుగుతుందని చెప్పారు. 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చునని ప్రభుత్వ సూచించిందని ఆయన అన్నారు. బిల్లులు చెల్లించని పంచాయితీలలో వీధి లైట్లకు, సరఫరా నిలిపివేయటం తప్పని సరి అని ఆయన స్పష్టం చేసారు. కొయ్యలగూడెం సెక్షన్ పరిధిలోని పంచాయితీలనుంచి రూ.2.21 కోట్లు విద్యుత్ బకాయిలు, బయ్యన్‌గూడెం సెక్షన్ పరిధిలోని పంచాయితీల నుంచి రూ.1.13 కోట్లు బాకాయిలు ఉన్నాయి. బుట్టాయిగూడెం మండలంలోని పంచాయితీల నుంచి రూ.1.65 కోట్లు, పోలవరం సెక్షన్‌లోని పంచాయితీల నుంచి రూ.87.62 లక్షలు విద్యుత్ బిల్లులు బకాయిలు ఉన్నాయి.కొయ్యలగూడెం మండలాలో పరింపూడి మండల కేంద్ర పంచాయితీ రూ.72.60,892.లు, అచ్యుతాపురం పంచాయితీ రూ.29లక్షలు, బోడి గూడెం రూ.35 లక్షలు, డిప్పకాయలపాడు, 25 లక్షలు రూపాయలు, గవరవరం రూ.21.లక్షలు కన్నాపురం రూ.16.లక్షలు మంగపతి శాలిపేట రూ.15.7 లక్షలు,బయ్యన్ గూడెం రూ.19.66 లక్షలు,రాజవరం రూ.25లక్షలు యర్రంపేట రూ.25లక్షలు, సరిపల్లి రూ.15.లక్షలు, విద్యుత్ బకాయిలు చెల్లించ వలసి ఉంది ఒక పంచాయితీకి చెందిన తాగు నీటి బోర్లు, విద్యుత్ కనెక్షన్‌లు వేరొక పంచాయితీ పరిధిలో ఉన్నట్లయితే ఆ విద్యుత్ బిల్లులు విద్యుత్ కనెక్షన్, బోర్లు ఉన్న పంచాయితీల పేరు మీదే వస్తాయని సంబంధిత పంచాయితీల అధికారులు వాటిని సర్దుబాటు చేసుకొని చెల్లించవలసి ఉంటుందని ఎ.డి.ఇ. వివారించారు. ఈ విషయమై పంచాయితీ సర్పంచ్‌లు ఆందోళన చెందుతున్నారు. తాము సర్పంచ్ బాధ్యతలు చేపట్టుటానికి ముందున్న బకాయిలను ఇప్పుడు చెల్లించమంటున్నారని,14 వ ఆర్థిక సంఘం నిధులలో కొంతశాతాన్ని సి.సి రోడ్లు నిర్మాణానికిగాను ఉపాధిహామి పథకం నిధులు మ్యాచింగ్ గ్రాంటు మంజూరు కోసం ఆ నిధులకు జారీ చేయటానికి వీలుగా ముందుగానే పంచాయితీల నుంచి చెక్కుల వ్రాయించి ప్రభుత్వం తీసుకుంటున్నదని, మిగిలిన 14వ ఆర్థిక సంఘం నిధులలో విద్యుత్ బకాయిలు చెల్లించగా పంచాయితీలకు ఇంకానిధులు ఎక్కడ ఉంటాయని, జిల్లా సర్పంచ్‌లు ఛాంబర్ సహాయ కార్యదర్శి,గౌరవరం సర్పంచ్ మద్దిపాటి రాజ్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేసారు. గ్రామాలలో ప్రజలకు తాగునీటి సరఫరాకు సంబంధించిన విద్యుత్ బిల్లులను ప్రభుత్వమే భరించాలని సర్పంచ్‌ల ఛాంబర్ కోరుతున్న ప్రభుత్వం పట్టించుకోవటంలేదని ఆయన అన్నారు.

### దీనదళాయ్ పథకం నిధులలో ఇళ్ల మీదుగా ఉన్న 11. కె.వి. లైన్‌ల మార్పు

దీనదయాళ్ పథకం నిధులు అందుబాటులోకి రాగానే కొన్ని గ్రామాలలోని ఇళ్ల మీదుగా గతంలో ఎప్పటినుంచో ఉన్న 11 కె.వి.హెచ్. టి.లైన్‌లను మార్చుతామని ఎ.డి.ఇ. నరసింహారావు చెప్పారు. ఆయా ప్రాంతాలలో ఇళ్ల నిర్మాణం జరగకముందే అప్పట్లో అక్కడ 11. కె.వి.లైన్‌లు వేసి ఉండవచ్చునని ఆయన అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల కాలనీలలోని గృహలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు అనువుగా కనెక్షన్‌లు ఇస్తున్నామని, కొన్ని ఇళ్లకు గతంలో వారిపేరు మీద ఉన్న విద్యుత్ బకాయిలు చెల్లించని కారణంగా వారకి కాలనీలలో కనెక్షన్‌లు ఇవ్వటం సమస్య అవుతుందని ఆయన చెప్పారు. విద్యుత్ సరాఫరాలో ఓల్టోజి నివారణకు మెరుగైన చర్యలు తీసుకుంటున్నామని, మెరుగైన చర్యలు తీసుకుంటున్నామని, ఇంప్రూవ్ మెంట్ ట్రాన్స్ ఫారంలు ఏర్పాటు జరుగుతుందన్నారు. వ్యవసాయ మోటారు పంపుసెట్‌లకు కూడ గతంలో ఉన్న ఉమ్మడి ట్రాన్స్‌ఫారంలను తీసివేసి, ఇద్దరు, లేక ముగ్గురు రైతుల పంపుసెట్లకు ఒక చోట తక్కువ సామర్థ్యం గల విద్యుత్ ట్రాన్స్ ఫారంలు ఏర్పాటు జరుగుతుందని ఆయన వివరించారు.



## నూతన సమావేశ మందిరానికి
# భూమి పూజ

**రాజధాని ప్రతినిధి– గుంటూరు :** ఆంధ్రప్రదేశ్‌కు నూతన రాష్ట్ర రాజధాని. 'అమరావతి'. భవిష్యత్తులో నూతన ఆధునిక సాంకేతిక విలువలతో రూపొందనున్న రాజధానికి గుంటూరు కేంద్రంగా మారిన తరుణంలో వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాల అమలు తీరుపై రాష్ట్ర స్థాయి సమా వేశాలు జరుగవలసి ఉన్నవి. ఇందులో భాగంగా గుంటూరు జిల్లా కలెక్టరేట్‌లో సుమారు రూ.2.60 కోట్లతో 350 మంది కూర్చుంటానికి వీలుగా నిర్మించనున్న నూతన సమావేశపు మందిరానికి బుధవారం జిల్లా కలెక్టర్ కాంతిలాల్ దండె భూమి పూజ చేశారు. నిర్మించబోయే సమావేశపు మందిర భవన నమూనాను పరిశీటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కాంతిలాల్ మాట్లాడుతూ, రాష్ట్ర రాజధాని కేంద్రమైన గుంటూరులో రాష్ట్ర స్థాయి సమా వేశాలు నిర్వహించేందుకు సరియైన సమావేశపు మందిరాల లేకపోవడంతో, రాష్ట్ర ప్రభుత్వం కలెక్టరేట్ ఆవరణలో ఆధునాతన సాంకేతిక విలువలతో కూడిన సమావేశపు మందిరాన్ని నిర్మించాలని ఆదేశాలు జారీచేశారన్నారు.

తదను గుణంగా మందిర నిర్మాణానికి భూమి పూజ చేసుకోవడం జరిగిందన్నారు. ఈ మందిరము కృష్ణా పుష్కరాలు ప్రారంభానికి ముందే పూర్తి చేయాడానికి గృహ నిర్మాణ శాఖ యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టా లని ఆ శాఖాధికారులకు కలెక్టర్ సూచించారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఇంకుడు గుంటను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, సంయుక్త కలెక్టర్, ముంగా వెంకటేశ్వర రావు, జిల్లా రెవెన్యూ అధికారి కె.నాగబాబు, గుంటూరు ఆర్.డి.ఓ. భాస్కర నాయుడు, జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్.నాగశివరావు, తాసీల్దార్లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు సిబ్బంది, గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## సరికొత్త స్మార్ట్‌ఫోన్ బుకింగుల జోరు



**ఢిల్లీ :** చైనీస్ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ మిజు ఎమ్3 స్మార్ట్ ఫోన్‌ను భారతదేశంలో మే11న విడుదల చేస్తామని అధికారిక ప్రకటన విడుదలైన కొన్ని గంటల్లోనే ముందస్తు బుకింగుల వెల్లువ కొనసాగుతోంది. కేవలం 24 గంటల్లోనే 45 లక్షల రిజిస్ట్రేషన్ల బుకింగ్స్ జరిగాయని కంపెనీ వెల్లడించింది. బడ్జెట్ స్మార్ట్ ఫోనుగా దీన్ని ఆవిష్కరించబోతున్నామని కంపెనీ తెలిపింది. 2జీబీ ర్యామ్ తో పాటు 16 జీబీ స్టోరేజితో ఒకటి, 3జీబీ ర్యామ్, 32 జీబీ స్టోరేజితో మరొకటి రెండు వేరియంట్లను మార్కెట్లోకి ఈ స్మార్ట్ ఫోన్ రానుంది. 16 జీబీ స్టోరేజీ వేరియంట్ ధర రూ.6 వేలు, 32 జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర రూ.8,200 గాను భారత మార్కెట్లో ప్రవేశపెడతామని కంపెనీ వెల్లడించింది.

# వ్యవసాయంలో 'పశ్చిమగోదావరి'కి రెండంకెల వృద్ధి

2015 -16లో 92.4 శాతం ఆదాయం...
2016-17 లో 15-91 శాతం
ఆదాయాభివృద్ధిలక్ష్యం ...
2016-17 లో వేరుశనగ, అపరాలు,
మొక్కజోన్న
పంటలను అధికవిస్తీర్ణంలో సాగుకు ప్రణాళిక
2016-17 లో సంవత్సరానికి రైతులకు రూ.
8972.5కోట్లు రుణ పరపతిలక్ష్యం..
రైతు రుణమాఫీకరణలో రూ.614.47 కోట్లు
రైతుల బ్యాకుల రుణఖాతాకు జమ...



జడ్.పి. వైస్ చైర్మన్
చింతల వెంకట రమణ

**రాజధాని ప్రతినిధి కొయ్యలగూడెం :** పశ్చిమ గోదావరి జిల్లా వ్యవసాయ శాఖ 2015-16 లో రెండెంకెల వృద్ధిని సాధించింది. వ్యవసాయంలో 92.4 శాతం ఆదాయన్ని సాధించిందని జడ్.పి. వైస్ చైర్మన్, జడ్.పి. వ్యవసాయశాఖ స్థాయి సంఘం చైర్ పర్సన్ చింతల వెంకట రమణ చెప్పారు. కొయ్యలగూడెంలోని తమ స్వగృహంలో ఆమో రాజధాని ప్రతినిధిలో మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ప్రతినిధి, సాధించిన లక్ష్యాలను, ప్రస్తుతం 2016-17 సంవత్సరానికి పొందిన వ్యవసాయశాఖ అభివృద్ధి ప్రణాళికలను ఆమో వివరించారు. 2015-16లో ప్రధానమైన ఆహర వరిపంటను లక్షల, 4వేల, 439. హెక్టార్లులోను, ఇతంర పంటలు 1,43,058. హెక్టార్లు లోను సాగించినట్లు ఆమోచెప్పారు. గతఖరీఫ్‌లో 12.10 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం ఉత్పాత్తి కాగా ప్రస్తుత రబీలో 13.96 లక్షల మట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తిని అంచనానేసినట్లు చెప్పారు. 2015-16లో రూ. 1992.34 కోట్లు ఆదాయం లక్ష్యంకాగా రూ.1839. 68 కోట్లు (92.4శాతం) ఆదాయన్ని సాధించారు. ఆదాయము సాధించునట్లు ఆమె పేర్కొన్నారు. 2016-17 సంIIలో పతి, చెఋకు, పొగాకు, పంటల సాగును తగ్గించి వేరుశెనగ, మినుములు, మొక్కజొన్న సంటల సాగు అధిక విస్తార్ణంలో చేపట్టానికి వఅలుకాను, 15.91% ఆదాయ అభివృద్ధి సాధంచడానికి వ్యవసాయంలో ప్రణాళికను రూపొందించినది వెంకటరమణ వెల్లడించారు. 2016-17 లో జిల్లాలోని రైతుల వ్యసాయ అవసరాలను రూ.8972.5 కోట్లు ఋణాలు ఇవ్వాలని పరపతి లక్ష్యాన్ని నిర్ణయించటం జరిగిందని ఆమె చెప్పారు. గడచిన 2015-16లో 5858-13 కోట్లు రైతులకు పంటరుణాలు అందించాలని లక్ష్యంగ కాగా ఇప్పటి వరకు2, 15,325 మంది రైతులకు 5,400 కోట్లు రుణాలలో పంపిణీ జరిగిందని పేర్కొన్నారు. 2015-16లో చంద్రన్న భూసార పరిరక్షణ పథకం ద్వారా 27,500 మంది ప్రధాన రైతులు1,42,000 మంది సహా రైతులు పంటపొలాల్లో భూసార పరీక్షలు నిర్వహజంచి ఆయా భూములు భూసార వివరాలు పొందుపరచి లామినేటెడ్ కార్డులను రైతులకు ఇచ్చారని 2016-17లో 7230 మంది ప్రధాన రైతులు 1,83,471 మంది రైతులు పొలాల్లో భూసార పరీక్షలు ఆధారంగా జరిపే కార్యక్రమము కొనసాగుతుందని ఆమె వివరించారు. భూసార పరీక్షల ఆధారంగా భూములలోని సూక్ష్మపోషకాలలో పాలనను సవరించి పంటల దిగుబడిని పెంచుకోవటం కోసం గత ఏడాది సబ్జిడి ధరలపై 720 టన్నులు జింకు, 1687 టన్నులు, జిప్సమ్ 29.15 టన్నులు బోరాను రైతులకు సరఫరా చేయడం జరిగిందని ప్రస్తుతం 2016-17లో 633 టన్నులు, జిప్సమ్1484 టన్నులు,32.6 టన్నుల బోరాన్ రైతులకు సరఫరా చేయటానికి నిర్ణయంచినట్లు చెప్పారు. గత ఏడాది జిల్లాలోని 14,326 మంది రైతులకు, రూ.22.12. కోట్లు విలువైన యంత్రపరికరాలను సబ్సిడే ధరల పై సకాలంలో అందించి రాష్ట్రంలో పశ్చిమగోదావరి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని ఆయన చెప్పారు.50 వేల టార్పాలిన్‌లు, నీటి ఎద్దడిని అధికమించి పంటలకు సాగునీటి సరఫరాను చేసుకోవటానికి ఆయిల్ ఇంజన్‌లను కూడా అర్హులైన రైతులకు సరఫరా చేయటం జరిగిందని అన్నారు. వ్యవసాయ ఋణం మాఫీ పథకానికి జిల్లాలో తొలివిడతగా 1190 కోట్లను ప్రభుత్వం కేటాయించిందని, ఇప్పటివరకు మూడు విడతగుటా విడుదలైన రూ.614.47 కోట్లను రుణ మాఫీ, 4,90542 మంది రైతులకు బ్యాంకుల ఋణ ఖాతాలకు ఆ సొమ్మును జమ చేయటం జరిగిందని వెంకటరమణ తెలిపారు. జిలా కలెక్టర్ ఆదేశాలను అనుసరించి వ్యవసాయ 10. వరి విత్తన్ సహకార సంఘాలను 10.అపరాలు విత్తన సహకార సంఘాలను ఏర్పాడాల్సిందని నాణ్య మైన విత్తనాలను రూపొందించి రైతులకు అందు బాటులో ఉంచడానికి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. 2900 క్వింటాల్లో, జనుము 2100 క్వింటాల్లో పిల్లి పెసర 1500. క్వింటాల్లో రాయితీ ధరకు సిద్దంగా ఉంచటం జరిగిందన్నారు. లక్ష్యాలు సాధనకు కృషి చేసిన అధికారులను ఆమె అధికారులకు ఆమె అభినందనందించారు.

**– అన్నం రెడ్డి సుబ్బారావు**

## ఏటీఎంతో 10 లక్షల వరకు
# ప్రమాద బీమా ఎలా?




**ముంబై :** బ్యాంకింగ్ రంగంలో ఏటీఎంల ఆవిష్కరణ ఓ విప్లవం. ఆటోమేటెడ్ టెల్లర్ మెషిన్.. కాదు కాదు.. ఎనీటైం మనీ.. అని పిలిచే ఏటీఎంతో డబ్బులు డ్రా చేసుకోవడమే కాదు, మరెన్నో లాభాలు కూడా ఉన్నాయి.
నిజానికి ఏటిఎంలను మనం ఎంత వాడుతున్నాం అని చూస్తే.. వచ్చే సమాధానం చాలా తక్కువనే చెప్పాలి. 24/7 నగదు డ్రా చేసుకునే సౌకర్యంతో పాటు రూ. 50 వేల నుంచి రూ. 10లక్షల దాకా ప్రమాదబీమా సౌకర్యం కూడా పొందవచ్చు. అసలు ఈ ఏటీఎం కార్డులను ఎన్ని రకాలుగా వాడుకోవచ్చో ఓసారి చూద్దాం.

**బీమా క్లెయిమ్ ఎలా :**
దురెటన జరిగిన వెంటనే పోలీసు రిపోర్టు కాపీతో సహా, ప్రమాదానికి సంబంధించిన అన్ని సాక్ష్యాలు పొందుపరచాలి. పోస్టుమార్టం నివేదిక, పోలీసుల పంచనామా, మరణ ధ్రువీకరణ పత్రం, డ్రైవింగ్ లైసెన్సు కాపీలను బ్యాంకు వారికి అందజేయాలి. ఆస్పత్రిలో చేరితే, దాని నివేదిక సమర్పించాలి. వీటన్నిటితోపాటు కార్డు హెూల్డర్ గత 90 రోజుల్లో చేసిన లావాదేవీల రికార్డును కచ్చితంగా అందించాలి.

**అపరిమిత లావాదేవీ :**
ప్రైవేట్, పబ్లిక్ బ్యాంకులు చాలావాటిల్లో నెలకు ఐదు లావాదేవీలకే పరిమితం చేస్తుండగా.. కొన్ని బ్యాంకులు ం ఏటీఎంల ద్వారా అపరిమిత లావాదేవీలకు అనుమతి ఉంది. కానీ, ఎస్బీఐ కార్డుదారుడు ఇతర ఏటీఎంల ద్వారా కూడా ఈ అపరిమిత లావాదేవీలు పొందవచ్చు. దీని కోసం ఖాతాదారుడు కనీసం రూ .25,000 నిల్వను కలిగి ఉండాలి. దీంతోపాటు రత్నాకర్ బ్యాంక్ కూడా ఈ అపరిమిత ఏటిఎం లావాదేవీలు అందిస్తుంది.



**10 లక్షల వరకు ప్రమాదబీమా :**
ఏటీఎం కార్డు ఉన్న బ్యాంకు ఖాతా దారులు ప్రమాదవశాత్తు మరణించినా, ఆసుపత్రిలో చేరినా ఇది వర్తిస్తుంది. అయితే, ఏటీఎం కార్డు ద్వారా నెలలో కనీసం ఒకసారైనా ఏదైనా లావాదేవీ (ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో) చేయాలి. ప్రతి నెలా ఇది తప్పనిసరి. అలా లావాదేవీలు చేయనివారికి ఈ పథకం వర్తించదు.

**ఏటిఎం ద్వారా నగదు డిపాజిట్ :**
ఏటీఎం మెషీన్ ద్వారా నగదు డిపాజిట్ కూడా చేయవచ్చు. ఎంఐటిఆర్ అనే షేర్డ్ నెట్‌వర్క్ ద్వారా ఏటీఎం నుంచి ఆరుగురు భారతీయులకు నిధులు బదిలీ చేసే సౌకర్యం ఉంది. పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్, కరూర్ వైశ్యా బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, యూకో బ్యాంక్ ఏటీఎం లలో ఈ సౌకర్యం అందుబాటులో ఉంది.

**క్యాష్ బ్యాక్ ఆఫర్ :**
చాలా మంది తమ ఆన్‌లైన్, రిటైల్ షాపింగుల కోసం ఏటీఎం కార్డును వాడు తుంటారు. అయితే వీరికి మరో బంపర్ ఆఫర్ కూడా ఉంది. హెచ్‌డీఎఫ్‌సీ, ఐసి ఐసిఐ, ఎస్‌బీఐ, పంజాబ్ నేషనల్ బ్యాంక్ వంటివి క్యాష్ బ్యాక్ పథకాలు ఆఫర్ చేస్తున్నాయి.

## స్వల్ప పెట్టుబడి
# సంపన్నులను చేస్తుంది..?

సంపన్నులు కావాలని అందరికీ ఉంటుంది. కానీ అది కొందరికే సాధ్యమవుతుంది. ఎంత సంపాదించారన్నది ముఖ్యం కాదు. ఎంత పొదువు మదువు చేశామన్నదే కీలకం. అందు లోనూ ఎంతకాలం మదుపు కొనసాగితే సంపద సృష్టి సాధ్యమవుతుంది. అదెలా...?
...సంపద సృష్టికి తెలివైన నిర్ణయాలే కాదు ఓపిక కూడా ముఖ్యమే. దీర్ఘకాలం పాటు మదుపు చేస్తూ వెళితేనే సంపద సృష్టి సాధ్యమవుతుంది. మదుపు విషయంలో సుమారు 5 ఏళ్లు లేదా అంతకన్నా ఎక్కువ కాలాన్ని దీర్ఘకాలంగా చెబుతారు. దీర్ఘకాలిక అవసరాలకు, సంపద సృష్టికి అందుబాటులో ఉన్న అవకాశాలను చూద్దాం...?



**ప్రజా భవిష్య నిధి (పీపీఎఫ్) :**
ఇది 15 ఏళ్ల పాటు కొనసాగే పెట్టుబడి పథకం. ఇందులో పెట్టుబడి సురక్షితంగా ఉంటుంది. ఎలాంటి రిస్క్ లేదని. ప్రభుత్వం నిర్వాహించే పథకం. దీర్ఘకాలంలో మధ్యకాలిక రిటర్న్‌లను ఆశించవచ్చు. పెట్టేబడికి గానీ, కాల వ్యవధి తీరిన తర్వాత వచ్చే రిటర్నులపై గానీ ఎలాంటి పన్ను లేదు. కాకపోతే ఇందులో పెట్టుబడులను పూర్తిగా వెనక్కి తీసుకునేందుకు అవకాశం లేదు. ఆరో ఏడాది చివర్లో కొంత మొత్తాన్ని మాత్రమే తీసుకునేందుకు అనుమతిస్తారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పీపీఎఫ్ పై 9.7 వడ్డీ ఆఫర్ చేస్తోంది. కావాలంటే 15 ఏళ్ల తర్వాత మరో ఐదేళ్లు పొడిగించుకోవచ్చు. పోస్టాఫీసులు, అన్ని బ్యాంకుల్లోనూ పీపీఎఫ్ సౌక్యం ఉంది.

**మ్యూచువల్ ఫండ్స్ :**
మ్యూచువల్ ఫండ్స్ స్కీములు దీర్ఘకాలంలో మంచి ఫలితాలను ఇస్తాయి. పెట్టుబడి పెట్టేవారి రిస్క్ స్థాయిని బట్టి వచ్చే రాబడులను కూడా ఆధారపడి ఉంటాయని తెలుసుకోవాలి. అందుకే మ్యూచువల్ ఫండ్ సంస్థలు రిస్క్‌ను పరిగణలోకి తీసుకుని వివిధ కరాల పథకాలను నిర్వహిస్తున్నాయి. ఎక్కువ రిస్క్ తీసుకోగలిగిన వారు ప్యూర్ ఈక్విటి స్కీములు, మధ్యస్థంగా రాస్క్ భరించేట్లయితే బ్యాలన్స్ ఫండ్స్, రిస్క్ వద్దనుకుంటే డెట్ ఫండ్స్‌ను పరిశీలించవచ్చు. పూర్తిగా ఈక్విటీ పథకాల్లో పెట్టుబడులకు 12 శాతం పైనే రాబడులను ఆశించవచ్చు. రిస్క్ ఉన్న చోటే రాబడీ ఉంటుందన్న నియమాన్ని గుర్తు పెట్టుకోవాలి. బ్యాలన్స్ ఫండ్స్‌లో సగటున 10 నుంచి 12 శాతం రాబడికి అవకాశంసిప్ నెలనెలా క్రమానుగత విధానంలో (సిప్) మ్యూచ్‌వల్ పథకాల్లో పెట్టుబడులు పెట్టడం వల్ల కొనుగోలు ధర సగటున తక్కువగా ఉండి. అధిక రాబడికి అవకాశం ఉంటుంది. స్టాక్ మార్కెట్లు ఎప్పుడూ ఒకే డైరెక్షన్‌లో వెళ్లవన్న సంగతి తెలిసిందే. ఆటు పోట్లు సహజం. సిప్ విధానంలో అయితే మార్కెట్ ఎక్కువలో ఉన్నప్పుడు, తగ్గినప్పుడు పెట్టుబడి కొనసాగుతుంది కనుక సగటునరిస్క్ తగ్గి ఎక్కువ లాభాలు అందుకోవడానికి అవకాశం ఉంటుంది. నెలనెలా పెట్టుబడి పెట్టేలేని వారు త్రైమాసికానికి ఓ సారైనా పెట్టుబడి పెట్టవచ్చు. సిప్ పద్ధతి ఈక్విటీ స్కీమ్‌కు సురక్షిత విధానం.

**స్టాక్ మార్కెట్లో నేరుగా పెట్టుబడులు :** స్టాక్స్ మంచి చెడులను, మార్కెట్ పరిస్థితులను విశ్లేషించగల సామర్థ్యం ఉంటే నేరుగా స్టాక్ మార్కెట్లలో పెట్టుబడి పెట్టడం ద్వారా మ్యూచువల్ ఫండ్స్ కంటే ఎక్కువ రాబడులను అందుకోవచ్చు. అయితే, స్టాక్ మార్కెట్ ఆకర్షణలో పడి ట్రేడింగ్, వార్తలు ఆధారంగా స్వల్ప కాలిక పెట్టుబడుల వైపు వెళ్లకుండా నియంత్రించుకోవాలి. అప్పుడే లాభాలు కళ్లజూస్తారు.

**ఐపీవోలు :** స్టాక్ మార్కెట్లో లిస్టింగ్ కు వచ్చే కంపెనీలు ఎంచుకునే మార్గం ఐపీవోలు. ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్స్ లో మంచి కంపెనీల షేర్లకు దరఖాస్తు చేసుకోవడం ద్వారా కళ్లు చెదిరే లాభాలు పిండుకోవచ్చు. కొన్ని షేర్లు లిస్టింగ్ రోజే రెట్టింపు అయిన సందర్భాలూ ఉన్నాయి. కాకపోతే మంచి కంపెనీలనే ఎంచుకోవాలి. నేడు ప్రతి ఐపీవో గురించి మార్కెట్లో, ఆన్ లైన్లో సమగ్రమైన సమాచారం లభిస్తోంది. నిపుణులు ఐపీవో విశ్లేషణలు కూడా అందిస్తున్నారు. వాటిని పరిశీలించడం ద్వారా ఐపీవోలకు వచ్చే కంపెనీల చరిత్ర, సంస్థలు ఏ రేటింగ్ ఇచ్చాయి? తదితర సమాచారాన్ని తెలుసుకోవడం ద్వారా పెట్టుబడిపై అవగాహనకు రావచ్చు.

**రియల్ ఎస్టేట్ :** భూమిని నమ్ముకున్నోడు ఎన్నడూ ఆగమైపోడు అన్న ఒక నమ్మకం చాలా మందిలో కనిపిస్తుంది. ఎందుకంటే ఇప్పటివరకూ భూమిపై పెట్టుబడి పెట్టిన వారు నష్టపోయిన దాఖలాలు చాలా చాలా తక్కువ. 130 కోట్ల జనాభా ఉన్న దేశంలో భూమికి డిమాండ్ ఎప్పుడూ ఉంటుంది. కనుక సురక్షితమైన పెట్టుబడి విధానమే కాకుండా తగినంత రాబడిని కూడా ఇచ్చేందిరియల్ ఎస్టేట్. ప్లాట్, ఫ్లాట్, నివాస భవనం, వాణిజ్య భవనం ఇలా ఏదైనా ఎవరికి వారు ఆదాయ స్థాయినిబట్టి కొనుగోలు చేయవచ్చు. కొనుగోలుకు అవసరమైన మొత్తం దగ్గరుంటే సరి లేదంటే రుణం తీసుకొని కొనుగోలు చేయవచ్చు. వాయిదాలు చెల్లించడం ద్వారా దీర్ఘకాలంలో రుణం తీరిపోతుంది. కొనుగోలు చేసిన ఆస్తి విలువలు కూడా బాగా పెరుగుతుంది.

**యులిప్స్ :** యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ పథకాలు పదేళ్లు అంతకంటే ఎక్కు కాల వ్యవధికి తీసుకునేవారికి మోస్తరు రాబడులను ఇస్తాయి. బీమా నియంత్రణ పాధికార సంస్థ ఏజెంట్ల కమిషన్ తగ్గించడంతో యులిప్స్ పై ఇప్పుడు చార్జీలు తగ్గిపోయాయి. పైగా పెట్టుబడులకు, రాబడులకు ఆదాయపన్ను మినహాయింపు కూడా ఉంది.

**బంగారంలో పెట్టుబడి :** సురక్షితమైన పెట్టుబడి సాధనాల్లో బంగారం కూడా ఒకటి. ద్రవ్యోల్బణాన్ని కాచుకుని మరీ పెట్టుబడి విలువను కాపాడే సాధనం. బంగారంపై రాబడి ఎంత దస్తుందో ప్రస్తుతం చెప్పడం కష్టసాధ్యమే. అయితే, దీర్ఘకాలంలో మాత్రం ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వచ్చే వడ్డీ స్థాయిలో రాబడి ఉంటుందని అంచనా వేయవచ్చు. బంగారం బాండ్లను పరిశీలించవచ్చు. వీటిపై ప్రభుత్వం 2.75 వడ్డీ రేటును వార్షిక ప్రాతిపదికన ప్రతీ ఆరు నెలలకు చెల్లిస్తుంది.



# తాగునీటి సరఫరాలేని జడ్పీ అతిథిగృహం



కొయ్యలగూడెంలోని జెడ్.పి. అతిథి గృహం, పంచయతీ రాచ్ డివిజన్ కార్యాలయం



నీటి సరఫరా విషయంపై మండల అధికారులతో మాట్లాడుతున్న జడ్పీ వైస్ చైర్మన్ చింతల వెంకటరమణ

**రాజధాని ప్రతినిధి – కొయ్యలగూడెం :** కొయ్యల గూడెంలోని జిల్లా పరిషత్ అతిథి గృహంలో మంచినీరు గత ఆరునెలలుగా ఆగి పోయింది. దీంతో మరుగు దొడ్లకు వాడకానికి నీరు లేక ఇంబ్బంది పడుతున్నామని సిబ్బంది వాపోతున్నారు. పైపు లైన్ ద్వారా నీటి సరాఫరని నిలిచి పోయినా పి.ఆర్. సబ్ డివిజన్ నిర్వహణ ఉద్యోగ అధికారి ఎవరూ ఇంత వరకు పంచాయితీ దృష్టికి తీసుకు వెళ్ళలేదని, కింది స్థాయి సిబ్బంది చెప్పిన పంచాయితీ అధికారులు పట్టించు కోవడం లేదరి సిబ్బంది అంటున్నారు. జడ్.పి. అతిథి గృహ అవరణలో గత 23వ తేదీన ఇంకుడు కుంట తవ్వే కార్యక్రమానికి హాజరేన జడ్.పి.వైస్ చైర్‌పర్సన్ చింతల వేంకట రమ్మణ దృష్టికి జిల్లాపరిషత్ సిబ్బంద నీటి సమస్యను తీసుకొచ్చారు. దీనిపై పంచాయతీ వైస్ ఛైర్మన్ వెంకటరమణ పంచాయతీ సెక్రటరీని వివరణ అడిగారు. ప్రతిరోజూ సచ్ డివిజన్ పరిధిలోని ఐదారు మండాల ఎ.ఇ.లు , జిల్లాల పరిషత్ స్పెషెల్ ఎ.ఇ సబ్‌డివిజన్ ఇ.ఇ, కార్యలయంలోని పనిచేసే సినియర్ అసిస్టెంట్, డ్రాఫ్ట్‌మేట్ ఉద్యోగులు పనులనిమితం ఇక్కడకు వస్తుంటారు. వీరంతా మంచినీటి సౌకర్యం లేనందువల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారు. అతిథి గృహానికి 1997 నుంచి గత 6 నెలల క్రింతం వరకు పంచాయితీ పైప్‌లైన్ నుంచి నీరు సక్రమంగా సరఫరా అయ్యేది. 6నెలల క్రితం అతిథి గృహనికి చేరునగా మండలలు పరిషత్ కార్యాలయం అవరణలో నిర్మిస్తున్న భవనం నిర్మాణ పనులు ప్రారంభమైన తర్వాత భూమీలో వున్న పైప్‌లైన్ ద్వారా అతిథి గృహనికి నీటి రవాణా నిలిచిపోయింది. అతిథి గృహంలోను, సబ్ డివిజన్ కార్యాలయంలోను ఉన్న టాయ్ లెట్లు, మరుగుదొడ్లకు కూడ నీటి సరఫరా లేక ఉద్యోగులు తీవ్ర పడుతున్నారు. కూలీలను పెట్టి పైప్‌లైన్ మళ్లీ తవ్వించి దానిలోని అడ్డంకులను తొలగించి, నీటి సరఫరాను రెండురోజులలో పునర్ధిస్తామని కార్యదర్శి వారం రోజులు క్రితం తెలిపినా ఇంతవరకు సమస్య పరిష్కారం కాలేదు. దీనిపై స్పందించి వెంటనే తాగునీటిని పునరుద్దరించాలని ప్రజలు, సిబ్బంది కోరుతున్నారు.

– అన్నంరెడ్డి సుబ్బారావు

**ఇంకిపోయిన కృష్ణమ్మ**



కృష్ణా పుష్కరాలు ఆగస్టులో జరగాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముహూర్తం పెడితే నదిలో నీరు లేకపోవడం మాత్రం జిల్లా ప్రజలను కలవరపెడుతుంది. దీనికి నిదర్శనం రాజధాని గ్రామం రాయపూడి లాంచి రేవులో దుస్థితి... లాంచి ఆగినప్పుడు సమానస్థితిలో ఉండేనీరు. ఇప్పుడు ఇసుక మేటలతో బయట పడుతుంది.. నదిలో నీరు ఇంకిపోవడంతో పుష్కరాల ఘట్టం ఎలా గట్టెక్కుతోందనని.. ప్రజలు వాపోతున్నారు....

– మహ్మద్ రఫీ



## ఎడారిలా మారుతున్న..

# గోదావరి నది

**రాజధాని ప్రతినిధి – కొవ్వూరు :** గోదావరి జీవనది. నిరంతరం ప్రవహించే జీవనదికి కూడా కష్టాలు తప్పడంలేదు. జీవనది గోదావరి ఎడారిని తలపిస్తుంది. ధవళేశ్వరం, విజ్జేశ్వరం బేరేజీలకు ఎగువన కనీసం రెండు నుండి మూడు టిఎంసిలు నీరు ఎల్లప్పుడు నిల్వవుంటుంది. అటువంటి జీవనదిలో ఎగువనుండి జల ప్రవాహంలేక ఇసుక తిన్నెలతో వెల వెల పోతుంది. గోదావరి పరివాహక ప్రాంతాలలో భూగర్భజలాలు అడుగంటి పోయాయి. గోదావరిలో స్నానఘట్టాలకు దూరంగా గోదావరి జరిగిపోయింది. జీవనది గోదావరి పరిస్దితి గోదావరి జిల్లాలలో కరువు దర్పణం పడుతున్నాయి. బేరేజి ఎగువ ప్రాంతాలలో పేరుకు పోయిన ఇసుక మేటలను తొలగించడంలో ప్రభుత్వం ముందు జాగ్రత్తచర్యలు తీసుకోకపోవడంతో పరిస్దితి మరింత క్షీణించింది. విజ్జేశ్వరం, దవిళేశ్వరం బేరేజీలకు ఎగువన కనీసం ఏడు కిలోమీటర్లు వరకూ ఇసుక మేటలను తొలగించి వేసవిలో నీటి నిల్వలకు ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకొనేవారు. గత పది సంవత్సరాలుగా ఇసుక ప్రభుత్వాలకు ఆదాయ వనరులుగా మారడంతో, గుత్తేదారులు తమకు అనుకూలం అయిన ప్రాంతాలలో ఇసుక తవ్వకాలకు అనుమతులు తెచ్చుకుంటున్నారు. విజ్జేశ్వరం బేరేజి ఎగువ నుండి వాడపల్లి, ఔరంగబాద్, కొవ్వూరు, కుమారదేవం, చిడిపి, ప్రక్కిలంక, తాళ్ళపూడి వరకూ ఇసుక మేటలు తొలగింపుకు తీసుకున్న చర్యలు శూన్యం అనిచెప్పాలి. ప్రస్తుతం ఉన్న ఇసుక మేటలను తొలగించక పోతో ఆగష్టు వరదలకు ఈ ఇసుక మేటలు మరింత పెరిగే ప్రమాదం ఉంది. గత పది సంవత్సరాలుగా గోదావరి మధ్యలోనే ఉన్న ఇసుక మేటలు నేడు గోదావరి ఒడ్డుకు చేరుకున్నాయంటే పరిస్దితి అర్ధం చేసుకోవచ్చు. పెరిగిన ఇసుక మేటలు వలన గోదావరి ఎగువన నిర్మించిన ఎత్తిపోతల పథకాలు కూడా నిరుపయేగంగా మారే ప్రమాదం వుంది. ఎత్తిపోతల పథకాలుకు నీరందక పోవడంతో సాగుభూములుకు నీరులేక పంటలు కూడా ప్రశ్నార్ధకం కానున్నాయి. ఇదే పరిస్దితి కొనసాగితే ఉభయగోదావరి జిల్లాలలో సాగు త్రాగు నీరు కూడా ఎద్దడి ఏర్పడే ప్రమాదం వుంది. గోదావరి నదిలో కలిసే ఉపనదులు నుండి కూడా నీటి ప్రవాహాలు రాకపోవడంతో నిండు గోదావరి ఎడారిలా మారిపోయింది. గోదావరి ఎగువన వున్న తెలంగాణ రాష్ట్రంనుండి గోదావరిలోకి చుక్కనీరు కానరావడం లేదు. పాపికొండలు వద్ద గోదావరిలో కలిసే శభరి వట్టిపోయింది. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళుతెరిచి బేరేజి ఎగువన పది కిలోమీటర్లు వరకూ ఇసుక మేటలు త్వరితగతిన తొలగించడానికి చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో రాబోయే రోజులలో బేరేజీ ఎగువన నీటినిల్వ సామర్ధ్యం మరింత తగ్గి ప్రజలకు సాగునీటితో పాటు త్రాగునీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదంవుంది.



గతంలో 1989–1990 కాలంలో ఒకసారి ఇదే పరిస్దితి వస్తే ప్రభుత్వం డ్రెజ్జర్ల ద్వారా ఇసుకమేటలను తొలగించారు. నేడు ఇసుకకు ఉన్న డిమాండ్ ద్రుష్యా ప్రభుత్వం డ్రెజ్జర్ల ద్వారా ఇసుక మేటలను తొలగించడం వలన బేరేజి ఎగువన నీటినిల్వ సామర్ధ్యం పెరుగుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. గోదావరిలో నీరు లేక భూగర్బ జలాలు అడుగంటుడంతో బోరుభావులు బోరుమంటున్నాయి. ఎత్తిపోతల పదకాలు వద్ద మరియు రాజమండ్రికి త్రాగు నీరు అందించు రక్షిత మంచినీటి ట్యాంకు వద్ద గోదావరి నీరు దూరంగా జరిగింది. ఇదే పరిస్దితి కొనసాగితే రాబోయే రోజులలో గోదావరి జిల్లాలలో కూడా దుర్భిక్ష పరిస్దితులు ఎదుర్కొనక తప్పదు. వరద సమయంలో తప్ప నీటి ప్రవాహం ఉండని బేరేజి దిగువ ప్రాంతాలలో ఇసుక తవ్వకాలు నిలుపుదల చేయవలసిన అధికారులు అక్కడ ఇసుక తవ్వకాలను భారిగా ప్రోత్సహిస్తున్నారు. బేరేజీ దిగువన ఇసుక మేటలు వలన భూగర్బంలో నీరునిల్వ ఉండి ఆప్రాంత వాసులకు తాగునీరు అవసరాలు తీర్చుతుంది. గోదావరిలో అవసరమైన చోట పర్యావరణ అనుమతులు పేరుతో ఇసుక మేటలు తొలగించ కుండా అవసరం లేనిచోట్ల భవిష్యత్‌కు ముప్పుపొంచివున్న ప్రాంతాలలో ఇసుకమేటలు తొలగిస్తున్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు నీరు నిల్వ వుండే బేరేజీ ఎగువ ప్రాంతాలలో ఇసుక మేటలు తొలగింపుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# రూ.50 లక్షలతో బస్‌స్టేషన్ అభివృద్ధి

**బస్సుల రాకపోకలు పున: ప్రారంభం**

కొయ్యలగూడెం బస్‌స్టేషన్‌లో ప్రయాణికులతో ఆధునిక అల్యూమినీ కుర్చీలసీటింగ్ ఏర్పాటుతో బస్సులు నిలిచేప్లాట్‌ఫారం.. అంతటా సీసీ ఫ్లోరింగ్. రాజమండ్రి-భద్రచలం బస్సు రాకపోకలతో పున:ప్రారంభం అయ్యాయి..

**రాజధాని ప్రతినిధి – కొయ్యలగూడెం :** కొయ్యలగూడెంలోని ఆర్.టి.సి.బస్‌స్టేషన్ అభివృద్ధికి, ఆధునీకరణ రూ.50 లక్షల వ్యయంతో చేపట్టిన ఈనెల 28లో దాదపు పూర్తయ్యాయి. గురువారం మధ్య హ్నం ఆర్.టి.సి. ఇంజనీరింగ్ విభాగం అధికారులు బస్‌స్టేషన్‌ను జంగారెడ్డి గూడెం బస్ డిపో అధికారులకు అధికారికంగా అప్పగించారు. బస్ స్టేషన్ మరమ్మతుతో అభివృద్ధి ఆధునీకరణ పనులు జరుగుతున్న దృష్యాం గడచిన ఆరు నెలలుగా ముసివేయటంతో బస్సులు రాకపోకలు, ఆగిప్రయాణికులను దించి ఎక్కించుకోవటం రోడ్ల మిదనే జరుగుతున్నాయి. వేసవికాలంలో ప్రవేశించి ఎండలు బాగాముదిరితే రోడ్లమిదనిలబడి బస్‌లకోసం ఎదురుచుసే ప్రయాణికులు వేసవి తాపానికి మలమలమాడిపోతూ అవస్థలు పడుతున్నారు.

అరాగాక... ఈనెల 29వ లేదా శుక్రవారంతో శుభము హుర్తం ఉన్న మంచి రోజులు ముగుస్తుండటం వల్ల జూన్ నెలవరకు శుభఘడియాలు లేకపోవడంతో ప్రయాణికుల ప్రయోజనాల దృష్టి 29.శుక్రవారం ఉదయం 10.గంటలకు బస్‌స్టేషన్‌కు బస్సుల రాకపోకలను లాంఛనంగా అనుమతించడంతో బస్‌స్టేషన్‌సేవలు పున:ప్రారంభ మయ్యాయి. రాజమండ్రి డిపోకిచేందిన భద్రాచలంకు వేళ్లే బస్సు తోలిసారిగా బస్‌స్టేషన్‌లోకి వచ్చి ప్రయాణికులను ఎక్కించుకుని వేళ్లింది. ఈ కార్యక్రమానికి హజరైన జంగారెడ్డిగూడెం డిపో ఇన్‌చార్జ్ డి.యం.గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తాడేపల్లిగూడెం డి.యం. సి.హెచ్.ఎన్.మూర్తి జంగారెడ్డిగూడెం డిపో సీనియార్ ట్రాఫిక్ ఇన్‌చార్జ్ రజని హజరై బస్సుల రాకపోకలను బస్‌స్టేషన్‌లోకి అనుమతించారు.



బస్టాండ్‌కు వస్తున్న బస్సులు...



బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన కుర్చీలు..



బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన కుర్చీలు..

రెండెకరాల విస్తీర్ణంలో 1988 ఆగస్టు లో నిర్మించి ప్రారంభించిన కొయ్యలగూడెం ఆర్.టి.సి.బస్‌స్టేషన్ తర్వాత సరైన అభివృద్ధికి నోచుకోక, ప్రయాణికులకు కనీస సదుపాయాలు లేక పరిస్థితి దిగజారింది. ఈమండలానికి చెందిన జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ ఇమ్మర్ణి రాజేశ్వరి చూపిన చొరవ, తీసుకున్న శ్రద్దా శక్తుల కారాణంగా 2015 ఆగస్టు 8వ తేదీన ఆర్.టి.సి.మేనేజర్ డైరెక్టర్ ఎన్. సాంబశివరావు కొయ్యలగూడెం బస్‌స్టేషన్‌కి వచ్చి దాదాపు గంటసేపు అక్కడి దుస్థితిని, అసౌకర్యాలను పరిశిలించారు. దాదాపు రూ.45 లక్షల నిధులతో ఈబస్‌స్టేషన్ అభివృద్ధి పరచి, ఆధునికరించి మోడల్ బస్‌స్టేషన్ గా తీర్చిదిద్దుతామని ఆరోజు ఆర్.టి.సి.యం.డి. ఇమ్మణ్ణి రాజేశ్వరి, స్థానిక జడ్.పి. వైస్‌చెర్ పర్సన్ చింతల వెంకట రమణ ఎం.పి.పి. చందన శ్రీదేవిలతో చెప్పారు. ఆయనచెప్పినట్లుగానే గత యేడాది అక్టోబరు చివర్లో ఇక్కడ అభివృద్ధి పనులు మొదలుపెట్టారు. తాగునీటి సదుపాయానికి బోరువేసి మోటారు అమర్చారు. బస్‌స్టేషన్ భవనం ఫ్లోరింగ్ ఎత్తు పెంచి పాలిష్ రాళ్లు పరిచారు. టాయెలెట్లను పూర్తి స్థాయిలో ఆధునికరించారు.బస్సులు వచ్చి, నిలిచి ప్లాట్‌ఫారం ఆవరణలో అంతలా సిమెంట్ కాంక్రిట్ ఫ్లోరింగ్ చేశారు. చుట్టుడ్రెయిన్ నిర్మించారు. ఆర్.అండ్ బి.రోడ్ల నుంచిలోపలి ప్రధానద్వారం వరకు సి.సి.రోడ్డు నిర్మించారు. బస్‌స్టేషన్ భవనంపై కప్పును ఫ్లాట్ ఫారం చివరి వరకు విస్తరించారు. మొత్తం రంగులేసారు. ప్రయాణికులు కూర్చోని విశ్రాంతి తీసుకోవటానికి 90 అల్యూమిని మోడర్న్ కూర్చీలను అమర్చారు. కంట్రోలర్‌గది ఏర్పాటు వెలుపల ఆవరణలో కొద్దిరోజులలోనే పూర్తిచేస్తామని ఆర్.టి.సి.డి.ఇ.సత్యనారాయణ రాజధాని ప్రతినిధికి చెప్పారు. ప్రస్తుతం ఈ బస్‌స్టేషన్ దాదాపు సకలసదుపాయాలతో పూర్తిసైకర్య వంతంగా ఉందని ప్రయాణికులు సంతోషంతో వ్యక్తంచేస్తున్నారు.

– అన్నంరెడ్డి సుబ్బారావు

# ఇంకుడు గుంటలో పూడికతీతపై నిర్లక్ష్యం

**రాజధాని ప్రతినిధి – కొయ్యలగూడెం :** రాష్ట్రంలోని మిగిలిన 12 జిల్లాలతోపాటు పశ్చిమ గోదావరి జిల్లాలోను ఒక వైపు పాలకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు భూగర్భజలసంరక్షణ కోసం ఇంకుడు గుంటలు నీటి కుంటలు తవ్వకాలను యజ్ఞంలా చేపట్టారు. పొలాల్లో వాననీటి కల్వ, పరిరక్షణకు నీటి కుంటలను, ప్రభుత్వ, ప్రవేటు, కార్యాలయలు, విద్యాసంస్థలు, గృహల ఆవరణలో ఇంకుడు గుంటలు తవ్వకాన్నీ తవ్వేలా చేపట్టాలని ప్రభుత్వం నిర్నయించి ఎలుగెత్తి చాటి చెప్పింది. కానీ... కొయ్యలగూడెం మండల పరిషత్, కార్యాలయం ఆవరణలోని కార్యాల యము అధికారులకు మాత్రం ఈ విషయమై స్పందనలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. 14 సంవత్సరాలు జన్మభూమి వాననీటి జలసంస్కరణ పథకాలో మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో తవ్వి, కాంక్రీట్ కట్టుడుగా నిర్మించాలని ఇంకుడు గుంట తర్వాత కాలంలో చెత్త, చెదారం, మట్టిలో పైవారకు పూర్తిగా పూడిపొయింది. గడచిన నెల రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికారులు నీరు నెట్టు కార్య క్రమంలో భాగంగా ఇంకుడు గుంటలను కొన్ని చోట్లతవ్వుతున్నారు.

ఇందుకు అవసరమైన చోటా ఉపాది హామి పథకం నిధులు వినియోగిస్తున్నారు. కాని కొయ్యలగూడెం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని ఇంకుడు గుంటలు పూడిన తావ్వటానికి అధికారులు శ్రద్దతీసుకోవడం లేదని ప్రజలనుంచి, అధికార పార్టీ శ్రేణుల నుంచి విమర్శలు వెత్తుతున్నాయి. కార్యలయం ఆవరణ వెలుపల వెలుగుపాల ఉత్పత్తి కేంద్ర భవనం వెనుక వైపున కూడా 2002లో అధికారులు ఇంకుడు గుంటలను తవ్వరు. దానిపై ఇప్పుడు పదోభవనం నిర్మించడంలో ఉండటంతో ఇంకుడు గుంట కనుమరుగై పోయినట్లే. కళ్లేదురుగా, గేటుకు ప్రక్కగా మండల పరిషత్ కార్యలయం ఆవరణలో పూడికలో నిండి ఉన్న ఇంకుడు గుంటను పూడినతీసి పునరుద్దరించాలనే ఆలోచన కనపడటం లేదు. అధికార పార్టీ కర్యలయలు ఈవిషయమై స్పందనరవైందని అంటున్నారు.

– అన్నంరెడ్డి సుబ్బారావు





## ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

**రాజధాని ప్రతినిధి – జంగారెడ్డి గూడెం :** జంగారెడ్డి గూడెం మండలం గుర్వాయి గూడెంలోని మద్య ఆంజనేయస్వామి వారి ఆలయంలో మంగళవారం ప్రత్యేకపూజలు నిర్వహించినట్లు ఆలయధర్మకర్త నిర్వహణాధికారి పెన్మెత్స విశ్వనాధరాజు (శివ) తెలిపారు.సుదూర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారి దర్శంచుకొని,తీర్థ ప్రసాధాలు స్వేకరించారన్నారు. మంగళవారం స్వామి వారికి అత్యంత ప్రీతికరమైన రోజు కవడంతో తమలపాకులతో, నాగవల్లి దశములతో అష్టోత్తర పూజలు ప్రధానిర్చకులు వేదాంతం వెంకటచ్చారులు నిర్వహించారు.ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్, దంపదులు స్వామివార్ని దర్శంచుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారని తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకార్యాలు కలుగ కుండా దవస్థానంఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు.ఆలయనికి ఒక్క రోజు ఆదాయం పూజాటిక్కుట్ల ద్వారా రూ.19, 550, ప్రసాదాల విక్రయం ద్వారా రూ. 36,650,అన్నదాన్న విరళల రూలంలో రూ. 11,625 మొత్తంలో 1,00,655లు లభించిన్నాట్లు ఈవో విశ్వనాధరాజు తెలిపారు.

## అంగన్‌వాడీ ఉద్యోగుల ఉన్నతికి చంద్రబాబు కృషి

**రాజధాని ప్రతినిధి – కొయ్యలగూడెం :** రాష్ట్రంలోని అంగన్‌వాడి ఉద్యోగులు గౌరవ ప్రదంగా జీవించడానికి చంద్రబాబు కృషి చేస్తున్నారని రాష్ట్ర మహిళా సహాయకార ఆర్థిక సంస్థ డైరెక్టర్, ఎ.పి.టి. ఎన్.ఏ.టి.యి. ఉభయగోదావరి జిల్లాల సమన్వయ కర్త గంగిరెడ్ల మేఘలా దేవి పేర్కొన్నారు. అంగన్‌వాడీల కుంటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగు పడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంగన్ వాడి కార్యకర్తలకు, సహాయకులకు జీతాలు పెంచారన్నారు. కొందరు స్వార్థపూరితశక్తులు, ఇతర కార్మిక సభ్యలుగా ఉన్న కొందరు అంగన్‌వడి ఉద్యోగులకు తమ ఉధ్యమాలు ఆందోళనలు కారణంగానే జీతాలు పెరిగాయని పేర్కోవడం సరైంది కాదన్నారు.ఎరిగిన జీతాల నుంచి కార్యకర్తలు ఒక్క ఒక్కరు వేయిరుపాయలు వంతున, సహయ కులను ఒక్కోఒక్కరు ఏడువందల రూపాయల వంతున కార్మిక యునియన్ కుచెల్లించాలని వారిపై వత్తిడిచేసి, వేధిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఆమె ఒన్ ప్రకటనలో పేర్కొన్నారు. అంగన్‌వాడి ఉద్యోగులు ఎవరు అలాంటి శక్తుల వత్తిడులకు భయపడవద్దని ఆమెకోరారు.

ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం వారికి జీతాలు పెంచితే మధ్యలో ఇతరు ప్రమేయం ఏమిటిని, అలాంటి వారి ఆటలు సాగనివ్వ వద్దని మేఘలాదేవి కోరారు.

– అన్నంరెడ్డి సుబ్బారావు

## డీలర్లు జాగ్రత్తలు.. పాటించాలి

### జేడీఏ సాయిలక్ష్మి

**రాజధాని ప్రతినిధి, జంగారెడ్డి గూడ్డెం :** ఎరువులు, పురుగుల మందులు,విత్తనల కంపెనీ డిలార్లు ప్రభుత్వ నిబంధనలను విధగా పాటించాలని వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు యలమంచిలి సాయి లక్ష్మిశ్వరి చెప్పారు. జంగారెడ్డిగూడెం రోటరి కమ్యునిటీ హాలులో.... కె.ఆర్.పురం, కొవ్వూరు, చింతలపూడి డివిజన్‌ల పరిధిలోని ఎరువులు, పురోగు మందులు, విత్తనాల డిలార్లు అవగాహన సదస్సు జరిగిది. ఆమెమట్లో లో డిలార్లు తప్పని సరిగా తమస్టాకు వివరాలు స్టాకు బోర్డులో పొందుపరచాలని తెలిపారు. డిలార్లకు పలు సూచనలు చేసారు. లైసెన్సు దుకణాల వద్ద ప్రదర్శించటం నుంచి ఎరువుల తూకలు అన్నింటిని సక్రమంగా నిర్వహించాలని జె.డి.ఎ.సాయి లక్ష్మి శ్వరి సూచించారు.

ఏడిఎ.కె.ఆర్. పురం కమలా కరశర్మ , ఏలారు డి.డి.ఏ ప్రసాద్ తరితరులు డిలార్లు పలు అంశలపై అవగాహన కల్పించారు. జంగారెడ్డి గూడ్డెం వ్యవసాయ శాక అధికారి చెన్న కేశవులు, కె.ఆర్.పురం, చింతలపూడి,కొవ్వూరు డివిజన్ ఏఓలు,వ్యవసాయ విస్తరణ అధికారులు ఎంపి ఈవోలు, ఆయ డిలిజన్నల డిలార్లులు పాల్గొన్నారు.

– కెవి రమణరావు

## 'సంకల్పం' పురస్కారాల్లో వెంకటరమణకు ఉత్తమ సీఆర్పీ అవార్డు

**రాజధాని ప్రతినిధి – కొయ్యలగూడెం :** ప్రాథమిక విద్యారంగాన్ని పటిష్ట పరచడానికి పాఠశాలలకు అవసరమైన మౌళక వసతులు, బోధనోపకరణాలు అందు బాటులోకి వెళ్ళి ప్రాథమిక పాఠశాలను ఆకర్షణీయంగా, పిల్లలను ఆకట్టుకునేలా రూపొందించటానికి పశ్చిమ గోదావరి జిల్లాలో 2013–14లో "సంకల్పం" పేరుతో పాఠశాలల పర్యవేక్షణ కార్యక్రమం ప్రారంభ మయింది.14 ప్రత్యేక లక్ష్యాలు 21 అంశాలలో ఆచరణతో ఈ కార్యక్రమంలో అమలు జరిగింది. జిల్లాలో గల మొత్తం 2650. ప్రాథమిక పాఠశాలలను దశల వారీగా సందర్శించి మోనిటరింగ్‌చేసి, ఆయా పాఠశాలలకు లభించే గ్రేడ్‌లను బట్టి అత్యుత్తమ పాఠశాలలు గాను, ఉత్తమ పాఠశాలలగాను ఎంపిక చేస్తారు. సర్వశిక్షా అభిమాన సెక్టోరన్ అధికారులు మొత్తం 15 మంది మూడు బృందాలుగా ఏర్పడి నిర్దేశించిన కార్యచరణ ప్రణాళిక ప్రకారం ఆయా మండలాల్లో ప్రాథమిక పాఠశాలను సందర్శిస్తారు. అవసరమనుకుంటే ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయలతో సమావేశం ఏర్పాటుచేసి అక్కడి లోపాలను, సమస్యలను అధిగమించడానికి, ఉపాధ్యాయులకు వృత్తిపట్ల అంకిత భారాన్ని ప్రేరపించి లక్ష్యాలను నిర్ధేశిస్తారు. జిల్లాలో అమలుపరచిన సంకల్పం కార్యక్రమానికి జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి లభించి దేశవ్యాప్తంగా గుర్తింపు పొందినదని, సంకల్పం కార్యక్రమానికి జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి లభించి దేశవ్యాప్తంగా గుర్తింపు పొందినదని, సంకల్పం కార్యక్రమం అమలులో పశ్చిమగోదావరి జిల్లా రాష్టానికే ఆదర్శంగా నిలిచి అభినందనలు అందుకొందని సర్వశిక్షా అభిమాన జిల్లా అకాడమిక్ మోనటరింగ్ అధికారి ఎ.సర్వేశ్వరరావు రాజధాని ప్రతినిధిలో మాట్లాడుతూ చెప్పారు.2013–14లో మొదటి మూడు నెలల కాలంలో సంకల్పం నెక్టోరల్ అధికారుల బృందాల 310.పాఠశాలలను సందర్శించి 32.పాఠశాలలను అత్యుత్తమంగాను, మరో 34 పాఠశాలలను ఉత్తమంగాను గ్రేడింగ్ ఇచ్చారు.

2016–17 విద్యాసంవత్సరంలో జిల్లాలోని 727 ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలను కూడ సంకల్పం ఫేజ్–2లో సందర్శించి విద్యా ప్రమాణాలు మెరుగు పరచటానికి ప్రణాళిక రూపొందినట్లు ఆయన వెల్లడించారు.

– అన్నంరెడ్డి సుబ్బారావు

# ప్రపంచానికి కావాల్సింది...
# ప్రేమే..!





అసూయ,ద్వేషం,కౄరత్వం,మతమౌఢ్యం,కుంచిత మనస్థత్వం యుద్ధోన్మాదానికి దారితీస్తుంటే ...సామాన్య ప్రజలు నిలువ నీడలేక దేశాలను వెతుక్కుంటూ కాందీశీకులుగా మారి,ఆకలిదప్పులతో అలమటించి పోతున్న వేళ ఆపన్న హస్తాన్ని అందించి ప్రపంచదేశాలకు కరుణా మార్గాన్ని చూపిన పోప్ ఫ్రాన్సిస్ గురించి ఈ వారం తెలుసుకుందాం...

నిన్నువలే నీ పొరుగువాడిని ప్రేమించాలని బోధించిన కరుణామయుడు యేసుక్రీస్తు దివ్య అనుచరుడిగా పేరొందిన పోప్ ఫ్రాన్సెస్ పవిత్ర గురువారం నాడు శరణార్థుల కాళ్లు కడిగారు. యేసు క్రీస్తు తన శిష్యుల పాదాలు కడిగిన గుర్తుగా ముస్లిం, క్రైస్తవ, హిందూ శరణార్థుల కాళ్లు కడిగి ముద్దుపెట్టుకొని తనని తాను ఎంతగా తగ్గించుకున్నారో చూపారు. ఇదివరలో కేవలం మగవారిని మాత్రమే ఈ తంతుకు ఆహ్వానించేవారు. కాని పోప్ ఆడవారిని కూడా ఆహ్వానించి మానవతకు లింగ భేదం లేదని తెలిపారు. నిజానికి చిన్న చిన్న స్థాయిల్లోని వ్యక్తులు కూడా అహంభావం ప్రదర్శిస్తుంటే, మనుషుల మధ్య కావాల్సింది ప్రేమను రాగాలే కాని అహంకారం కాదని ఈ కార్యంతో పోప్ ప్రపంచానికి తెలియచెప్పారు. మనుష్యులమంతా సమానమని, అందరం సహోదరులమని ఒకే దేవుని బిడ్డలమని పోప్ ఆయన చర్యల ద్వారా సందేశం ఇచ్చారు. బెల్జియంలోని బ్రెసల్స్‌లో జరిగిన దాడులతో ముస్లింలను ప్రపంచమంతా తీవ్రవాదులుగా పరిగణిస్తున్న సమయంలో ఏ కొద్దిమందో దుశ్చర్యలకు పాల్పడితే అందర్నీ ఒకే గాట కట్టరాదని ముస్లింలను అక్కున చేర్చుకున్నారు. ప్రపంచం మొత్తం అనేక సంస్కృతులు, విభిన్న మతాలు ఉండవచ్చు కాని మనమంతా ఒకటే అని వారి ముందు మోకాళ్లని పాదాలను ముద్దాడటం ద్వారా తెలిపారు. ఈ చర్యతో కాందిశీకులంతా కన్నీళ్లు పెట్టుకున్నారు.

యుద్ధోన్మాదం కమ్ముకొన్న ప్రాంతాల్లోని ప్రజలంతా తిండి,గుడ్డ, గూడు కరువై శరణార్థులుగా మారి ప్రాణాలను అరిచేతిలో పెట్టుకుని కట్టుబట్టలతో కుటుంబాలను తీసుకొని దేశాల సరిహద్దుల్లో సైనికులని బతిమాలుతూ, తిరగడం పోప్‌ను కలచి వేసింది. అందుకే సిరియాలోని కల్లోల యుద్ధ ప్రాంతం నుంచి మూడుకుటుంబాలకు చెందిన శరణార్థులను వాటికన్ సిటీకీ తీసుకు వచ్చారు. వీరిలో ఆరుగురు పిల్లలతో సహా, 12 మంది శరణార్థుల ఉన్నారు. వీరంతా మూడు ముస్లిం కుటుంబాలకు చెందిన వారు...రెండు కుటుంబాలు డెమాస్కస్ నుంచి మరో కుటుంబం డీయార్ ఎజ్జర్ నుంచి వచ్చాయి. యుద్ధంలో వారి ఇళ్లపై బాంబులు కురిపించడంతో నిరాశ్రయులయ్యారు. వాటికన్ సిటీ ఆ మూడు కుటుంబాల బాధ్యతను తీసుకుంది. ఐరోపా యూనియన్ టర్కీ అగ్రిమెంట్ ప్రకారం ఎవరైనా టర్కీలోకి ప్రవేశిస్తే వెంటనే వెనక్కు పంపవచ్చు. అయితే శరణార్థులను ఆదుకోవాల్సిన బాధ్యత అందరికీ ఉందని వాటికన్ సిటీలో చాప్టర్ హెలికాప్టర్ దిగగానే ఉద్భోదించారు. అడ్డుగోడలు నిర్మించడం సమస్యలకు పరిష్కారం కాదు, చర్చలు, ఆలోచన, సహృదయాలతో వంతెనలు మాత్రమే నిర్మించాలని పోప్ పిలుపునిచ్చారు. ఐక్యరాజ్యసమితి శరాణార్థుల హై కమిషనర్ ఫిలిప్పో గ్రంధి పోప్ చర్యలను ప్రస్తుతించారు. శరణార్థులకు పోప్ అందచేసిన సౌహార్థత మరువలేనిదన్నారు. యుద్ధం,ఆకలి, భయం లేని ప్రపంచంలో బ్రతకడానికి పోప్ నడిచి చూపిన మార్గంలో నడవాలన్నారు.

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న దుశ్చర్యలను ఖండిస్తూ వారి కోసం మే నెలను అంకితం చేశారు. వారికోసం మరియమాతకు గొలుసు ప్రార్ధనలు జరపాలని పోప్ ఆదేశించారు. మే1 మాతృదినోత్సవం, 2 న వృద్దనారీమణులు, 3న మఠకన్యలు,4న మహిళారాజకీయ,విలేకరుల దినోత్సవం, 5న బాలికలు, 6న గర్భిణీలు, 7న మహిళా క్రీడా కారిణుల, వ్యాపారవేత్తల దినోత్సవం, 8, యువతులకోసం, 9న వంటరి స్త్రీలకోసం, 10న, పెళ్లికాని తల్లుల కోసం 11 విడాకులుపొందిన స్త్రీలకోసం, 12న ఆడపిల్లల భ్రూణహత్యల నివారణ, 13వ తేదీన వితంతువుల, 14న, వ్యభిచార వృత్తిలోని మహిళలకోసం,15న మధ్య ఆసియాలోని మహిళలకోసం, 16న అనాథ బాలికలు, 17న సంతానం లేని స్త్రీలకోసం, 18న మహిళా వ్యవసాయదారుల కోసం ప్రార్ధనలు జరుపుతారు.

అంతే కాకుండా 19న మహిళాసైనికులు,20న అకృత్యాలకు గురైన బాలికల కోసం, 21న ఒత్తిడికి లోనైన మహిళలకోసం, 22న మత్తుమందులకు బానిసలైన మహిళలకోసం, 23 నిరుద్యోగ మహిళలకోసం, 24న అత్తలకోసం ప్రార్ధనలు చేస్తారు.25న కోడళ్లకోసం, 26న గాయనీమణులకోసం,27న మహిళానర్సులు, డాక్టర్లకోసం, 28న స్వలింగ సంపర్కులు 29న కవయిత్రులు 30. మహిళాశాస్త్రవేత్తలు, ఇంజనీర్లు 31 అమ్మల కోసం నిర్ధేశించారు. మహిళలందరూ గౌరవ మన్ననలు అందు కోవాలన్నదే ధ్యేయంగా పోప్ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

– రోజ్‌మేరి

# దృశ్య మాలిక

రాజధాని ప్రాంతం వెలగపూడిలో తాత్కాలిక సచివాలయ నిర్మాణ పనులు రెండవ అంతస్తుకు చేరుకున్నాయి. ఎల్‌అండ్ టీ , షాపూర్జీ పల్లోజీ సంస్థల సివిల్ ఇంజనీర్లు 100 మంది నాలుగు భవన సముదాయాల నిర్మాణాలను వేగవంతం చేశారు. దాదాపు 1000 మంది కార్మికులు పనుల్లో నిమగ్నమయ్యారు. జూన్ 15వ తేదీ కంటే ముందుగానే పనులు పూర్తిచేయాలనే సంకల్పంతో వీరంతా ఉన్నారు. మొత్తం 50 వేల అడుగుల్లో నిర్మాణాలు పూర్తి చేశారు. ఎల్ అండ్ టీ చేపట్టిన 3,4,5 బ్లాకలకు మే 5 లోపు శ్లాబ్‌లను వేయనున్నారు. షాపూర్జీ పల్లొంజి కంపెనీ ఒకటో బ్లాక 2వ ఫ్లోర్ 10 వేల చదరపు అడుగులు, 2వ బ్లాకులో 10 వేల చదరపు అడుగులు శ్లాబ్‌లు పూర్తి చేశారు. నిర్మాణ పనులు ఊపందుకుంటున్న నేపథ్యంలో ఎండలను దృష్టిలో ఉంచుకొని ఎల్ అండ్ టీ సంస్థ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంబులెన్స్‌లను ఏర్పాటు చేసింది.

– రాజధానిప్రతినిధి, రాజధాని



నిర్మాణ పనులకు ఉపయోగిస్తున్న మెటల్ క్రషర్ మిషన్..



మెటీరియల్‌ను తీసుకువెళుతున్న లారీలు..



క్యాంటీన్..



కార్మికుల కోసం ఏర్పాటు చేసిన ఫస్ట్ ఎయిడ్ సెంటర్



హెలిఫ్యాడ్ వద్ద నిర్మాణ పనులను సైకిల్‌పై వెళుతూ తిలకిస్తున్న బాలుడు...



ఉత్సాహంగా నిర్మాణ పనులకు వెళుతున్న కార్మికులు...



ఇనుప చువ్వలను తీసుకువెళుతన్న లారీ...

Printed, Published and Owned by Pattan Hussain Khan, Published at 6-45/1, Rayapudi Post, Thullur Mandal, Guntur District, AP 522237. Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. Editor : Pattan Hussain Khan, Cell: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622.